UNIVERSAL LIBRARY

OU_204735

UNIVERSAL LIBRARY

సతీతులసి

ఆఱంకముల నాటకము.

గ్రంథకర్త.

రామనారాయణకవులు

ప్రకటనకర్త.

రంగా వేంకటరత్నం.

బుక్ సెల్లరు,

బెజవాడ.

lights Reserved for Publishing.
ıming, Staging, Translating Co.

For Permission to Stage, apply to:—

THE PUBLISHER, BEZAVADA
1930

గురుశిష్యసంవాదము

ఇది నాచే రచింపబడిన వేదాంత గ్రంథరాజము.

ఇందనేక వేదాంతవిషయములు గలవు.

సుప్రసిద్ధవిద్వాంసులచే మన్ననలందినది.

వెల రు 1—4—0

వలయువారు:—

రంగా వెంకటరత్నం గ్రంథకర్త & బుక్కు సెల్లరు

బెజవాడ.

సతీతులసి

తులసీమాధవము.

గ్రంథకర్త:

రామనారాయణకవులు,

ప్రకటనకర్త:

రంగా వెంకటరత్నం.

బుక్సెల్లర్సు, బెజవాడ.

5 వ కూర్పు 1000 ప్రతులు

శ్రీ పాండురంగ ముద్రాక్షరశాలయందు,

ముద్రింపబడినది.

1930

కాపీ రైటు రిజిష్టర్డు

వెల రు. 1—0—0.

ఈ నాటకమున వచ్చు పాత్రములు.

పురుషులు

బ్రహ్మ—	సృష్టికర్త.
విష్ణుమూర్తి—	వైకుంఠనాథుడు.
పరమేశ్వరుడు—	కైలాసపతి.
ఇంద్రుడు—	అమరవిభుడు.
జలంధరుడు—	పరమేశ్వరుని కోపజ్వాలవలన జనించినవాడు, బృందకుం బతి.
మణికుండలుడు—	బృంద తండ్రి.
నారదుడు—	దేవఋషి.
గాలవుడు—	ముని.

స్త్రీలు.

సతీదేవి—	పరమేశ్వరుని భార్య.
లక్ష్మి—	విష్ణుమూర్తి భార్య.
బృంద—	జలంధరుని భార్య.
భానుమతి—	గాలవుని భార్య.

సతీతులసి.

నాంది.

శా॥ బృందన్గోరి విచారమందఁ దగునే ♦ విష్ణుండవైయుండి; యీ
చందంబున్ వినినన్ జనుల్ నగరె చా ♦ జాలింకయంచున్ మహో
నందంబొప్పఁగఁ బల్కుఁ గౌఁగిట రమా ♦ నారిన్ గృపంజేర్చు, గో
విందుం డేలునుగాత సత్కృపమెయిన్ ♦ వీక్షించుచున్ సభ్యులన్.

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు—(ప్రవేశించి) పూజ్యులగు నో సభాస్తారులారా !

శా. శ్రీకల్యాణ గుణాకరుండ మరసం ♦ సేవ్యుండు నిత్యుండు, లీ
లాకారుం డఖిలాంతరంగు డమలుం ♦ డాద్యుండనంతుండు, సు
శ్లోకుండాశ్రిత భక్తరక్షణుఁడు, త్రై ♦ లోక్యప్రభుండైన, ల
క్ష్మీకాంతుండు నిరంతరంబును శుభ ♦ శ్రీలిచ్చి మిమ్మోముతన్.

(సభ్యులపైఁ బుష్పములఁజల్లి తనలో) అహా ! సకలకళావిశారదులగు నీసభ్యులచే నేడొక నూతన నాటకము ప్రదర్శింపఁ జేయుట కాజ్ఞాపింపఁబడితిని. ఇయ్యది నాకుసంతోషమే గాని యీనాటకప్రదర్శనమున వీరిచిత్తము రంజిల్లఁజేయుదునా యనుసంశయము గలుగుచున్నది. కానిమ్ము. (ప్రక్కంజూచి) మారిషా !

మారిషుఁడు—(ప్రవేశించి) బావా! ఏమి సెలవు ?

సూత్ర—ఇంకను నేమి సెలవయనియడుగుచుంటివా? కార్యభారమంత యొతలపైనుండ నీవిట్లు సోమరివై యుండిన నేనేమందును ?

మారి—బావా! నేనుచేయవలసిన కార్యమేమి ?

సూత్ర—మారిషా! లతాంతనితాంత సౌరభాక్రాంత దిగంతమును, నిరంతర దక్షిణవాత పూర్ణరోధోంతమును, కోకిల భృంగశుకారవ చాలితదాంత సంతతిస్వాంతము నగువసంతము ప్రవేశించినది. చూడుము.

చ. పరుషతమస్సమూహము ప్ర • భాతపువేళకు నొయ్యనన్ జనం
గరహి సుకేడ్డిశాతటుల • గ్రాలు నినోదయకాంతిపంక్తిపై
ఖరిరుబరిశీర్ణ జీర్ణదళ • కాండములైన మహీజశాఖికో
త్కరములు బల్లవాంకురని • కాయము రంజిలె మంజులాకృతిన్.

మారి—ఈవసంత కాలమెంతయు సౌఖ్యదాయకమైనది కదా!

సూత్ర—ఈవసంత రాత్రమున, నీసభ్యులకు నొక నూతననాటకప్రదర్శనమున నంతసము గూర్పదలంచితిని.

మారి—నాటకమేదో నిశ్చయించుకొంటివా ?

సూత్ర—అందులకే నిన్ను బిలిచితిని.

మారి—బావా! ఇంటబిడ్డ నిడికొని యూరంతయు వెదకినట్లున్నది. నీవు నాందియందు చక్రనికధనే సూచించితివి కదా!

సూత్ర—మారిషా! ఇక్రధను జక్రగజ్జపికి దెచ్చితివి. ఆ కథ! "సతి తులసి" యనుపేర నాటకముగ నిటీవలనే యొకకవి రచించినాడు. అద్యాది యింతవఱకెవ్వరును బ్రదర్శించకపోవుటంజేసి, ప్రథమ ప్రదర్శనాగౌరవము మనము దక్కించుకొందము.

మారి—ఆర్యా! గ్రంథకర్త రచనా విశేషమునుబట్టి నాటకప్రదర్శకులకును, ప్రదర్శకుల నైపుణిని బట్టి గ్రంథకర్తకును పేరువచ్చును. అందుచే నీనాటకము రచించినవారెవరో తెలిసినగాని నేనేమియుం జెప్పజాలను.

సూత్ర—నీవా విషయమున సందియమందం బనిలేదు.

చ॥ తిరుపతివేంకటేశ్వర సు • ధీమణు లొల్లి నిరర్గళాద్భుతా
క్షరరసపుంజ మంజులవి • కస్వరచారు కథాసుధానురం

ధరబహుళప్రబంధకవి । తారచనాచతురోక్తి సంపదన్
వరలు ప్రసిద్ధుఁడైన కవి । వర్యుఁడొకండు రచించె దీనిన్.

మారి—పేరు రహస్యమైనదా యేమి ?

సూత్ర—అతఁడు మనకుఁ బరిచితుండే

సీ. మొగమైనఁ జూపకే । భూరివెంకటగిరి,
క్ష్మాపాలు సత్కృతిఁ । గాంచినాడు
తిరువూరు నృపతికి । దివ్యకవితఁ జూపి,
బంగారు బిరుదంబు । బడసినాడు
అంకినీడుమల్భూపతి । యాదరింపఁగ నెంత,
యైన విమలయశం । బందినాడు
సత్యవోల్వంశాబ్ధి । చంద్రులు తగిన స,
త్కవి వంచు మన్నింప । దనరినాడు

తే. గీ. కోటగిరివంశవారాశి । కువలయాప్తు
చేత బంగారు బిరుదంబు । జెందినాడు
వినగలేదె ద్రోణమురాజ । విమలవంశ
వార్ధి శశిని సీతారామ । వరసుకవిని.

మారి—అవునవును జ్ఞప్తికి వచ్చినది. అనేక దృశ్యకావ్యముల కితఁడు కర్తయగుటయేగాక, ఈతని విరచితములగు కొన్నివచన గ్రంధములు పాఠశాలలయం దుంచుటకుగూడ దొరతనమువారిచే నామోదింపఁబడినవి.

సూత్ర—నీకుఁ దెలియని దేమున్నది ? (సభికులఁజూచి) పూజ్యులగు నోసభాస్తారులారా ! గ్రంధకర్త తమతో నిట్లు విన్నవింపుమని నాకాజ్ఞాపించినాడు.

సీ. సాంధ్రభాషావిశే । షరహస్యనిక్షేప,
కుక్షియై యలరెడు । కోమలాంగి
వేశ్యలఁజూపఁబడ కొ । ప్పిన యరుంధతికీర్తి
వర్తించుచుండిన । వారిజాక్షి

శ్రీరతినాథ చంద్రుల ♦ స్తుతిఁగాంచి యశముతో,
వర్ధిల్లు చుండిన ♦ పద్మగంధి
గర్వ మింతయు లేక ♦ కవుల కెల్ల విధేయ,
తనుజూపి చెలఁగెడి ♦ తలిరుబోఁడి

తే. గీ. మామక కవిత్వ కన్యక ♦ మహిని మీకు
నూతనము గాదు; గావునఁ ♦ భీతి విడచి
యీ "సతీతులసి" ని మీకు ♦ నిడితి గొని
నాదరింపుఁడు ప్రీతిమై ♦ నార్యులార.

(తెరమఱుగు నుండి) నావిన్నపము గూడ నొక్కింత వినుఁడు.

సీ. సాధ్వీగుణాబ్ధి యై ♦ సాహసంబున జలం,
ధరుని జూపెడి నిరా ♦ దరణవిధము
గర్హించి యతఁడనున్ ♦ కాంతల బల్మిమై,
చూడఁగా నెంచిన ♦ కొంటెతనము
ఎంత చేసినఁ గాని ♦ యింతి వానిని నతి,
శాంతితోఁ గాచెడి ♦ సరళతయును
లోకనుతుఁడయ్యు ♦ లోలాక్షి బృందను,
విష్ణువు మోహించి ♦ వెలయు రీతి

తే. గీ. పతి గతియుంపఁగా నా బృంద ♦ ప్రాణములను
బాసి, తులసియైన విధంబు ♦ బరగ మీర
లిందు వీక్షించి యానంద ♦ మందగలరు
ధన్యగుణులార యీ సభా ♦ స్తారులార.

(నారీవేషునిఁజూచి) మారిషా! ఇంక మనమాలస్యము సేయక పాత్రలను సిద్ధము జేయుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

———

సతీతులసి.

ప్రథమాంకము.

రంగము:—(1) [పర్వతగుహా ద్వారమున ప్రవేశము:— పరమేశ్వరుఁడు]

పర—(తనలో) మూఁడు మూర్తులకును మూలకారణమైన యీ యాదిశక్తి యెప్పటికి దయఁజూపునో! అని తన తపమున కెవ్వరైన భంగము గలిగించెదరేమోయని సన్నిధియందు సతి జాగరూకతతో నుండుమని చెప్పితిని. ఇంతవరకును నామె లేనేలేదు. ఇంక ప్రభాకరుఁడు తన ప్రచండకిరణములతో ప్రకాశించుచున్నాఁడు. అబ్బా! వేడి యధికముగనున్నది. (అటునిటుచూచి)

చ॥ మిహిరుని వేడికిన్ మిగుల ♦ మింటఁ జరింప నశక్యమై తనూ
రుహములు పెంచనోపక కడున్ ♦ రోజుచు బల్వడ నొందుచున్ మహా
ద్రుమపటలాంతరస్థలిఁ గనున్ ♦ మును వెస నంటిన వారిఁ బిల్చుచున్
విహగకులంబులెల్లఁ జరు ♦ వీథుల మీఁదికిఁ జేర రాయ్యనన్,

(ఇంద్రుఁడు - ప్రవేశించును.)

ఇంద్రు—(తనలో) సృష్టిస్థితిలయంబులకు గారణంబైన యాదిశక్తిని నొకసారి దర్శించి కృతార్థుఁడ నగుదుముగాక- (ఎదుటఁజూచి) కైలాసపతి యగు పరమేశ్వరుఁడు గూడ నిచ్చటనే యున్నవాఁడు. ఈతని దర్శనముగూడ నాకిచ్చట లభించుట నా భాగ్యవిశేషమే.

(పరమేశ్వరుని సమీపించి)

సీ, పరమపావనియంచు ♦ బిరుదంబు గాంచిన
గంగాఘనము మస్త ♦ కమున నమర

నిటలభాగమునందు • నలఘు కుంకుమబొట్టు
గతినున్న మూఁడవ • కన్ను మెఱయ
వజ్రపంజరనిభ • వక్షస్థలంబున
రమణీయ సర్పహా • రంబు లలర
పగడంపు కాంతికి • వంకఁ బెట్టఁగఁ జాలు
నరుణజటాసము • త్కరము దనర

తే. గీ. బాణిపోషిత హరిణ శా • బకము చెలఁగ
గన్నులకు బండువై యఖిలమం • గళముఁ గనును
నాస్పదంబైన నీమూర్తి • నార్తిదీరఁ
గాంచినాఁడను ధన్యతఁ • గాంచినాఁడ.

(పరమేశ్వరుని సమీపించి) రజతాద్రి నిలయా! శంకరా! వంద
నములు.

పర—ఓహో! ఇంద్రుఁడా యేమి!

తే. గీ. సుఖమె నీభార్య పౌలోమి • శుభమె మీ జ
యంతపుత్రుండు భద్రమే • యమరతతికి
నీకు నిరతంబు మోదమే • నాకలోక
సార్వభౌమ! వచింపుమా • సంతసింతు.

ఇంద్రు—దేవా! నీకరుణచే మేము సుఖముగనే యుంటిమి.

పర—మహేంద్రా!

తే. గీ. అదె నభోమండలంబున • నయ్యినుండు
చండకిరణుఁడై యుండె, నీ • సమయమందు
నడకుఁబోవుచు నిచ్చోట • కేఁగుదెంచి
నావు, వినఁదలంతును గార • ణము బలారి

ఇంద్రు—మహేశ్వరా! నాకితర కార్యమేమియును లేదు. నేనిక్క
డకే యరుదెంచితిని.

పర—కారణము.

ఇంద్రు—ఆదిశక్తిని దర్శించుటకు

పర—అహ్హాహ్హా (నవ్వుచున్నాడు)

ఇంద్రు—శంకరా! అట్లు నవ్వితివేమి?

పర—మరేమియును లేదు. ఆజగజ్జనని యోగసమాధియందున్నది.

ఇంద్రు—తపమునుండి లేచిన పిదపనే దర్శించెదఁగాక!

పర—ఆమె తపమునుండి యెప్పటికి లేచునో తెలియదు అయినను నామె యిప్పు డెవ్వరికిని దర్శనమీయదు కావున నీవాయాశ యిప్పటికి విడిచి మఱియొక సమయమున రమ్ము.

ఇంద్రు—పరమేశ్వరా! నీవట్లు చెప్పిన నేమందును? దయయుంచి నా రాక నమ్మాతాదేవి కెఱింగింపుము.

పర—ఆమె నీవిప్పు డెంత శ్రమపడినను దర్శనమొసంగదు.

ఇంద్రు—ఏమీ! ఆమె నాకు దర్శనమొసంగదా!

చ॥ అమరవిభుండనై విబుధు । లందఱు గొల్చుచునుండ నాకలో
కము రహిఁ నేలు నన్నిపుడు । గాంచకయుండునె యాదిశక్తి తా
నమిత కృపారసంబున న । యా హరి! యిటులే వచియింప నీకు న్యా
యమె కృప, దాల్చి చెప్పుము ము । దాగమనంబును నా మహేశ్వరా

పర—నీ భాగ్యమును బట్టి యామె నీకు దర్శన మొసంగునని తలంచు చుంటివా యేమి! గర్వాంధకారమున మునిగియున్న నిన్ను జూడనేమాడదు.

మ. అలఘుప్రజ్ఞను యోగమార్గముల న । భ్యర్థించు యోగీశ్వరా
వళికైనన్ నిరతంబదృశ్యయగుచున్ । భాసిల్లు నద్దేవిఁగ
న్నుల వీక్షింపఁగఁ జాలు నీవిపుడు ని । న్నున్ లక్ష్మీగర్వాబ్ధిలో
పలఁ గ్రుంగం బొనరించియుండుటను దే । వి నిన్ వేయేటికిన్ .

సంపదాంధులకు నామె వీక్షింపదు

ఇంద్రుడు—ఉమాకళత్రా! నీవాక్యములు చిత్రముగనున్నవి. నీవు కేవల మసూయాపరుఁడవై యిట్లు వచించుచుంటివిగాని మఱియొండు కాదు. సమస్తసౌఖ్యములకును మూలము సంపదయేకదా! సంపద లేనివాని బ్రదుకు నిరర్థకము.

పర—ఆసంపదయే మానవుని గ్రుంగఁజేయునది నీవరమరలోక విభుండ వనుమాటయేగాని నీబ్రదుకునకుఁ బ్రతిదినమును గండమే.

తే. గీ. ఎప్పుడే క్రూరదానవుం • డెత్తివచ్చి
రణముఖంబున గెల్చి నా • మ్రాజ్యలక్ష్మి
నపహరించునో యనుచు నీ • వాత్మయందు
జింతతోడనుండెదవు శ • చీకళత్ర

నాకట్టిచింత యేమియు లేదుకదా

ఇంద్రు—నిజమే.

సీ. వసియింప సౌధంబు • వరలకుండుటచేత
వెలయుచుందువు నీవు • వెండికొండ
కడుపు కూటికిలేని • కతమునఁ దిందువా
హారమొసంగ హా • లాహలంబు
ధరియింప హారముల్ • దొరకకుండుటచేత
గళమునఁ దాల్తువు • గ్రఫణిసమూహ
దారిద్ర్యబాధచే • ధనమునకాసించి
చేరినాఁడవలకు • బేరుమైత్రి

తే. గీ. యిట్టివాడవు నీవు న • న్నెల పరిహ
సింప వలదు నీస్థితినాకు • స్వప్నమునను
దుఃఖమైనను లేక సం • తోషమైన
ధనములేనట్టి బ్రదుకు వ్య • ర్థంబుగాదె.

సీ. భిక్షపాత్రయు • వెలయుకుండుటచేత
బట్టినాఁడవు చేత • బ్రహ్మశిరము,

గప్పుకొంటకు శాటి గానక దాల్చినా
వింపని భావించి యేన్గుతోలు
విహరింప వని లేక విహరించుచుందువు
బహుభయంకరమైన వల్లకాట
వాహనంబులు లేక బహుమోదమని యెంచి
యెక్కుచుంటివిగాదె వృషభమూర్తి

తే. గీ. యిట్టిదేకద నీస్థితి యెవ్వరెరుగ
రేల నాపయి నసూయ వహించి పలికె
దిట్లు పరశక్తి దర్శింప నెంచు నాకు
కొద్ది గొప్పలతో నేమి కుధరవాస.

పర — ఓహో! మహేంద్రా! నా స్థితి నీవు వెక్కిరించు చుంటివిగా! నీ కెంత భాగ్యమున్నను నాకు దుల్యుడవు కావు. వెఱ్ఱివాడవై నీవు నన్ను బరిహసించు చుంటివి. నీవాదిశక్తిని దర్శింపవచ్చితివి. ఇది సమయము గాదని చెప్పితిని. దానికీ యనవసర ప్రసంగమేల తొందరపడినచో గార్యమగునా?

తే. గీ. ఎద్ది యెప్పుడు గాదగు నద్ది యప్పు
డగును నీ వెంత చేసిన నగునె చెపుమ
కొట్టి లేపిన యా కోడి కూసినంత
నర్ధనిశి బ్రొద్దు వొడుచునే యమరనాథ.

ఇంక శ్రమ జెందక యిప్పటికి మరలిపోయి మఱియొక సమయమున రమ్ము.

ఇంద్రు — ఇట్లు జెప్పుటకు నీచిత్తమెట్లు సమ్మతించినది. ఆ పరంజ్యోతి నీయట్టి వారిని ద్వారరక్షణోద్యోగమున నియమించుటం జేసి యిట్టిదినుభవించుచున్నది.

తే. గీ. అల్పుడవు నీకు నధికార మబ్బుకతన
నిట్లు సాహసంబున జేయ నెంచినావు

వేనునకుఁబెత్తనంబీయ • వెఱ్ఱియగుచు
శిరమునంతయుఁ గోరికిన • కరణి నభవ

పర—మహేంద్ర! మిగిలి మీఱి మదీయ మహిమంబెఱుంగక సంభాషింపకుము. వినాశకాలమునకు విపరీతపు బుద్ధులు పుట్టు నన్నట్లు నీకు నేటు కాల మాసన్నమగుటచే నన్ను దూషించుచుంటివి. బ్రతుకఁదలంచిన వాఁడవేని వచ్చినమార్గమునుబట్టి పొమ్ము. ఆదిశక్తి విదర్శించుటకిది సమయము కాదు.

ఇంద్రు—పోనిమ్ము. భగవతి సందర్శనము జేసికొనఁదలంచిన నాకు నీయాజ్ఞతో నేమిపనియున్నది? నేనే లోనికేగి యద్దేవి తపమునుండి లేచువరకును వేచియుండెదగాక (లోపలికి పోబోవును)

పర—(వారించి) ఔరా నీగర్వము

శా. ఏమేమీ కనుగాన కీకరణి, నీ • వేయాదిశక్తింగనం
గా మోదంబున బోవఁజూచెదవె మ • మ్మేఁ జూడ కొక్రంత, నా
సామర్థ్యంబు దలంప వేటికి, వినా • శంబుఁ మదింగోరి యా
భీమోద్యత్త్రిశయాగ్ని మీఁద శలభం • బేదూఁక నుంకించునే

ఇందులకుఁ దగిన ఫలమనుభవించెదవుగాక! ఇదిగో! మదీయ సర్విరోధ క్రోధారుణ వీక్షణంబులనక్షీణ ఘోరాగ్ని శుక్షణిస్ఫులింగ నికరంబుల గెలిపి నిన్ను దగ్ధము చేసెదఁగాక! (క్రోపముతోఁ జూచినంతనే యచ్చట యగ్నిజ్వాలలు వెడలును.)

ఇంద్రు—(వడకుచు) హా! పరమేశ్వరా! అపరాధిని రక్షింపుము రక్షింపుము-(పరమేశ్వరుని పాదములపైబడి)

మ. నరసీజాతభవాది లేఖవరుల • శ్రాంతంబు సేవింప బె
ల్లిరవై మించు మహానుభావుడవు నీ • విభ్రంగి నాయందు, దు
ర్భరకోపంబును బూని చూచిన నిక • బ్రాణంబులుఁ నిల్చునే
పరిరక్షింపవె నీకు మ్రొక్కెదను దే • వా! శైలజావల్లభా!

శా. శ్రీవిష్ణుస్తుతిపాక పద్మదవునై । చెల్వొందుచున్ భక్తులన్
గావం గంకణమున్ ధరించి, సతితోఁ । గైలాసమందుండు,
దేవేశున్ నిను నే నెఱింగియు మదాం । ధీభూతచిత్తుండనై
యేవో మాటల నాడినాడ నిఁకఁ దం । డ్రీ! నన్ను రక్షింపవే!

పర—(చేతులతో నింద్రుని లేవనెత్తుచు) మహేంద్రా! భయమువిడిచి లెమ్ము. నీకభయమిచ్చితిని.

ఇంద్రు—(కరములుమోడ్చి)

మ. అపరాధంబని నైన నెంచక మదీ । యంబైన దుర్బుద్ధిచే
విపరీతంబుగ నిన్నుఁ బల్కితి భవ । ద్విఖ్యాతకారుణ్యదృ
ష్టిపథంబందున నన్ను నిల్పుచు ర । క్షింపందగున్ వేగ, నే
నపవిత్రుండఁ బవిత్రుఁజేయుము మహా । త్మా! భక్తరక్షామణీ.

దేవా! భవదీయ దివ్యమహిమ నెఱింగియుండియు, మూఢుండనై యజ్ఞానంబునఁబడి నీయెడల నపరాధంబు గావించితిని, భవదీయ వీక్షణంబులనుండి వెలువడిన యగ్నిజ్వాల లింకను బ్రజ్వరిల్లుచునే యున్నవి. నాభయముబాపి రక్షింపుము.

పర—తే. గీ. చింతపడఁబోకు దీనికి • స్వాంతమందు
జ్ఞానులకె యిట్టి దోకృష్ఠు • సంభవించు
నీవు ధన్యుడవైతివి • నేడు నాదు
కరుణఁగాంచి నాడవు గాన • సురకులేంద్ర.

(అగ్నిజ్వాలలకై చూచి) నా నేత్రమునుండి వెలువడిన యీ యగ్నిజ్వాలలు నిరర్థకమై పోరాదు. కావున నేను వీనిని సముద్రమునఁ బడునట్లు వైచెద. ఈ జ్వాల యొకని జన్మమునకుఁ గారణమగుఁ గాక.

(అగ్నిజ్వాలలను చేనతోఁబట్టి విసరివేసి)

మహేంద్రా! ఇంక నీవరుగుము.

ఇంద్రుడు—(నమస్కరించి) దేవా! సెలవు గైకొనెద. (నిష్క్రమించును)

పర—ఆదిశక్తి తపమునుండి లేచినదేమో చూచెదఁగాక.

(నిష్క్రమించును.)

రంగము:—(2) [సముద్రముపై నొక శిశువు తేలియాడుచుండును. సాగరుఁడు - ప్రవేశించును.]

సాగ—(శిశువుంజూచి) ఓహో! ఈబాలుఁ డెవ్వఁడోకదా! ఎవ్వఁడో దేవాంశసంభూతుఁడై యుండును. కానిచో, జలంబున మునుఁగక తేలుట యెట్లు సంభవించును. సాధారణముగ భూమిపై బ్రాకిన విధముననే యీతఁడు జలముపైఁ బ్రాకుచున్నాఁడు. (ఇంచుక యూరకుండి) నేనీ శిశువు దీసెదగాక. (శిశువును దీసి యెత్తుకొని)

మ॥ పరమైశ్వర్యము వీని నెమ్మొగమునన్ ♦ పర్వేందు బింబంబునే
పరిహాసంబొనరించుఁ దేజమునగనన్ ♦ బద్మాప్తునిన్ మించు నె
వ్వనిసూనుండొ గదా తలంపఁగను నీ ♦ భంగిన్ ననుం జేరె; స
త్కృగుణుల్ వీనిని నెత్తి పెంచెదను వే ♦ దక్క దేవతల్ మెచ్చఁగన్.

ఈబాలుఁ డొక యపూర్వ తేజశ్శాలి. భవదంశ సంభూతుఁడు గాని సామాన్యుఁడు గాఁడు.

[(బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరులు, ఇంద్రుడు, ప్రవేశింతురు]

పర—(ఇంద్రునిజూచి) ఇంద్రా! కంటివా! ఆజ్వాల బాలుఁడుగా బరిణమించి, సాగరుని హస్తమున నలంకరింపఁ బడినాఁడు.

బ్రహ్మ—అభవా! ఆబాలుని యపూర్వ తేజమిక్కడకే ప్రకాశించుచున్నది.

విష్ణు—మనమూ సాగరుని సమీపించి బాలునిఁ జూతము.

[అందఱును సాగరుని సమీపింతురు]

సూత — (తనలో) త్రిమూర్తులు నన్నుఁ గృతార్థునిఁ జేయుటకుఁ గాఁబో లిట్లు వచ్చుచున్నారు (బ్రహ్మేంద్రాదుల కడు వేగి ముందు విష్ణుమూర్తి నింగాంచి)

సీ. నీలనీరదగాత్ర • నిర్జరవనత్రాత్ర,
శంకరస్తుతిపాత్ర • సచ్చరిత్ర
వైజయంతీదామ • వర్ణితసుత్రామ,
కల్యాణనామలో • శోభిరామ
భక్తసంరక్షక • పావరజంతాక్ష,
శ్రీయుతవక్ష శిఖిత పక్ష
సర్వలోకాధార • సంశ్రితమందార
నిగమాంతసంచార • నిర్వికార

తే. గీ. నన్ను ధన్యుంజేయుము • నంబునందు
గాంచి పిరిత్రో గూడ నే • తెంచినావు
పావనంబయ్యె నాజన్మ • పరమపురుష.
యోగిహృద్ధ్యేయ జగదేక • భాగధేయ,

(పరమేశ్వరుసిఁ జేరి.)

మ. కరుణామూర్తిని భూతనాయకుని స • త్కైలాసవాసున్ సదా
సురసంసేవిత పాదపద్మ యుగళున్ । శుద్ధాత్ము శైలాత్మజా
వరునిన్ బాపవిదూరు, భక్తసులభున్ । భావోద్భవారిన్ నినున్
బరమామోదముతోడఁ జూచితిటనా । భాగ్యంబు సామాన్యమే.

(బ్రహ్మనుజూచి) భారతీరమణా! వేల్పులు పెద్దవగు నీవుగూడ నిచ్చోఁడ కరుదెంచుటంజేసి నేను గృతార్థుఁడ నైతిని. (ఇంద్రుని గాంచి) అమరేంద్రా! నీరాక నాకెంతయు మోదావహమయ్యె, [అందఱినిఁ జూచి,]

ఉ. ఓమహానీయులార, విబు • ధోత్తములార! త్వదాత్మలందరు, స
త్ప్రేమనుబూని నాపయిన • వేడ్కలఁ రాఁగఁగ వచ్చినారు నే

నేను యొనర్పఁగావలెను ♦ నెయ్యదికార్యము యానతిచ్చినన్
మీమదికిన్ ముదంబుగను ♦ మేలు ఘటింతును భక్తిమీఱఁగన్

బ్రహ్మ—(తనలో) మహేశ్వరుని కోపానలజ్వాలయే శిశువై యొప్పెనని యీసాగరశిశుఁ దెలియదు. (ప్రకాశముగా) రత్నాకరుండవగు నీకు మాయందంత ప్రేమయుండ, మాకేమి కొఱత ? (బాలుని జూచుచు) సాగరా : తన యపూర్వ తేజంబుచే దిశలను వెలిగించుచున్న యీ బాలుఁడెవ్వరో యెఱుంగవచ్చునా?

సాగ—దేవా ! నాకును దెలియదు. ఇట్టి సుందరరూపుని నేను మున్నెచ్చటను జూచి యుండలేదు. ఇంతకుమున్నె నే సీశిశువుం గాంచి మదీయపూర్వపుణ్యమున నీసూనుఁడు లభించెఁగదాయని పరమామోదము నందుచుంటిని.

విష్ణు—శంకరుని కోపానలజ్వాలయే యీ బాలునిగా మారెను. ఆహా! ఏమి! ఈకుమారుని సౌందర్యము నయనపర్వముగనున్నది సాగరా కుమారుని నొకసారి యిటుదెమ్ము. ముద్దాడఁ గోర్కెయయ్యె.

సాగ—(విష్ణుమూర్తి చేతికిఁ గుమారునిచ్చును.)

(విష్ణుమూర్తి కుమారుని నెత్తుకొనినంతనే యాకుమారుఁడు రాక్షసరూపము ధరించి విష్ణుమూర్తిమీఁద కేఁగును.

విష్ణు—ఆ! ఏమి! ఈమాయ నిఖిలదైత్యసంహారుండనగు నాయొద్దనా యీమాయ. ఇదిగో! చక్రముచేనిప్పుడే మడియించెదఁగాక [చక్రము వదలనెంచును.)

బ్రహ్మ—(వారించి) కమలనాభ ! నీచిత్తము నాయుద్యమమునుండి మఱల్పుము. ఈతఁడు వధార్హుండుగాఁడు. (రహస్యముగా) రుద్రుని కాద్రిజ్వాలవలన జనించిన యీతనిని నీవుమడియించితివేని యమ్మహాత్ముని మనంబు విన్నఁబోవును. (పరమేశ్వరునిఁ జూచి) పరమేశ్వరా! ఈతఁడు భవత్క్రోధానలజ్వాలవలన బ్రాదుర్భవించి

జలముచే ధరింపఁబడినగాన, జలంధర నామధేయంబున భాసిల్లును (జలంధరుని జూచి) జలంధరా! సంగ్రామమున నీ[illegible]వారినయిన జయింపఁగల శక్తిఁ బ్రసాదించితిని. మాకరుణచే నీకఖిల భాగ్యంబు లొదవును. విశ్వకర్మ మా యానతిని నీకై యీప్రాంతమున నొక పురము నిర్మించును. నీ వందుండుము.

వర—జలంధరా!

సీ. ధర్మంబెయాత్మ ప • త్రిముగాఁగ, నఖిల బు
ధానురాగంబె సిం • హాసనముగ
మునివరాశీస్సులిం • చామరంబుగ నార్య
వృత్తియె కరమున • గత్తిగాఁగ
నఖిలదిక్కుల బ్రాకుఁ • యశమె చేలముగాఁగ
ధర్మసంధత జయ • ధ్వజముగాఁగ
రారాజుల జోహార్లు • నీ రాజనముగాఁగ
తేజమే ఘనమైన • దివ్వెగాఁగ
తే. గీ. లక్ష్మిసీయింట నెప్పుడు • లలి వసింప
నజుఁడు బ్రేమను నీకు బూ • ర్ణాయువీయ
శ్రీసతీరమణుండు ర • క్షించి మించ
ధరణిఁ బాలింపు మాచంద్ర • తారకముగ.

జల—దేవా కృతార్థుఁడనైతిని.

వర—(బ్రహ్మనుజూచి) భారతీరమణా! జలంధరునికై పురము నిర్మించుటకు విశ్వకర్మనుత్వరగానియమింపవలయును. (తక్కినవారిజూచి) మహేంద్రా! శ్రీహరీ! ఇంక మన నెలవులకుఁ బోవుదము. (సాగరునిజూచి) సాగరా! ఇఁకమేము పోయివచ్చెదము.

(అందఱును నిష్క్రమింతురు)

ఇది ప్రథమాంకము.

సతీతులసి

ద్వితీయాంకము.

రంగము:—(i) [తొందరగా జలంధరుఁడు ముందును- వెనుక నారదుఁడును. బ్రవేశింతురు.]

జలం—

ఉ॥ ఇష్టములేని పెండ్లి యది ♦ యేటికినాకును, నామె కెంతయో
కష్టము దోఁచియుండుటను ♦ గాదె తదీయమనంబు నిప్పుడుం
స్పష్టముసేయ నీగతి నా ♦ నర్చెను, దీని కతాన నాకు నే
నష్టముఁగల్గునో యికను ♦ నాపురి కేఁగెద సత్వరంబుగన్.

ఏమైననేమి! నేనామెను స్వీకరింప నప్పుడీ భయమేల? నా దారిని నేను బోయెద. (తొందరగా నడచుచున్నాఁడు.)

నార—ఆ! ఆ! జలంధరా! నిలువుము నిలువుము. (జలంధరుని సమీపించును)

జలం—మునీంద్రా! నన్నాపవలదు.

నార—సమస్తమును దెలిసిన నీవిట్లుఁ జేసిన నే నేమనఁగలను!

మ॥ గళమందుం బరపుష్ప దామమిడఁగా ♦ గాంక్షించి యున్నంతనే
పడియెం గ్రిందికిజారి యందులకు భా ♦ వంబందు నిబ్భంగి నీ
పలుకన్ జూచి వివాహ మొల్లననుచుం ♦ బల్కంగ భావ్యం బె యా
పలుకుల్ విన్నను నవ్వరె నిను నే ♦ బాలుండు శ్లాఘింతురే.

ఎట్టివారికైనను నొకసమయమున పొరబాటు గలుగుచుండును. బృంద యుద్దేశపూర్వకముగాఁ బూలహారము నేలఁ బడవైచినదని నీవుతలచుట యెంతయు దోషము. అట్టియుద్దేశమున్నచో నీగళంబునఁ బూలహారము చేనలంకరించుట కామె యేల తలంచును!

జలం — మునీంద్రా! నీవేల యీలీలఁ బలికి నాచిత్తమును మఱలింపఁ జూచెదవు?

తే. గీ. శుభసమయ మిది యంచు నా । సుదతి కెఱుక
లేక యున్నదె, యెఱిగియు । లేమ యిట్లొ
నర్చుటది నాకు నిష్టమం । గళముగాఁగ
నోఁచకుండునె యిందునా । దోసమేమి?

చేత దాల్చియున్న పూలమాల జాతి క్రిందఁబడుట కది సూదియా దారమా! అయినను నిప్పుడా తర్జనభర్జనలేల? ఇట్టి యమంగళ కార్యము జరుగుటంజేసి యీబృందను గ్రహించుటకు నాచిత్తము సమ్మతింపదు. ఇంక నాకనుజ్ఞనిమ్ము. నాపురమునకు మరలి పోయెదను.

నార — జలంధరా! ఏపనిఁ జేసినను జగము మెచ్చునట్లుండవలయును.

ఉ. గారము నీపయిన్ నిలిపి । క్ష్మాతలనాధుల నెల్లరన్ దిర
స్కారమొనర్చి నిన్ను విభు । గా వరియింపఁగ గోరినట్టి యా
సారసనేత్రి కీగతి వి । చారము గూర్చుట ధర్మమౌనె! నీ
వారయు వేల దీనిఁ బరి । యాచకమా యిటు సేయ భూవరా.

ఆ బృందకు నీయందుఁ జిత్తముంచుట చేతనే కదా స్వయంవరార్థమైవచ్చిన రాజుల నందఱను నొల్లక, నీగళంబుననే పుష్పదామము వేయనెంచెను! అట్టిచో చేజాతి యీ పూదండ క్రిందపడినంతమాత్రమున నీగతిని నాస్వయంవర సభను విడిచివత్తువా? నీయలుక మణికుండలున కెంత విచారమునో కలుగఁజేసెను గదా! బృంద పరితాపము చెప్పఁ దరముగాదు.

మ. జలజాతాక్షుని బద్మగంధి నవలన్ ♦ శాతోదరిన్ సుందరిన్
విలసత్పూర్ణ శశాంక బింబవదనన్ ♦ విద్యుత్ప్రవాళాధరిన్
గలకంఠిన్ భవదీయ దాస్యకలనా ♦ కామన్ జగన్మోహినిన్
గలిగిన్ బృందను వేగ్రహించి సుయశః ♦ కళ్యాణిఁ జేపట్టుమా.

జలం—తాపసోత్తమా! నీవెంత చెప్పినను నాచిత్తమా బృందను గ్రహించుట కావంతియు సమ్మతించుట లేదు. ఇష్టము లేని పెండ్లి వలన నెట్టిదోసగు కలుగునో కదా! నాయందుఁ గరుణించి ఈ విషయమున నన్ను బలవంత పెట్టవలదు.

నార—ఓయీ! వెఱ్ఱివాడా!

తే. గీ. శకునములు స్వప్నములు గ్రహ ♦ చారములును
వినుము నీవంటివారినిఁ ♦ భీతిఁ గొల్పుఁ,
బాలవు, పిఱికివారల ♦ స్వాంతములనె
కలఁచుచుండును నియ్యది ♦ తెలియవొక్కొ.

దీనివలన నీకావంతయు నశుభము గలుగదు. విశేషించి దీని వలన నీకు యశము గలుగుననియే నేను నొక్కి వక్కాణింపఁ గలను.

జలం—తాపసపుంగవా! నాగళంబున నలంకరింపఁబడదగిన పుష్పహారము బృంద చేతినుండి జాఱుటం జేసి, ముందేదియో కీడు నాకు ఘటిల్లునని చిత్తమున బెంగనాటికొనినది. అట్టిచో దీని నిప్పుడు సరకుసేయక ముందు శుభంబె యొదవునని నీవు చెప్పెడు మాటలకు నాచిత్తమున నెట్లు ధైర్యము నిలుచును; ముందు వచ్చు శుభమేమో తెలియరాదు, యిప్పుడు జరిగిన కార్యమును బట్టి మాత్రము కీడొదవునని తోచుచున్నది. ఇటువినుము.

తే. గీ. కానరాకట్టి శుభమొందు ♦ గలుగుననుచు
కనులకును దోచు కీడు ♦ గొనకఁగలరె

కోతగట్టిన మేల్బావి । తప్పదనుచు
నుప్పునీరును ద్రాగెడి । మొప్పిగలఁడె.

నార—జలంధరా! ఇవి యన్నియు ననవసరమైన యుత్తరప్రత్యుత్తరములు. బ్రహ్మమానసపుత్త్రుఁడనైన నావచనంబులవిశ్వసింపుము అనుమానమే నిన్ను బాధించుచున్నదిగాని మఱియొకటి కాదు నీవిప్పుడిట్టి యకార్య మొనరించితివేని లోకమునందు దలయెత్తి మెలఁగఁ జాలవు. ఇదియుంగాక విరించి కరుణా సమాసాదితమహాపరాక్రమవంతుండవైన నీకేమిభయము! ఇంక బ్రతివచనము జెప్పకవచ్చి బృందంగాను ము ఎదుటఁజూచి) అదిగో! చూడుము

సీ॥ వలయితపరివార । జలదాంతరంబునఁ
దీపించుక్రొమ్మిన్నంచు । దీవయనఁగ
నబ్ధిమధనసమ । యంబునఁ బ్రావిర్భ
వంబునఁదినరమా । భాస్యయనఁగ
నఖిల భూవరహ్యాప్తి । దార్ఢ్యంబు విధిసృజి
యించి పంపించు మో । హినియనంగ
నిజనాథు డాయ హ్యా । స్నికజంబు వనెంచి
కౌతుకంబుతోవచ్చు । రతియనంగ

తే. గీ. వలస్వయంవర రంగంబు । నందు విపుల
దండతో నిల్చి యున్నది । తన్వి బృంద
కాన నామె మదికి హర్ష । మలరునల్లు
శంక విడనాడి రమ్మింక । క్ష్మాతలేంద్ర

మ. శరదాఖ్యాబ్జదళాక్షి భూరివిమల । చ్ఛాయాకలాపంబుచే
నరవిందారి నలంకరించు గతిఁదా । నాత్మీయహస్తాగ్రభా
స్వరి ఫుల్లాబ్జలతాంత దామకముచే । నైసేసి యాబృందను
స్థిరభక్తిన్ నిను బూజసేయగను వే । చేరమ్ము భూపాలకా.

ఇంక మనంబున మఱియొక విధమైనశంకఁ బెట్టుకొనకరమ్ము.
(చేయి బట్టుకొని తీసికొనిపోవును.)

రంగము:—2. [మందిరమున—మణికుండలుఁడు—బృంద—జలంధరుఁడు]

మణి—(జలంధరునిఁ జూచి) జలంధరా! స్వయంవరమందిరమున నా తనూజవలన జరిగిన యపరాధమును మఱచిపొమ్ము. (ఇంచుక యూరకుండి)

ఉ. మామక భాగధేయగరి ♦ మంబున నీ చెలిజన్మమందె, నీ
తామరసాయతేక్షణక ♦ తంబున దానవ బాంధవానుబం
ధామితవైభవంబు నెస ♦ నగ్ని గృహాతెనుండ్రనైతినింక నీ,
శ్యామను గూర్మినేలు కొను ♦ మయ్య జలంధర భూమినాయకా

(బృందను జూచి) అమ్మా! బృందా! భవదీయపూర్వ పుణ్యవిశేషమున నీజలంధరుఁడు నీకుఁ బ్రాణేశ్వరుండైనాఁడు. సకలమెఱింగిన నీకు నేనేమియుఁ జెప్పనక్కఱలేదు. అయినను వాత్సల్యమునఁ జేసి చెప్పుచుంటిని.

సీ. భయభక్తులను బూని ♦ పరమానురాగవై
చెలువుని కన్నులను ♦ న్నలమొలంగి
చిత్తమందే వేళ ♦ బతిప్రెంపొందఁగా
వృద్ధులకును సేవ ♦ వెలయఁజేసి
యాప్తబంధు జనాళి ♦ నాదరంబునఁ గాంచి,
మృదుభాషణముల స ♦ మ్మోద మొసంగి
గర్వమించుకయు లేక ♦ కరుణతో నతిథుల
నిష్టమృష్టాన్న సం ♦ తృప్తిఁ దేల్చి
తే. గీ. కరుణపిడక సత్యంబు ♦ మఱువకుండ
నిట్టి సాధ్వీలోకంబున ♦ నెందు లేద
టంచుఁ బ్రజలెల్ల వినుతించు ♦ నట్టిభంగి
నుభయకులపవిత్రివగుచు ♦ నొప్పుమమ్మ.

మ॥ అనిశంబున్ రమణప్రియా చరణకా ♦ ర్యాయత్త చిత్తాబ్జవై
యనువర్తించి జగంబులందున మహా ♦ ఖ్యాతిన్ బ్రవర్తించి రా

యనఘస్వాంతలు భూరిశాంత లనసూ ♦ యారుంధతీ కాంతలం
గన! నీవట్లు సుకీర్తిఁ జేకొనఁ దగుం । గా భర్తృసేవారతిన్.

మ, ఆర్యులటన్న మేల్ వ్రతము । లన్నను దేవతలన్న శాశ్వతై
శ్వర్యములన్న నిర్మల య । శంబులటన్నను బంధులన్న
సత్కార్యవ్రతములన్న భాగ్య సుకృ । తంబులటన్నఁగుమారి నీకు, నీ
యాగ సుతుఁడే సర్వమని ♦ యాత్మ దలంచి చరింపుమమ్మరో

చ॥ సతివయి జన్మగోత్రము ♦ యశంబు చెరింపుము మానఘనాట్రివి
స్థిరనిజవల్లభాలయము ♦ చెన్నవహించ నొసర్పు మక్కలా
పతివయిపార్తినాథుఁవర ♦ భావకుతూహల మాచరింపు మీ
గతి నిలసిల్లినన్ వినుము ♦ ఖ్యాతివహింతువు లోకమందునన్

బృంద—తండ్రీ నీయుపదేశ వాక్యములు నాహృదయ ఫలకమున లిఖించుకొని యుందును.

మణి—(జలంధరుని జూచి)

సీ. జననమందిన దాదె ♦ జననిని నెన్నఁడు
విడనాడి యెఱుఁగని ♦ విద్రుమోష్ఠి
పురమును నేఁబాసి ♦ యరిగినప్పుడు నాదు
రాకకై వేచెడు ♦ రాజవదన
యొండకన్నననేమొ ♦ యెన్నఁడెఱుంగక
సౌఖ్యంబు లందెడి ♦ జలజనయన
కోపంబు నొక్కింత ♦ చూపినఁగన్నుల
నశ్రువుల్ నుంచెడి ♦ యతివమిన్న

తే. గీ. మామకతనూజ యీసతి ♦ మాన్యచరిత
భార్యయయ్యెను నీకు నే ♦ భంగిదీని
సరసి రక్షింతు వోకృపా ♦ కరుఁడవగుచు
భారమంతయు నీయదే ♦ పార్థివేంద్ర

ఉ. ఆకలి గొన్నవాఁడశనుఁగ । దన్నము కుత్తుకయొండి యుండినన్
గ్రక్కొనలేఁడు దాహమును । గన్గొని పెద్దరె యివ్వఁగావలెన్
మాకును జెప్ప నేటియును । మాన్య చరిత్ర! సుశీల నీమనో
వేకరణిన్ కృపాగుణము । నింపుచు నింపుగనేలెదో కదా

జలం—(తనలో) నాకీతని పలుకులే వినఁబడుచుండుటలేదు పువ్వుపోక మీఁదమె కరమునుండి పడినంతనే నాకీయువిద యందున్న మోహమే పోయినది. ఆహారమును నాకము నతిక్రమింప జాలక యామెను గ్రహించితిని. (ప్రకాశముగా) కృపాలా! ఇంక మేముపోయి వచ్చెదము.

బృంద—తండ్రీ నాథుని వెటనరిగెదను (విచారించును).

మణి—కుమారీ చింతింపకుము లోకైక వీరుండగు జలంధరుఁడు నీకు భర్తయయ్యె నీభాగ్యము వర్ణింపదరముకాదు. అప్పుడప్పుడు నీకుశలవార్తల దెప్పించుకొనుచుందుము మేమును వచ్చిచూచుచుందుము. నీకిచ్చటనుండి కావలసిన యమూల్య వస్తుచయమును బంపుచుందుము. నీపతియనుజ్ఞ వడసి తీసికొని వచ్చుచుండుము.

జలం—రేండ్రా! ఇంక మేమరిగెదము.

మణి—శుభమగుఁగాక. పోయిరండు.

(అలదఱును నిష్క్రమింతురు.)

రంగము:— 3. [వనము – ప్రవేశము – బృంద]

బృంద—(తనలో) ఎంతభాగ్యముండిన నేమి? ఎట్టిసౌఖ్యములుగలుగుచుండిన నేమి? అగ్నిహోత్రుని సాక్షిగఁ గొన్న సతి పతిచే నిరాకరింపఁ బడినపుడివియన్నియు నిరర్థకములుగదా! అక్కటా నాభర్త కృత్యములకు నేనేమని చింతింతును? బ్రహ్మ వరప్రసాదిత మహారాజ్య జలనంపన్నుఁడనియు, సుగుణమూర్తియనియు

దలఁచి, మనసారవివాహమాడితివిగాని యిట్టగునని కలనైనఁ దలంపనైతినిగదా !

తే॥ గీ॥ ఎట్టి సౌందర్యముండిన నేమి? యెట్టిభోగ
భాగ్యములుగల్గిననేమి భర్తచేత
జూడఁగాఁ బడనట్టి యా సుదతి బ్రతుకు
కాసఁ గాచిన వెన్నెల కరణిగాదె.

నాథునకు నాయందనురాగము లేకపోయినఁ బోవుగాక! పరసతుల భంగము సేయు తలంపు మానుమని యెంత చెప్పినను వినఁడయ్యె. మునియాశ్రమంబులఁ బ్రవేశించి వారాశ్రమమున లేనితరిని దత్పత్నుల బలిమిం బట్టఁదలంచుచుండును. పరనారి కంటఁబడుట భయముగానున్నది. ఈ దురుద్యోగమునుండి యాతని చిత్తము ద్రిప్పుటకెంత ప్రయత్నించినను నాప్రయత్నము కొనసాగకయున్నది.

సీ॥ తనుఁజేరి నామీఁద నెనరుంచుమని వేఁడ
వినఁడాయె, దాయఁగాఁ గనుచు నన్ను
పరకాంత గవయుట పాపమంచును నెంచ
డాయెఁగా నేనెంత డాసి పలుక
మానుల నేచుట మానుమంచును గోర
మానఁడాయెముదంబు బూనఁగాని
పరధర్మ పథమందు వర్తింపుమని పల్క
గొనఁడాయె నాపల్కుఁ గోపమూని

తే॥ గీ॥ ఎంతవేడినఁగాని తా సంతసమున
మనసు కరుగదు నామీఁద మన్మనోధి
భునకు; నేమిసేయుదు నేఁడు బ్రోవ వేఁ
డానఁ, బ్రాణేశ్వరుని మంచి దారిఁబెట్ట.

ఇదియంతయు నేను తొలిజన్మమునఁ జేసిన పాపమహిమముగఁ బరిణమించినది ఇంతయును భగవదాజ్ఞకు నన్యథా జరుగ నేరదుకదా ! శక్తివంచన లేకుండ నా ప్రాణేశ్వరుని సన్మార్గమునఁ బెట్టఁ జూచెదను

(తెరలో)

దేవీ ! బృందా ! బృందా !

బృంద—(ఎదుటఁజూచి) అదిగో ! నన్నరయుచు నవమాలిక వచ్చుచున్నది.

నవమాలిక—(ప్రవేశించి) దేవీ! బృందా ! నీవా జలజాకరతీరంబున నుంటివేమోయని తలంచితిని.

బృంద—లేదు. ఇక్కడనే యుంటిని.

నవ—దేవీ ! మన మొకింత కాలము మీవనంబునఁ జరింతమా ! అటు జూడుము. ఉల్లంబులు రంజిల నెల్లెడఁ గొల్లగఁ బూసియున్న మల్లెలును, మిగుల సువాసనచే నెగడుచుఁ జెట్లక్రిందఁ బడియున్న పొగడలునుఁ మదనుని కరంబుననుండు బాకులోయనంబడు కేతకీపువ్వులును, మొదలగు సమస్త విరులును సంపూర్ణముగ పూచియున్నవి.

బృంద—(తనలో) నాచిత్తము వనవిహారమునకు సమ్మతించునా ? నిరంతరమును మనోహరుని గూర్చిన చింతయేగాని మతియొక విధమగు చింతయేలేదు అయినను నాపరితాప మీ నవమాలిక యెఱుగనేల ? ఇట్టిది యొకరు వినవలసినది కాదు. (ప్రకాశముగా) నవమాలికా! ఆ పుష్పసంతతుల కేమిగాని యిటు జూడుము చిలుక ముక్కులచే నొక్కబడి కెంపురుచు లీనుచున్న దాడిమ ఫలంబులెట్లున్నవో అహా ! వనరామణీయకము కన్నులకు బండువైయున్నది.

మ. స్వనితాంతాహతి కోర్వలేకను తరు ♦ చ్ఛాయాప్రదేశంబుచే
త వరణ్యంబున దాగియుండు బహుళ ♦ ధ్వాంతంబులన్ రూపుమా
ప వనేశా కృతులన్ ధరించి యినుఁడే ♦ వన్యల్ బ్రవేశించెనో
యన శోణద్యుతితో ఫలావళులు సం ♦ దాగెన్ మహీజంబులన్

ఇదిగో! ఈపరిక్రకువచ్చి, సకలసురమునిరాజ పూజానిదాన ములును, మిళింద వ్రజనిధానములును, స్వదర్శన పరిభేదిత విరహిలోక పరితాపమానములును నగు సూనంబు లెట్లు మహిత రుచుల నొప్పుచున్నవో చూడుము.

నవ — వాని కేమిగాని యిటు చూడుము.

మ. చపలాక్షీ! ఘన సాధ్వివైన నిసునో ♦ జన్ జూచి యుక్తాళ్యనీ
కపుగీతంబుల నియ్యశోకలతికా ♦ వారంబు నీకున్ బ్రవా
ళపు పూజాళిక్యమయంపు బాతిరికలఁ గాం ♦ తుల్ దీర సూనప్రదీ
పపుబింబూనుచు మంగళారతులిడ ♦ భక్తిప్రపత్తిక్రియన్.

బృంద — సఖీ! ఆ కాసారతీరమున నాబక వ్రజ మెట్లుండెనో చూడుము.

నవ — దేవీ! పరాంగనల గవయఁ దలంచి చడియుఁజప్పుడు గాకుండ ఇటునటు తారులాడు విటకాండ్రి చందమున, మీనంబులఁ బట్టుటకై యాబకములు దొంగతపము సేయుచున్నవి.

(విష్ణుమూర్తి ప్రవేశించును.)

విష్ణు — (తనలో) ఈమెచెలికత్తె నన్నుఁ దిలకించెనా యేమి? (పరికించి) లేదు. లేదు. (ఇంచుక యూరకుండి) జగద్రక్షణకార్యదీక్షా ధురంధరుఁడనైన నాకీబృందపై మోహము జనించుటకుఁ గారణము నేనే యూహింపఁజాలక యున్నాను.

తే, గీ. సకలభువనములశాసింప ♦ జాలునాకు
బృందపై మోహమీరీతి ♦ పొలయుటడ
జగము దీనిని విన్నచో ♦ నగదె? హరిమె
యిట్టి దుష్కార్య మొనరించె ♦ నే యటంచు!

చిత్తమును నీ యుద్యమమునుండి మఱలించుట కెంత ప్రయత్నించినను మఱలకున్నది. (ఇంచుక యూరకుండి) బృందమహాసాధ్వి.

నిరంతర పతిసేవాపరాయణ. జలంధరుడు విరించి వరసంజనితబల గర్వోద్రేకుఁడై చరించుచున్నాడు. నామెయాతనిని దైవమువలెఁ బూజించుచున్నది. జలంధరుఁడెట్టి దుష్కృత్యముల సేయుచున్నను నాబృంద మంగళసూత్ర మహిమమున నాతఁడే విధమగుహానియు జెందకయున్నాఁడు. నేనీబృందకు నాయభిప్రాయము దెలిపెదగాక ఆమె యందులకు సమ్మతించునని నా మోహాగ్ని చల్లారుటయేగాక దుర్నీతిపరుఁడైయున్న జలంధరుఁడు మడియును. దీనం జేసి దేవతలకు హితము జేసిన వాడనగుదును. అట్లుగాదేని బృందసాధ్వీశిరోమణియను విజయధ్వజము జగంబున నిలిపిన వాడనగుదును. ఏమైనను బృంద సౌందర్యమునాచిత్తమును సంపూర్తిగ నాకర్షించినది.

తే. గీ. కొమ్మఁగన్నఁ బమ్మకునైన । రిమ్మతెగులు
గలుగుననుమాట నాయందె । నిలిచెనిపుడు
గాకయుండిన నేనేడ । కలికికొఱకు
హృదయమున మోహమూని చ । రించుటేడ?

ఆహా ! వైకుంఠపురంబెక్కడ ! ఈజలంధరుని పురంబెక్కడ ! బృందపైనున్న మోహము నన్నింత దూరముగొని వచ్చినది.

బృంద — (చెలికత్తెనుఁజూచి) సఖీ! నవమాలికా ! వనవిహారమిఁక జాలించి గృహమునకుఁబోవుదమా?

విష్ణు — (తనలో) ఈమె గృహంబున కరుగునాయేమి ! ఈమె వెంట జెలికత్తెయుండఁగా నేనెట్లు సంభాషించుటకు సాహసింతును?

నవ — బృందా? గృహమున కరుగుటకుఁ దొందరపడనేల; ఆ జాజి పూవులం గోసికొనివత్తము. రమ్ము. (బృందతో నిష్క్రమించుచుండు)

విష్ణు — (ఎదటఁజూచి) అహా! ఏమి? ఈమె సౌందర్యము జగన్మోహనమైయున్నది.

మ॥ త్రిజగన్మోహన కాంతిఁ గొల్పి, తనువుల్ ♦ దీపింప బ్రాభాత నీ
రజ బంధుప్రభఁ గూర్చి నెమ్మొగము నా ♦ రాకానిశానాథు, న
క్ర జమై నవ్వఁగఁ జేసి, బృంద నిటులో ♦ కంబందు సృష్టించె, నా
యజనిర్మాణపుఁ బ్రౌఢిమెచ్చనగు న ♦ వ్వ్యామానసంబందునన్

నిజముగా సృష్టికర్త తన నేర్పంతయు నీమె నిర్మాణమునందుఁ జూపినాఁడు అందుచేతనే చతుర్దశభువనంబులయందుఁ గల సతులకు సౌందర్యమున దలకట్టై యున్నది.

ఉ. ఈ రుచిరాంగి విశ్వధర ♦ నెందఱి పురంధ్రులఁ గూడ మించి వి
స్తారము నందముండునని ♦ ధాత వధూటి లలాటవాటి నిం
పారఁగ వ్రాయనోవు నటు ♦ లౌటనె యీ జలజాక్షి కిట్టి యా
కారము గల్గెఁ; గాని మొడ ♦ గల్గెనె వేరొక కాంత కెందునన్.

(పరికించి) కాంతామణిసౌందర్యమెంతచూచినను దనివితీరకున్నది.

సీ. పద్మాస్యవేణితో ♦ బ్రతిగాక కాబోలు,
వల్మీకములఁ జేరె ♦ ఫణులపంక్తి
తరళాక్షి మోముతో ♦ సరిరాక కాబోలు
బహుళరాత్రి సుక్షీణు ♦ పద్మవైరి
యింతి చందోయితో ♦ నెనగాక కాబోలు
గతులు వాసె నలప ♦ ర్వతపుసమితి
కలికి నెన్నడుముతో ♦ దులగాక కాబోలు
చేరె గుహాలయందు ♦ సింహతతులు

తే. గీ. పొలఁతి కుచములకోడి కా ♦ బోలనట్లు
తలలు వంచుకొని నిలిచె ♦ దరుణ పాద
ములకు సదృశంబుగాక కా ♦ బోలు కమల
గణము పంకోదయావాప్తి ♦ గాంచియుండె.

ఈయాకృతిం గాంచి యెట్టివాఁడైనను మోహసాగరంబున బడుట నిశ్చయము.

తే. గీ. కామ రహితుఁడయిన మోక్ష ♦ కామినైన
నిర్మలాత్మ్ముండ నైనను ♦ నిపుణుఁడైన
సమిత వేదాంత విదుఁడైన ♦ సనఘుడైన
నువిదఁ గాంచిన మోహంబు ♦ నొందకున్నె

(పరీకించి) అదిగో బృంద చెలికత్తె పూవులంగోసికొని నేమిమో చెప్పుచున్నది. ఇఁక నామె గృహంబునకేగునాయేమొ! (మరలఁజూచి) చెలికత్తెతో మరల నేదియో పలుకుచున్నది.

(తెరలో)

నవమాలికా! నీవీపూవులంగొని గృహంబునకరుగుము. నేను భగవంతుండగు శ్రీమన్నారాయణుని పూజార్థమై ప్రత్యేకముగ గొన్ని పుష్పములు సంగ్రహించుకొని వచ్చెదను.

విష్ణు—(తనలో) అదిగో ఈమె చెలికత్తెను గృహమునకుఁ బంపివేసి మదీయ పూజార్థమై విరులం గోయ నీప్రక్కకు వచ్చుచున్నది ఈమెం జేరి భాషించుట కిది యెంతయు మంచి సమయము.

(బృంద — ప్రవేశించును.)

బృంద—(తనలో) నవమాలికను గృహంబునకు బంపితిని. విష్ణునకుఁ బ్రీతియగు నాపుష్పములను గోసికొని నేనుగూడ సత్వరంబుగ నరిగెదఁగాక.

(పూవులు గోయుచుండును)

విష్ణు—(తనలో)

మ॥ అకలంకోజ్జ్వల గాత్రియై తనరు నీ ♦ యంభోజపత్రాక్షి మా
మక సమ్మోహ కలావిశేషమును బెం ♦ పంగానిటం జేరె నే
నిఁక సందేహము నంతయుఁ విడిచియా ♦ హేమాంగినిం జేరి మా
మక మోహంబెఱిఁగించి సమ్మదమువం ♦ భాసిల్లఁగాఁ జూచెదన్
[illegible]బడెదఁ గాక (బృందయెదుటకు బోవును)

బృంద—(విష్ణుమూర్తిని జూచి తనలో) ఎవ్వరీ పురుషుడు? శుద్ధాంత కాంతలగు నేను విహరించు నీవనంబునఁ బ్రవేశించెను. చెలికత్తెను గూడ గృహంబునకుఁ బంపితిని. (ఇంచుక యావలకుఁ బోయి) ఆహా! ఈమహాత్ముని తేజము వనంబంతయుఁ బ్రకాశింపఁ జేయుచున్నది. ఈదివ్యపురుషుం డెవ్వడో కదా! ఆలోచించిచూడ నీమహాను భావుఁడు త్రిమూర్తులలో నొక్కఁడై యుండును. మదీయ పురాకృతసుకృతంబునం జేసి శ్రీహరియె యిట్లు సాక్షాత్కరించి యుండెనని తలంతు. (ఇంచుక యూరకుండి) నాహృదయమున నదియొక విధమగు భయముగూడి జనించుచున్నది. ఏమైనను బరపురుషుఁడగు నీతనితో నెట్లు భాషింతును? నేనింక సత్వరముగ గృహమున కరుగుటయే మంచిది. (పోబోవును)

విష్ణు—(ఎదురై) బృందా! నిలువుము. నిలువుము.

బృంద—(ఇంచుక భయము నటించి) ఈమహాను భావుఁ డెవ్వడో నన్ను నిలువరించినాడు. ఇప్పుడు నేనేమి సేయుదును? (ఆలోచించి) ఈపుణ్యమూర్తి యెవ్వరో యరసెదఁగాక! ఇంతమాత్రమున నాశీలమున కేమి భంగ మొదవును? (ప్రకాశముగా)

మ. కమలా కాంతుఁడవో! ప్రభాకరుడవో ♦ కామారివో భారతీ
రమణీనాథుఁడవో శచీపతివొ తా ♦ రాభర్తవో నీను తే
జము నిండెన్ దిశలెల్లనెవ్వఁడవు, యీ ♦ చందంబున్ వచ్చినా
వు! మహాత్మా! కరుణన్ వచింపుము నినున్ ♦ బాల్యార ప్రార్థించెదన్.

విష్ణు—తరుణీమణీ! ఇప్పుడు నీవు చెప్పినవారిలో నొక్కఁడను.

తే. గీ. భక్తమానస పీఠిని ♦ వాసభూమి
భక్తరక్షణ కార్యంబు ♦ పరమ హితము
నఖిల దేవతాతతి నాకు ♦ నాప్తసఖులు
గాగ వెలుగుచుందును నేను ♦ కంబుకంఠి.

చ. మరమున సంతతంబును స ♦ మంచిత భక్తిని బూనుచుగా దురం
తనిరతి నగా భజించెడి బు ♦ ధప్రవరంబున కిష్టవైభవం
బును ఘటియించుచుందుఁ బరి ♦ పూర్ణకృపారస ధారజాల్కుఁజుగా
వనరుహపత్రనేత్ర నను ♦ భావమునందు గ్రహింప కుంటివే?

బృంద—(తనలో) ఈతని పలుకులు మర్మగర్భితములగనున్నవి. ఈతని జగదానందకరంబగు హావము జూడగా శ్రీమన్నారాయణుఁడని తలంచెదను. మరియు సుకృతంబునఁజేసి, యీపుణ్యమూర్తి నన్ను కృతార్థులుగఁ జేయ నియ్యెడకు విచ్చేసియుండును. (ఆలోచించుచుండును)

విష్ణు—ఓకుటిలకుంతలా! ఆలోచించుచుంటివేమి? ఎవని పూజార్థమై యిప్పుడీ పుష్పములను నీవు గ్రహించుచుంటివో, యతనిగనన్ను భావింపుము.

బృంద—(సంతోషముతో తనలో) నేడు నాపుణ్యము పండినది. ఇమ్మహాత్ముఁడు సాక్షాదిందిరానాథుఁడు. (తనలో)

సీ. ఫాలార్ధచంద్రుపైఁ ♦ బ్రాపించు నీలాంబ్రి,
కోటినా నెగడు ముం ♦ గురులవాని
రమణీయలావణ్య ♦ రసనరసి జనించు.
తొగలు నా తనరు క ♦ న్దోయివాని
కరితుండముల నేలి ♦ పరమభక్తులకు సం,
తత మభయ మిడు హ ♦ స్తములవాని
వజ్రపంజరనిభం ♦ బై సతతంబును,
సిరికాట పట్టైన ♦ యురమువాని

తే. గీ అఖిలలోకములకు మూల ♦ మైనవాని
కలితభక్తరక్షణ దీక్ష ♦ గలుగువాని
నిఖిలమునిజన సన్నుతి ♦ నెగడువాని
నాదినారాయణుని గంటి ♦ నార్తిదీర.

(ప్రకాశముగాఁగరములు మోడ్చి.)

సీ. కలశవారాశి యం • లలిత చరితునకుఁ,
భావనంబైన ని • వాసభూమి
వేయి జిహ్వలుగల్గి • వెలయుశేషాహియే,
ధీరగుణుండు ని • ద్రించుపాన్పు
విడనాడ కెప్పుడు • వెంటనేయుండెడి,
పక్షీంద్రుఁ డెవ్వాని • వాహనంబు
సకలజనతతి కై • శ్వర్యమ్ము నొసఁగెడి
యిందిరా జలజాక్షి • యువసిదేవి

తే. గీ. వర సురలుమును లెవ్వాని • వందిజనులు
భక్తరతుఁ డెవ్వాని • పరమహితము
నట్టి, లోకైకనాధుని • నమలచరితు
గాంచఁగఁ గంటిని కన్నుల • కఱవుదీర

దేవా! శ్రీమన్నారాయణా! పరమనిష్ఠా గరిష్ఠులై ఘోరతపం బొనర్చు మునీంద్రుల కయినను లభింపని నీదివ్యమంగళ విగ్రహ సందర్శనము నేఁడు నాకు లభించినది. జగద్రక్షకుండవగు నిన్నుఁ బూజించు క్రమముగూడ దెలియనియజ్ఞానురాలను. నన్నెట్లురక్షించెదవో!

విష్ణు—సతీమణీ! బృందా! నేను భక్త సులభుఁడను. నీపైన నాకున్న యనురాగమే యిట్లు సాక్షాత్కరింప జేసినది.

బృంద—దేవా! లక్ష్మీకళత్రా!

మ. సరసీజాత భవాది శంకరులు న • త్రాంతంబు సేవింపఁ బె
ల్లిరవై మించు మహానుభావుఁడవు నీ • విబ్భంగి నన్నుం గనన్
వరకారుణ్యము బూని నీదు నిజరూ • ప స్ఫూర్తితో వచ్చుట
ద్ధిర భాగీరథి చేటినేల పయిన • ర్థిన్ బారినట్లౌకదా.

విష్ణు—చకితాక్షీ ! ఇందు నీవు నన్ను వినుతింపవలసిన పనియేమియును లేదు. నిరంతరము నీచిత్తము నాపైనె నిలిపియున్న దానవగుటంజేసి భక్తిభావంబున నీకు నేను గట్టుబడితిని భక్తులెవ్వరును నన్నింత సులభముగా వశముజేసికొని యుండలేదు.

బృంద—మహాత్మా ! నాపై నీకు నిట్టికరుణ జనించినదిగాని, నిరాహారులై వాయుభక్షణ సేయుచు మహారణ్యములందు పరమ కష్టలు బూని ఘోరతపమును జేసిన తాపసోత్తములకంటె నేనెక్కువదానవా !

విష్ణు—(తనలో) నెమ్మదిగా నాహృదయము మీమెకు దెలియ జేసెదగాక (ప్రకాశముగా) బృందా! నన్నుగట్టివేసినది నీశక్తిపాశ మొక్కటియే కాదు.

బృంద—కేవలమూఢమతినగు నేనెట్లు భక్తురాలనని చెప్పగును ఆర్తరక్షణా! ఇందు నీకరుణా విశేషముతప్ప మరియొకటిలేదు.

విష్ణు—అదియును గాదు

బృంద—దేవా! ఇంక నేనేమి చెప్పగలను

చ॥ వనజదళేక్షణా ! విమల ♦ భక్తజనావనసిద్ధదివ్యద
ర్శనమున మత్కఠోర కలు ♦ షప్రకరంబు తొలంగ జన్మపా
వనత లభించె నిప్పుడు, స ♦ ద్వార్య కృతార్థతగంటి మత్పురా
తనకృత పుణ్యమెట్టిదో క ♦ దా! నిను జూడగగంటి మాధవా!

విష్ణు—శశివదనా! నన్ను వీక్షించుటంజేసి నీవు కృతార్థురాలవయితివి. నిన్ను వీక్షించుటచేత నేను కృతార్థుడనగుదును.

బృంద—(తనలో) ఈదేవాదిదేవుడిట్లు వచించుచుండె నేమి (ప్రకాశముగా) జగత్కల్యాణమూర్తివగు నీవు నన్నిట్లు బలుకనగునే!

విష్ణు—

మ॥ అతివా! సందియ మింత లేదు వినుమ న ♦ శ్వంబిడ్డ లక్ష్మీసతీ
పతినై యుండి సమస్తలోకములు వెం ♦ పజాలి బృందారకుల్
కుతుకంబూనుచు భక్తిమై గొలువ నై ♦ కుంఠంబునం దుండు, నే
నతి మోదంబున వచ్చినాడ నిటు నీ ♦ కై యొక్క కార్యార్థినై.

బృంద—మహాత్మా! నీవాక్యము నాకెంతయు వింతఁగొలుపుచున్నది. దేవాదిదేవుండ వగు నీవు నాకడకుఁ గార్యార్థివై వచ్చితినని పలికిన నేమనఁగలను?

విష్ణు—నారీమణీ! ఇదినిశ్చయమే! నేనునిన్ను యాచించుటకేవచ్చితిని.

బృంద—సమస్తయాచక జనచకోర చంద్రుఁడవగు నీవొరులను యాచించువాఁడవా! ఇట్టి వింతగలదా!

సీ॥ రత్నాకరము నీదు ♦ రమణీయ వాసంబు
జీవనం బెంతరా ♦ చెలఁగుచుండె
ఇందిరాదేవి నీ ♦ హృదయ మందుననిల్చి
ధనమున కేమియు ♦ దఱుగు లేదు
భూదేవి రెండవ ♦ పూబోఁడి యగునీకు
గోరిన పంటల ♦ గురియుచుండు
నిఖిల బృందారకుల్ ♦ నీయాజ్ఞ నుందురు
వలసిన దంతియు ♦ భక్తినిచ్చి
తే॥ గీ॥ అట్టి నీవేడ! యొరులను ♦ యాచనంబు
సేయుటేడ! నీవాక్యముల్ ♦ చిత్రమయ్యె
నెందుకీరీతి బల్కితో ♦ యింతయైన
కారణ మెఱుంగ కుంటిని ♦ కమలనాథ.

విష్ణు—సుందరవదనా! నేను చెప్పినమాటయందసత్య మావంతయును లేదు. నామనంబున నొకవిషయమైన కోరిక యొదవుటం జేసియే నీకడ కరుదెంచితిని. అకార్యము నీవలనఁ జక్కబడవలయును.

బృంద—(తనలో) భగవంతుఁడగు నీ శ్రీమన్నారాయణుని వాక్యముల యందర్థము నాకుఁ దెలియుట లేదు. ఒకవేళ నన్నుఁ బరీక్షింపఁ దలంచి యేదియేని నెరవేర్చుట కశక్యమైన కోరికఁ గోరఁడుగదా! (ప్రకాశముగా) దేవా! జగత్కర్తవగు నీకోరిక దీర్చుటకుఁ దగినంత శక్తురాలనా? నాయందుఁ గరుణ యుండుటం జేసి యిట్లు వచించెదవుగాని, కాకున్న నేనెంతదానను. అయినను కృపాంతరంగుండవై భవదభీష్టమెట్టిదో యానతిచ్చితివేని, నీకరుణకుఁ బాత్రనైయశమందు భాగ్యము నాకుండునేని, చేయఁ జూచెదను.

విష్ణు—బృందా! నా యభీష్టము నీవు దీర్పఁదలంచినచో దీర్పఁగలవు; కాని చెప్పుటకు నాచిత్తమే యొక్కింత వెనుదీయుచున్నది.

బృంద—మహాత్మా! భక్తులయందట్టి సందియము నీకుండఁగూడదుకదా!

విష్ణు—[తనలో] ఇంకఁ గాలహరణం బొనరింపక నాయభిప్రాయ మెఱిఁగించెదగాక! మోహామణీ! నన్నియ్యెడకు నాకర్షించికొని తెచ్చినది నీసౌందర్యమే కారణము.

తే. గీ. జగములందున నున్నట్టి • సతులలోన
నందమున మేటి వగుచును • నలరునట్లు
గలికి నిన్ను సృష్టించె నా • కమలభవుఁడు
భవ్యభవదీయ భాగ్యంబు • బలుకవశమె.

బృంద—(తనలో) ఈజగత్కర్త నాసౌందర్యమును గూర్చి పలుకుచుండెనేమి? (ఆలోచించుచున్నది)

విష్ణు—

మ. అనుమానింపక తెల్పుచుంటి వినుము • ద్యద్రాజబింబాస్య; నీ
ఘనసౌందర్యమె తెచ్చె నిమ్మ్యెడకు, జ • క్కం గట్టి నన్నిప్పుడు, నీ
వనుమానింపక డెందమందు మనభీ • ష్టావాప్తిఁ జేకూర్చెదో
విని దోషంబిది యంచు లోఁదలఁతువో • బింబోష్ఠి యేమందువో.

తే. గీ. సకల జగములు రక్షింపఁ • జాలినట్టి
నేను నీదురూపముగాంచి • నెలఁత మోహ
మందె భవదీయ రక్షణం • బందవచ్చి
నాఁడ, నెట్లాదరింతువో • నాతిమిన్న.

బృంద — (తనలో) అక్కటా! సర్వజగన్నియామకుండయిన యీ భగవంతుఁడు నన్ను మోహించెనుగదా! ఇట్టి వింత యీతని విషయమున మున్నెన్నఁడైనా వినియుంటినా? శ్రీమన్నారాయణుండగు నితఁడెక్కడ? సామాన్య యువిదనగు నేనెక్కడ? నన్ను గామించుటేమి? (ఇంచుక యాలోచించుకొండి) భగవంతుఁడగు నితఁడు మదీయ పాతివ్రత్యము పరీక్ష సేయదలంచి యిట్లు గోరియుంటినని తలంచెదను. నేనీ మహానుభావునకు నేమని ప్రత్యుత్తర మిత్తును (ఆలోచించి) కానిమ్ము. నాభక్తిఁ జూపుచు నెమ్మదిగా నిట్లుబలికెద గాక! (ప్రకాశముగా)

సీ. శ్రీమద్వైకుంఠపు • రీ నిలయుండవైయుండి;
ధర్మపద్ధతివీడి • తనరుటేమి
అక్షీణ లక్ష్మికి • నాథుండవయ్యు
నిట్టికోరిక మది • నెంచుటేల
పదునాల్గు భువనముల్ • పాలించు మేటివై
యీరీతిఁ బరసతి • గోరుటేమి
సకలభక్తజన ర • క్షకుఁడవై, నెలఁతకై
మోహంబు నీభంగిఁ • బొందుటేమి

తే. గీ. చిత్రముగఁ దోఁచె నీదగు • చిత్తవృత్తి
నాగుణము బరీక్షింప, మ • నంబునందు
దలఁచి యీవిధంబుననుఁ • బల్కియుందు
వంతెగాని నివేద యి • ట్లనఁగ నేఁడ

భువనశాసనుఁడవై నీవు నాచిత్తము బరీక్షింప నిట్లు గోరితి వని తలంచెదను. కాకున్నచో నీ కేఁడ యిట్టిబుద్ధి బూనుటేఁడ?

విష్ణు — ఓరమణీ శిరోమణీ! నేనెట్టివాడనైననేమి ? నీసౌందర్యము నా చిత్తము నాకర్షించినది.

శా. హాహా! దోషమటంచు లోఁదలపకే ♦ యోగీంద్ర మోక్షప్రదున్
భాషేశాది సురస్తవాభరణ వి ♦ భ్రాజాత్మునిన్ నన్ను సం
తోషంబందగ జేయుమీ, యదియె సం ♦ తోషంబు నీకిచ్చు నీ
కీషన్మాత్రము నింద రాదవని, లే ♦ నేనే నే రక్షింపఁగన్

బృందా — ఈవిషయమున నీవు సందియ మందవలదు. నీయశమున కావంతయు భంగమురాని మార్గము నేనరసెద.

బృందా — (తనలో) ఆహా! ఏమి యీవింత! ఈతండు నిశ్చయముగా నాపై మోహమునందియే యిట్లు వచ్చినాఁడు. భగవంతుడగు నీతనికే యిట్టిబుద్ధి పుట్టినచో నెవ్వరు మరల్పఁగలరు! వినయవాక్యములచేత నీతని చిత్తమును ద్రిప్పివేసి యిమ్మహాత్ముని యనుగ్రహమునకు పాత్రురాల నగుటకుఁ బ్రయత్నించెద. (ప్రకాశముగా)

మ. అకటా! యేమని పల్కుదాన నిను దే ♦ వా! నన్ను నింతైన నెం
చక కామించితివయ్యయో యిది జగం ♦ బాలించినన్ సంశయిం
పక నిన్నున్ హరియే పరాంగనకునై ♦ భావంబులో నిట్లు రో
యక మోహంబును జెందెనేయనుచు నిం ♦ దాడంగ నూహింపరే

నీవు మహానుభావుడవు సకల సృష్టిస్థితిలయంబులకు గారణుండవు.

మ. అమలమనీష నిన్ గొలుచు ♦ నమ్మహితాత్ములు పుత్రమిత్రవ
ర్గముపయి మోహముల్ విడిచి ♦ రాజిలియోగులు నౌచునుండఁగా
భ్రమఁగొని నీవె యిట్లు పర ♦ భామరతంబున కాసజెందెదే
సుమహిత సద్గుణాభరణ ♦ చోద్యము నీదుచరిత్ర మెంతయున్

ఏమహనీయుని కీర్తినోగ్రకచమున వితతారివద్వర్గ లతికావితానము దగునో, ఏశుభప్రదుని చింతనార్క ప్రభలచే సంసార

తమనవాశ్రిత మడంగునో, ఏదేవ దేవుని సేవాదవానలశిఖలు, విపద్ఘటాటవిని దహింపజేయునో, ఏ మహాపురుషుని భజనాంజనముచే నపవర్గనిధి గానిపించునో, యట్టి యాదినారాయణుండవగు నీవిట్టి కార్యము సేయుట కుద్యోగించిన నేనేమనఁగలదాన? పుండరీకాక్షా! ఒక వేళనీవు నాచిత్తవృత్తి నరయఁదలంచి యిట్లు బలికితివేమో! నీ వావిషయమునఁ సందియమందఁ బనిలేదు. పతిపదాంబుజ సేవయు, భగవంతుఁడవగు నీశ్వేత్వద సేవయుఁదప్ప, నన్యసుఖ మేమియు గోరను కావున నాయందనుగ్రహంబూని, నీచిత్తమును మరల్చుకొని, నీభక్తురాలిగ నన్ననుగ్రహింపుము.

విష్ణు—

మ॥ అతివా! సందియమందనేమిటికి సు ♦ ద్యచ్ఛ్రీతి విష్ణుండనై యా
గతి, సామాన్యతలోదరీమణిని నో ♦ కర్త్రైక మదింగోరి, యం
చితమోహంబున జేరి వేడగను, వా ♦ సింబొందగా నెంచకే
గతి, వాక్రచ్చెడి మోహనాంగి కలదే ♦ కల్యాణి యెందైననున్.

శశాంకవదనా! బృందా! ఇది యధర్మకార్యంబని చిత్తంబునఁ దలంపవలదు. మదీయాభీష్టము దీర్చుటవలన నీకు దుర్యశము గలుగునని తలంచవలదు. నాచేతఁ జేయబడిన యెట్టి కార్యమైనను ధర్మముగనే ప్రకాశించును. ఇదియుంగాక నీవు నాకోరిక దీర్చితివేని, నన్నుఁ గూర్చి మహాతపంబాచరించిన మహానీయులైనందరాని దివ్యపదంబున నిన్ను నిల్పెదను.

బృంద—

సీ. అఖిలజీవుల్లను నీ ♦ వాడింపుచుందువు
తోలుబొమ్మలగతిఁ ♦ దోయజాక్ష
కనుకట్టు గట్టెదు ♦ గారడీఁడును బోలె
మిథ్యాప్రపంచమ ♦ మేయు చరిత
జక్కులవాడవై ♦ జనుల వివేకంబు
బాపుచుండెదవు దై ♦ వతలలామ

సేవకుల్ వేతువు ♦ బృందారకుల్ వేడ
బహువిధంబుల నీవు ♦ భవ్యతేజ
తే. గీ. మోహమూనెద నాకరిపై ♦ మోహమంద
జేతు వింకొకరిని నిట్లు ♦ జెలగుచుండు
నీ మహామహిమం దెలియ ♦ నీరజాస
నాదులకునైన శక్యమా ♦ హరి ముకుంద.

దేవా! నీయభీష్టమధర్మమైనదని చెప్ప సాహసించినందులకు నన్ను మన్నింపుము. నేను పరమసాధ్విని. పతిపదాంబుజ సేవయే సతికి భూషణమని యెఱింగినదానను. ఒకరిని సంతోషింపఁజేయుటకుఁగాని లేక స్వార్థము నపేక్షించిగాని నేను సాధ్వినైయుండు దానను గాను. పతిసేవ సతికి దైవచింతనకంటె నెక్కుడు మహిమ గలదని నేను గుర్తెఱింగితిని. ఇట్టిచో నేనధర్మకార్యమాచరించితినేని నాయాత్మ తిరుగ విముక్తి బొందుట కసాధ్యమగునంతటి ఘోరనరకమునఁబడ గలదు. నా సాధ్వీత్వముచే నిదివఱ కార్జించిన యశము మన్ను గలియును. సతికి బతివ్రతాత్వమే సర్వసంపదలనొసంగును. అదియే సర్వాభీష్టఫలప్రదము. అదియే సకలాఘవిమోచనము అదియే సజ్జనస్తవనీయము. అదియే సంతోషకారణము! వేయేల? అదియే మోక్షసామ్రాజ్యసౌధారోహణమునకు సోపానము. కావున నామనంబట్టి యధర్మోద్యోగమునఁ బ్రవేశపెట్టి లోకులు నన్ను నీచముగ జూచునట్లు జేయకుము. భగవంతా! నీపాదకమలములకు నమస్కరించుచున్నాను. నాయందుఁ గృపాంతరంగుఁడవై నీబుద్ధిని మరల్చుకొని, బృంద మహాసాధ్వియను యశోడిండిమము జగమున మ్రోగఁజేయుము.

విష్ణు—(తనలో) ఆహా! అమృతోపమానములగు నీమెవాక్యములు నాకెంతయు మోదము గొలుపుచున్నవికదా. సంపూర్తిగ నీమె ఁగాని విడువరాదు. (ప్రకాశముగా) బృందా

నారాయణుండనగు నేను నిన్ను జేరియిట్లు వేడ, వలదని నిరాకరించుట నీకు ధర్మమా ?

మ. తరుణీ! యేమని వచింతు నీకిప్పుడు సం ♦ తాపంబునుంగూర్చి యా
స్మరుఁ డుగ్రుండయి వేడి తూపులడరిం ♦ పం దచ్ఛితాస్త్రాళిఁ జె
చ్చెరఁ బాధింపఁగ నిట్లు వచ్చితిని రా ♦ జీవాక్షి నిన్వేడఁగాఁ
గరుణన్ జూడుము నన్ను, నీకును యశః ♦ కల్యాణముల్ జేకురున్

బృంద—మాధవా! నాహృదయము నీకు విశదపరచితిని. ఇంకను నీయనవసర ప్రసంగముతో నేమిపని యున్నది. చతుర్దశభువన నాయకుండవగు నీకుఁ గూడ మదనావస్థయేనా మదనుండు నీ తనయుఁడే కదా?

విష్ణు—బృందా! మన్మధుఁడు తనయుండయిన నేమి వాడు తన వారిని బెరవారిని నొక్కరీతిగనే చూచుచు నీవిషయమున నాతఁడు నన్నుఁ దండ్రి నగుదునని యైన భావింపక బాధించు చున్నాడు. ఒక్క మదనుండే కాదు. నాకుటుంబమున నున్న వారందఱును నాకు విచారమును గూర్చువారే!

సీ. నా జ్యేష్ఠ పుత్రుండు ♦ నలు మొగంబుల వే
ల్పు శాశ్వత కార్యముల్ ♦ సలుపుచుండు.
రెండవ పట్టిమా ♦ రుండు స్త్రీ పురుషుల
మోహ సాగరమున ♦ ముంచుచుండు
నిందిరా దేవి నా ♦ యిల్లాలు నిరతంబు
జంచల వృత్తిఁ జ ♦ రించుచుండు
భూమిదేవి ద్వితీయ ♦ పూబోడి యెప్పుడు
నిలచినచోటనే ♦ నిలిచియుండు

తే. గీ. వసతి రత్నాకరంబు, మేల్ ♦ పాన్పుపాము
వాహనము పన్నగవిరోధి ♦ భళిర నాదు
చిత్రసంసార కష్ట ముఁ ♦ జెప్పవశమె
తెలియకున్నదె నాకథ ♦ కలికిమిన్న

బృంద — దేవా! ప్రస్తుత విషయమును గూర్చిన సంగతి కాదుగాని, చెప్పుచుంటిని.

సీ. అవని దేవివయి నీకు ♦ నఖిల భారకుడన్న
విమలయశంబును ♦ గొలువగలిగె
అల రమాదేవి నీ ♦ యాలివై భక్తమం
దారుడ నెడి బిరు ♦ దంబు గూర్చె
భారతీరమణుండు ♦ పట్టియై గొప్ప సం
సారి యనబడెడి ♦ పేరు దెచ్చె
పరమపావని దివ్య ♦ వాహిని పుత్త్రియై
కలుషవాహనుడన్న ♦ ఘనత గొలిచె
తే. గీ. నిజము దలపోసి చూడంగ ♦ నీకు నీదు
పరిజనము దెచ్చు ఖ్యాతియే ♦ ధరణి నిండె
నీవు దామోదరుండవు ♦ నిశ్చయముగ
తెలియు దా నీదు చరితంబు ♦ జలరుహాక్ష

పంకజనాభ మహామహులకైనను దుర్లభంబగు నీ దివ్యమంగళ విగ్రహ సందర్శనము నాపురాకృత భాగ్యంబున లభించినది. నేను విగతకల్మష నైతిని నీవు నాచిత్తమారయుటకో లేక యుద్దేశ పూర్వకముగనో తెలిపిన నీయభీష్టమును మనంబునుండి బారదోలి, దాసురాల నగు నాగృహంబునకు నే డతిథివిగమ్ము నాశక్తి కొలది బూజించి కృతార్థురాలనగుదును.

విష్ణు — (తనలో) ఈరమణీమణి యెన్ని వాక్యములయిన బలుకుచున్నది. గాని నాయభీష్టమునకు మాత్రము సమ్మతింపకున్నది. ఈమె హృదయము నిష్కళంకమైనది. ఈమెకు నాయందున్న భక్తి వర్ణనాతీతము (ప్రకాశముగా) తరుణీ నేనడిగిన దొకటియు నీవు చెప్పునదొకటియుగ నున్నది. నాకేమి సరియైన ప్రత్యుత్తరమిచ్చెదవు. కాలహరణమునకు నాచిత్తమొకింతయు దాళదు.

మ. సరసీజాక్షిరో నాకు నీ విపుడు పూ ♦ జల్ సేతు వన్నందుకే
బరమామోదముగల్గె; గాని వినుమా ♦ భావోద్భవుం డేయు తీ
కర బాణంబులకోర్వలేక నినుఁగాం ♦ క్షించెరి యాచించు శ్రీ
హరిసిన్ నన్ను నలంతిగాఁ దలఁచి యి ♦ ట్లాడంగ నీకర్హమే.

బృందా! నీవు నన్నుఁ గరుణింపవేని విరహాగ్నిం బడి మ్రగ్గుట నిశ్చయము. నేనిట్లయితినేని, సర్వజగత్క్షోభము గూడ తటస్థించును. ఇందులకుఁ గారణము నీవే యగుదువు. కావున నన్నుఁ గటాక్షించి కృతార్థురాల వగుము. నాకుఁ బ్రీతి సేయుట సర్వజగంబులకును బ్రీతి సేయుట యగును.

బృంద — ముకుందా! నీవెంత చెప్పినను నాచిత్త మధర్మోద్యోగమున బ్రవేశింపదు. భువనశాసకుఁడ వయిన నీవిట్టి దుష్కార్యము సేయఁ దలంచుట యధర్మమగును.

సీ. అఖిల జగంబుల ♦ నజునిచే సృష్టింప,
నానరించు మహిమ యే ♦ యూనఁ జేర
భూరి చతుర్దశ ♦ భువన శాసనమహా,
దక్షత యేమూల ♦ దాగియుండె
అక్రాంత పరమ భ ♦ క్తౌఘసంరక్షణ,
బిరుద మేమహనీయ ♦ దరికిఁ జేరె
అమల భక్తముని గ ♦ ణామర పూజితో
దార ప్రభావ మెం ♦ దడఁగియుండె
తే. గీ. ఆదినారాయణాఖ్య యెం ♦ దలరియుండె
విశ్వ సన్నుత గుణమెట ♦ వెలుగుచుండె
నీని నెల్ల మఱచి యవి ♦ వేకి కరణి
సాధ్వినగు నన్ను గోరుదే ♦ జలజనాథ!

ముకుందా! మహోన్నతపదవి నధిష్ఠించి యుండినవాఁడ వగుటం జేసి నిన్ను జగములెల్ల భగవంతునిగాఁ గొల్చుచున్నవి. నేనును నీయందు నిర్మలమైన భక్తిఁ బూని వర్తించుచున్నదానసే ఇట్టి

యధర్మ కార్యమునందు నీవు ప్రవేశించితివేని, నీమహోన్నత పదమునకు భంగము గలుగును. భర్తరక్షణకార్యము మఱచి, యిట్టి యధర్మప్రవర్తనోద్యోగమునఁ బ్రవేశింపఁ దలంచిన నీతో నీవిషయమగు ప్రశంసనేయఁ జాలను గావున నేను గృహంబున కరిగెదను. దేవా! నేనిట్లు బలికితినని యాగ్రహింపకుము. నీదివ్యనామస్మరణ మాత్రము నాచిత్త మెప్పుడును నెడబాయదు. (పోఁబోవును)

విష్ణు—(తనలో) ఆహా! ఈమనిశ్చల హృదయ మెంతయుమతి కర్కశ మైయున్నది. (ప్రకాశముగా) బృందా బృందా! నీవునన్ను మోహ సాగరమునముంచి యరిగెదవా?

చ. అరుగగ నెంచెదే జలరు ♦ హాక్షిరో సన్నిటు ఘోరమోహసా
గరమున ముంచివేసి, త్రిజ ♦ గంబుల గొజ్జగునేను నిన్నునీ
శరణని వేడుచుండఁ గనఁ ♦ గా మదినెంచక యింతగా, నిరా
దరణవహింతువే! భగవ ♦ దార్చన యిట్టిదె? భక్తురాలికిన్

శుండరవనా! నేను నిర్గుణుండనయ్యు, గుణము గలిగిన వాడనై ప్రకాశించుచుందును. నిర్గ్రహమున నుండినను సమస్త జగముల మోహింపఁ జేయుచుందును. రమణీ! నీచే నిరాకరింపఁబడి నేనెట్లు మరలిపోవుదును! శ్రీహరి నగు నేను నీవిషయమున మనోరథసిద్ధి నందకపోయినచో నాప్రభావమే ముందును?

బృంద—ఏమీ మాధవా? భగవంతుడవగు నీవు నీమహిమ పరదారల గూడు నిమిత్తమే వినియోగపఱుపఁ దలంచితివా? అక్కటా ఎంతసాహసము! నీహృదయము జగంబెఱుంగలేక పోయెనుగదా!

సీ॥ తమకంబె నిన్నియు ♦ త్రైముఁడని కాదెసు
రలు దైవముగ నిన్ను ♦ గలిగినారు
సర్వేశుఁడని కాదె ♦ సకల భక్తసమితి
భూరి భక్తిఁ నిన్ను ♦ బొగడినారు

ఘనతైన పదవిని • గని కాదె రావణ
శ్రేష్ఠులు నిఁక బెద్ద • జేసినారు
అన్యాయుండని కాదె • యఖిల నవన కార్య
ములయందు భోక్తగా • నిలిపినారు

తే. గీ. ఏనిచే గాదె త్రిభువన • విభుఁడ నగు
దుర్లభపదంబు చేతికి • దొరికె నీకు
గాన నిట్లు పుణ్యాత్మ గాంచ • గౌరవంబు
నిట్టి దుష్కార్యముల పొంత • జేరఁజేసి
నిజపదచ్యుతిఁ బొందెదు • నీరజాక్ష

ఈ విధమున భాషించు నీయెదుట నేనింక నిలువనోప

(నిష్క్రమించును)

విష్ణు—బృందా! బృందా! అరుగుచుంటివా భగవంతుఁడనగు నా యెడల నింత నిరాదరణయా (తనలో) ఈమె సౌశీల్య పాతివ్రత్యము లద్వితీయములై యున్నవి నెన్నఁడిగా నీవిషయమై యోచింప నెరఁగాక (నిష్క్రమించును.)

ఇది ద్వితీయాంకము.

సతీతులసి

తృతీయాంకము

రంగము:—[గాలవాశ్రమము ముందు జలంధరుడు—ప్రవేశము.]

జలం.—(కలలో) గాలవుని సతియగు చారుమతి సౌందర్యవంతులం దెన్నికఁగన్న కాంతయని వినియుంటినేగాని, యెన్నడును వీక్షించి యుండలేదు ఇప్పుడు నే నెట్లయిన యీ ముని యాశ్రమంబును బ్రవేశించి యాకాంత నరయవలయును. నా యుద్యమమున కనుకూలముగ గాలవు డాశ్రమమున లేక యున్నచో నాభాగ్యము పండినట్లే. (ఎదుటఁజూచి) ఎవ్వరో సుదతీమణి యిట్లువచ్చుచున్నది. ఎవ్వరై యుండును చారుమతియే యై యుండును. (పరికించి) నా యనుచరులు చెప్పిన మాటలబట్టి జూడగా నీమెయే చారుమతిఁ యగునని తోఁచుచున్నది.

(తెరలో)

అమ్మా చారుమతీ భగవదారాధనకుఁ బుష్పముల దెచ్చుటకు నీవుకూడ వచ్చెదవా? (ఇంచుక యూరకుండి) ఏమను చున్నావు నాథు డాశ్రమమున లేడు గావున నీవు పోయిరమ్మ నియా? సరే నేను పోయివచ్చెదను.

రాజు—(వినయముతో) ఆమెయే చారుమతి. ఆమె వాక్యములఁ బట్టి చూడఁగా గాలవు డాశ్రమమున లేడని తోఁచుచున్నది. నాయుద్యమమునకీ సమయ మెంతయును దగియున్నది. భూపాలుఁడనగు నే నాశ్రమమునఁ బ్రవేశించుట కేవిధమయిన యభ్యంతరమును నుండదు కదా! (పరికించి) ఈమె సౌందర్య మద్వితీయమైయున్నది మునిపత్నుల కిట్టి సౌందర్య ముండునాయని సంశయించితిని గాని యీమెను జూడఁగానే సందేహము వాసినది.

శా. ఔరా కన్నులతీరు, చక్కఁదనమా ♦ హా! మోముచంద్రంబు న
ద్దాఁకే నీలములన్ హసించు కురులో ♦ హా! గా, మిటారంబు, మ
జ్ఝారే చన్గవయద్దిరా తను విలా ♦ సస్ఫూర్తివహ్వారె యీ
నారీరత్నముబోలు సుందరినిఁ గా ♦ నన్ జాల లోకంబులన్

తే. గీ. కొమ్మ గాదది మాఁద్రుల ♦ కొమ్మగాని
కలికిగాదది మదనుచే ♦ చిలుకగాని
కాంత గాదది రతినాల ♦ బంతిగాని
భామ గాదది సౌందర్య ♦ సీమగాని

ఈ తరుణీ శిరోమణి వాలుచూపుల, జూచెనేని. మదనుండే తన విలునమ్ములు నేలఁబడవైచి యీమెకు దాసుఁడు గాకయుండునా ఈతలోకరిని వీక్షించినంతనే. యీ యనంగుఁడు తన పుష్ప శరంబుల నాపై బఱపసాగినాఁడు కానిమ్ము నే నీ యజ్ఞాత్మం జేరి మదీయ మనోరథంబెఱిఁగించి కృతార్థుఁడనై యీ కాముని గర్వమడంచెదఁ గాక (కొంచెము నడచిచూచి) అదిగో ఆమె బిందె గైకొని జలార్థమై కాబోలు నదికరుగఁ దలంచుచున్నది భళిరా ఈమె సౌందర్య మిప్పుడు సంపూర్తిగ గానిపించుచున్నది

ఉ. కన్నులకబ్బుదీర సిత ♦ కంజదళంబుల మంజువైఖరిన్
గన్నుల జంద్రిసారము ము ♦ ఖంబున బింబప్రుడంబు వాతెఱన్
బన్నగరీతి కీల్జడను ♦ వల్లులసౌరు శరీరశోభలన్
గొన్నినగుత్తులన్వలకు ♦ గొన్నవిలాసముచేత చన్గవన్

దిన్నవి దివ్యచంపకము • తీరు కొ తేరగు నాసికంబు నం
దెన్నఁగరాని సొంపుఁగల • కింపుఁబరాంగములన్ వహించి రా
జన్నగధాళధళ్యమును • సన్న మొగ్గచు విస్ఫుగుచ్ఛ్రుతుల్
బన్నినపావడంతులుగు • బయ్యెద గుప్త్రవృత్తైకకప్పాలం
టన్నెరయించి మధ్యనిక • టంబునఁగాంచి థగించి ముంచిరా
కన్నెలకీవిమించ కర • కంకణముల్ వచరించి భద్రముల్
నెన్నఁడఁగింకిణీరవవి • నిర్మల శైలినతిక్రమించి, చం
చన్నితరానలోకన ర • సభ్రముచే వారిణిన్వసించి. య
య్యన్నులమిన్న బిందెగొను • యూనదికేగెడు నీరు దేరఁగన్.

(పరీక్షించి) లేదు. లేదు మరల నేకారణముచేతనో బిందెనక్కడ బెట్టి యామె యిటువచ్చుచున్నది నేను నెమ్మదిగా నీమె కంట-బడదఁగాక (ఇంచుక ముందునకుఁ బోవును)

(చారుమతి - ప్రవేశించును.)

చారు—(తనలో) పుష్పములకొఱ కరిగినమైత్రేయి యింకనురాలే దేమికారణమో

(జలంధరుఁడు - చారుమతి చూచునట్లు ముందుకువచ్చును)

చారు—(జలంధరునిఁజూచి యించుక వెనుకకేగి తనలో) ఓహో ఈతఁడు జలంధరుఁడు ఇప్పుడీతఁడీయ్యెడ కరుదెంచుట కేమి కారణమోకదా?

జలం—(చారుమతిని సమీపించగా నామె వెనుక కేగుటఁజూచి) తాపసపత్ని నన్నుఁజూచినీవు భయము నొందవేల నేను పెరవాడను గాను. జలంధరుఁడ. మునీంద్రుఁడాశ్రమముననున్నవాఁడే?

చారు—(తనలో) మునిపత్నినగు నేనీతనితో మాటలాడి నందువలన నేమిదోషము సంభవించును (ప్రకాశముగా) న్నపాలా వారాశ్రి

మమున లేరు. సమిత్కుశఫలాహరణార్థమై యరిగినారు. ఇప్పుడే యరుదెంచి భూపాలుండవగు నిన్నుఁదగిన విధంబున గౌరవింతురు. అంతవఱకును నాశ్రమమున విశ్రమించి యుండుము.

జల—(తనలో) ఆహా! ఈయువతిమణి మృదుమధుర భాషణములు నా కెంతయు సంతసము గొలుపుచున్నవి. నేను నెమ్మదిగా నాయభిప్రాయ మెఱింగించితి నేని, యీమె తప్పక సమ్మతించునని యే తోచుచున్నది. (ప్రకాశముగా) యోషామణీ! నీయాదరణంబునకు నేనెంతయు సంతసించితిని. కాని యొక విషయమున మాత్రము నిన్నుఁ జూచిన నాకు మిగుల విచారము గలుగుచున్నది.

చారు—రాజేంద్రా! నీవు నన్నుఁ జూచి విచారింపవలదు ఒక వేళ మేము తాపసులముగదా నిన్నుఁ బూజింపలేమని నీవనుమాన మొందఁ బనిలేదు తపోగరిష్ఠుఁడగు మన్నాథుఁ డేతెంచి, భవత్పరివారంబునకును, నీకును గూడ విందు లిడఁగలఁడు.

జలం—

ఉ. విందులొసంగనేల, యర ▸ విందదళేక్షణ నాకు మీర లా
నందము మీఱ నిప్పుడు మ ▸ నంబున సంశయమెల్ల విడిచే
నిం దరుదెంచు కారణము ▸ నింపుగఁ జెప్పెదనీకు, దాని, నీ
వుందగ నాలకించి కృప ▸ బ్రోచెదవో మఱిబ్రోవకుందువో.

మ. సురనారీమణులన్ భుజంగసతులన్ ♦ క్షోణీశశుద్ధాంత సుం
దరులన్ గారుడవంశకన్యకల, గం ♦ ధర్వాంగన శ్రేష్ఠలన్
జర మోదంబున గంటిగాని, విను మీ ♦ క్షింపంగ లేదెందు, నీ
సరియా కాంతను, నిశ్చయం బిదినుమా ♦ శీతాంశు బింబాననా.

చారు—(తనలో) ఈతఁడవసరములేని ప్రసంగములోనికి దిగుచున్నాఁడు. ఈతని గుణములను గూర్చి మున్నొకసారి నేను విని యున్నాను. అయినను భూపాలుఁడుగదా! ఆశ్రమమునకు వచ్చినప్పుడు గౌరవించకపోవుట యుక్తముగాదని భావించితిని.

జలం——రమణీశిరోమణీ! త్రిజగంబులను సమ్మోహసాగరంబున ముంచ జాలిన సౌందర్యము గల నీవొక బక్కగు దాపసిని గైకొని కష్టము లనుభవించు చుంటివి కదా! నీ సౌందర్యమును గూర్చి వాచాటుల వలన నింతకు మున్ననేకసారులు వినియుండి, యెవడేని నిన్నొం టిగఁ జూచి సంభాషించు భాగ్యములు గలుగ కుండునా యని వేచి యుంటిని. అయ్యది నేటికి లభించినది. ఆలస్యము చేసినచో మోస మగును గావున నొక్క మాటలోఁ జెప్పెదను.

మ. వనజాక్షీ నిను జూడగానె వినుమా ♦ పంతంబునుం బూని చం
డనిశాతాస్త్ర పరంపరల్ తనువు నిం ♦ డన్ జాలఁ గీలించి నె
ట్టన హంసాది ఖగార్భటుల్ జొనిపి వే ♦ డ్కన్ మన్మథుం డుండె, నీ
వనుమానింపక నన్ను నేలుకొని భా ♦ గ్యశ్రీలతోఁ మాగుమా.

రమ్మా నీభర్త రాకమును పే నాపురంబునకుఁ బోవుదము.

చారు——(తనలో) అక్కటా! యీనృపాలునకు నన్నుఁ జూడగనే యెట్టి దుర్బుద్ధి పుట్టినది. ఇప్పుడు నేనేమి చేయుదును? మునికన్యకలు గాని, నాథుడుగాని యాశ్రమమున లేరు. కానిమ్ము నేనితనికి సామవాక్యములఁ బలికి హృదయమును నా దురుద్యోగమునుండి మరలించెదఁగాక! ఈలోపుగా తాపసకన్యకలు గాని నాథుడుగాని రాక యుండునా? (ప్రకాశముగా) రాజేంద్రా! నీవు నృపాలుండ వనుటచే గౌరవించక పోవుట యుక్తముగాదని తలంచి సంభాషించి నందుకు మాకుఁ గలుగు ఫలమిదియా?

ఉ. పాలన శీలముం విమల ♦ భావము గన్పడ భూతలంబునుం
బాలనసేయు భూపతుల ♦ భంగు లెఱింగియు నిట్టిరీతి దు
శ్శీలుఁడవై పరాంగనలఁ ♦ జేరగ నెంతువె, ధర్మమాని, లో
కాళి హసింపవే నిను ధ ♦ రాధిప! బుద్ధి మరల్పుమా వెనన్.

జలం——అన్నులమిన్నా! ప్రపంచమున నేనొకనిని లక్ష్యపెట్టువాడను గాను. నాచిత్తము నీయందుఁ జిక్కినది. నాయభీష్టము నీకెఱింగిం

చితినేని నీవు తప్పక యంగీకరింతువని తలంచివచ్చితిని. (ఎదుటం జూపుచు)

తే॥ గీ॥ అదిగో పరివార మున్నది ♦ యచట; రథము
నదిగో యెక్కుమూ యిక సంశ ♦ యంబు విడిచి
మత్పురంబును జేర్తు; నా ♦ మగువ వగుచు
సౌఖ్యములఁ బొందెదవుగాక ♦ జలజనయన.

చారు— (తనలో) ఆశ్రమమున నానాథుఁడు లేని సంగతి నెఱింగియే యీతఁడు నాయెడల ద్రోహబుద్ధిఁ బూనివచ్చినాఁడు. హా! పరమేశ్వరా! నన్నీ దురాత్ముని బారినుండి రక్షింపుము. (ఇంచుక యూరకుండి) దుష్టచిత్తుఁడగు నీతఁడు నే నేమి చెప్పినను వినఁడు. వీనితోఁ గొంతవఱకుఁ గాలయాపనము సేయుచునుంటినేని యింతలో నా చెలికత్తెగాని నాథుఁడుగాని వచ్చును. (ప్రకాశముగా) జలంధరా! నీ వీశ్వరుని నయనంబుల నుండి వెలువడిన కోపజ్వాల వలన జనించితివి - నీకుఁ దెలియని పరమధర్మము లెందును లేవు.

మ. చతురంభోధి పరీతభూవలయ రా ♦ జన్యాన్వయోత్తంస సం
తతి సేవింపఁగఁ జక్రవర్తివయి ప ♦ న్నగ్రానకీర్త్యాకృతీ
కృతగాత్రిన్ మునిపత్నినీగతి ధృతి ♦ శ్రీహీన చిత్తుండవై
సతిగాఁ గమ్మని కోరుచుంటి వకటా ♦ శ్లాఘింతురే నిన్ జనుల్.

మ. క్షితిలో లేరె సతీమణుల్ నవవయ ♦ శ్శ్రీరూపలావణ్య జృం
భిత లో భూవర, నీకుఁ గోరఁగఁ దలం ♦ పేయున్న; నీవట్టిచో
వ్రతనై నారలు గట్టి తాపసకుటీ ♦ రక్షోణి యుండిట్లు సం
తతమున్ భర్తను గొల్చుచున్ దనరుచున్ ♦ గామించుటల్ ధర్మమే

జలం— రమణీ! కాముకులకు యుక్తాయుక్త విచారణముండదు. (ఇంచుక యూరకుండి) ఇంక నేను కాలహరణమునకు దాళఁజాలను (సమీపించు చున్నాఁడు)

చారు—(తనలో) ఈతఁడంతకంతకు మీఁదకు వచ్చు చున్నాఁడు. ఇచ్చట ఏనిదుష్కృత్యమును వారించు వారెవ్వరును లేరు. (ప్రకాశముగా) భూపాలా! ఇది నీకు ధర్మముగాదు. నేను తాపసపత్నిని. సాధ్విని. పరాంగనారతము పాపమని యెఱింగియు నట్టి దురుద్యోగమునఁ బ్రవేశించుట నీకీర్తినిఁ బ్రాణములకుఁగూడ హానిసంభవించును. నామాటవిని నన్ను నీసోదరిగ భావించి వచ్చిన దారినిఁ బొమ్ము. ఇట్టి దుర్వృత్తిం బ్రవేశించి, సాధ్వీమణుల నోటినుండి వెలువడు శాపాతుర మహాగ్ని జ్వాలల కాహుతుఁడవు గాకుము.

జలం—తరుణీ ! నన్నీరీతి భయపెట్టఁ జూడకుము కామించి వచ్చిన నన్ను నీయంతట నీవాదరింతువేమోయని యింతవఱకును గాల హరణమున నోర్చితిని. ఇఁక నేనోర్వఁజాల నేనేనిన్ను బలవంతముగ రథముపైఁ బెట్టుకొని కొనిపోయెద (పట్టుకొనఁ బోవును)

చారు— (కోపముతో) ఔరా ! ఏమి ! నీసాహసము తాపసపత్నినగు నన్ను బలవంతమునఁ గొనిపోయెదవా! నీకు వినాశకాలము సమీపించినది (నాథుని నుద్దేశించి) హా ! నాథా! దుశ్శీలుఁడగు జలంధరుఁడు బలవంతమున నన్నుఁగొనిపోవ దలంచుచున్నాఁడు. సత్వరముగవచ్చి నన్నురక్షింపుము హా ! మైత్రేయా ! ఈసమయమున నీవైననున్నచో నీ దురాత్ముఁడిచ్చటకు రాకయుండునుగదా?

[తెరలో]

ఎవ్వఁడాదురాత్ముఁడు ! ఇదిగో వచ్చుచున్నాను

జలం— (ఎదుటఁజూచి) అక్కటా! కార్యమునకు భంగమైనది. అదిగో గాలవుఁడే వచ్చుచున్నాఁడు. ఇంక నేనిచ్చట నిలచియుండరాదు. మఱియొక సమయమున నీమెనెట్లయినఁ గొనిపోయెదగాక.

(తొందరగఁ బోవును)

చారు—(తనలో) అబ్బా ! గండము గడచినది. ఈ నీచాత్ముఁడు నాథుఁడు వచ్చుచుండుటఁ జూచి యీ ప్రదేశము విడిచినాఁడు. లేనిచో నాకెట్టిహాని సంభవించి యుండునోకదా !

గాలవుఁడు—(ప్రవేశించి) ఎవ్వఁడా దురాత్ముఁడు !

చారు—నాథా ! వచ్చితివా ! ఈసమయమున నీవు రానియెడల నేనెట్టి యాపదను బొందియుందునో కదా !

గాల—అదియేమి ?

చారు—జలంధరుఁడు...

గాల—ఆదురాత్ముఁడు నేఁడు మన యాశ్రమమునకు వచ్చినాఁడేమి పరనారీ హరణమానసుండగు వాఁడు నీకెట్టి హానియుఁ జేసియుండ లేదుకదా !

చారు—నీరాక యా హానిని దప్పించినది. అతఁడాశ్రమమునకు వచ్చి యనినమాట లన్నియు సావకాశముగఁ జెప్పెదను

గాల—వానికి వినాశకాలము సమీపించినది. రమ్ము.

(నిష్క్రమింతురు.)

రంగము?—(2)?-(జలంధరుని మందిరము:-ప్రవేశము జలంధరుఁడు)

జలం—(తనలో)

మ. అకటా! యేమియొనర్చువాఁడ నిపుడ ♦ యయ్యబ్జాతపత్రాక్షి చే
తికిఁ జేకూరియుఁ దప్పిపోవుటను రా ♦ జీవాక్షు పుత్రుండు, మా
మక ధైర్యం బెడలింపసాగెను నిరం ♦ బన్మాక్షి నెబ్బంగిఁ జే
తికి లభ్యంబగు నట్లుజేసి మదనో ♦ ద్రేకంబు వారించెదన్ ?

ఆనాఁడు గాలవుఁ డాసమయమునకు రాకయున్నచోఁ జారుమతిని నా గృహమునకుఁ జేర్చియే యుందును. (ఇంచుక యూరకుండి) మించిన దాని కిప్పుడు యోచించినందువలనఁ బ్రయోజన మేమియున్నది ? ఎట్లయినను సమయము వేచియుండి, చారుమతిని బంధించుకొని రమ్మని భటుల కాజ్ఞాపించితినిగదా !

[బృందా - ప్రవేశించును].

బృంద—(జలంధరుని సమీపించి) ప్రాణేశ్వరా ! నేడింత దీర్ఘాలోచన తత్పరుఁడవై యుంటివేమి ? కారణ మెఱుఁగ దగునా ?

జలం—ప్రజావిషయమునందును జోక్యము గలిగించుకొనవలదని యెన్ని సారులు చెప్పినను నీవేల వినవు ?

బృంద—నాథా ! ఆగ్రహింపవలదు రాజకార్య వ్యవహారములైనచో నే నా తెరువునకు పోను. కాని, నీచిత్త మితరాలోచన యందు మగ్నమై యున్నదని తెలియుచున్నది.

జలం—మనస్సులోపల యూహాకాండఁ గనిపెట్టఁ దగినంత సమర్థురాలవు.

బృంద—నీచింత పరనారీహరణంబును గూర్చి కాకున్నచో నాకు బెంగియుండదు.

జలం—అదియైన మాత్రము నీకేలబెంగ ?

బృంద—పరనారీహరణము పాపమునకు మూలమని,

జలం—నీకు దెలిసిన మాత్రము ధర్మములు నాకుఁ దెలియవా ?

బృంద—ఆర్యపుత్రా ! నేనట్లుఁ జెప్పుటకు సాహసింపగలనా ? సర్వ మెఱింగియుండియు నేనే కారణముచేతనో నాకుఁ జింతఁ గూర్చుచుంటివి.

జలం—నేనేమి నీకుఁ జింతఁ గూర్చితిని !

బృంద—

సీ. మనసార నీపాద ♦ ఘనసేవఁ గావించు,
నెన్నఁడైనను నాకు ♦ నిచ్చినావె
ముదమార నెప్పుడైన ♦ మృదుమధురవచో
సరణి నాకును జూపఁ ♦ జాలినావె

నీవె దైవంబుగా ♦ నెంచియుండిన నాకు
బ్రేమ యొక్కింత, చూ ♦ పించినావె
యగ్నిసాక్షిగ గొన్న ♦ యతివ యాచును నన్ను
గానంత కరుణతో ♦ గాంచినావె

తే. గీ. యకట! నీకు సరాంగినై ♦ యలరునాకు
తాపమునుగూర్ప నీకు ♦ ధర్మమగునె
నీకు దెలియని ధర్మంబు ♦ లోకమందు
గలదె నీకు నేవచియింప ♦ గలనె నాథ.

జలం—ఇష్టములేని వివాహము సౌఖ్యమున కాకరము గాదని నేను మొలుతనే తలంచితిని.

తే. గీ. అలస్వయంవర సమయంబు ♦ నందు నతివ
నాగళంబున హారము ♦ వైచబోయి
క్రిందబడ వేసినప్పుడే ♦ కంకగదన
భూరివైరాగ్య మొందితి ♦ బూర్ణముగను.

బృంద—నావలన గలిగిన యానేరమునకా నీవిట్లు నన్ను నిరాదరించుట!

జలం—రమణీ! అప్పుడు నేను వివాహ మక్కఱలేనిదనియే పలికితిని కాని, యానారదుడు నన్ను బలవంత పఱచుటచేత నిన్ను మెడకు గట్టుకొంటిని.

తే. గీ. గంగిరెద్దుకు మెడలోన ♦ గంతయట్లు
గట్టుకొంటిని నిను నేను ♦ కాంతనున్న
యిప్పుడేమి చింతించిన ♦ నేమి ఫలము
ననుభవింపంగ వలయును ♦ నజనివాళ్ళు.

బృంద—ప్రాణేశ్వరా! నామూలమున నీకు గలిగిన విచారమేమి? యున్నది పరదారాగమనంబు వలదనియు తాపసుల బాధించుట తగదనియు జెప్పుటయేకదా నావలన దోషము! నీశ్రేయమును నేనుగాక మరెవ్వరు గోరుదురు?

సీ. పరసతీ మణులపై ♦ భ్రాంతిని వీడుమా
యంచు వచించ నా ♦ లించినావె
మునిపుంగవుల శ్రేష్ఠ ♦ బోవలదంచును.
జెప్పుమాటను జెవిఁ ♦ జేర్చినావె
అమర సంతతిఁగాంచి ♦ హాసియింప దగదంచు,
నెంతచెప్పిన గుర్తు ♦ నెఱిఁగినావె
ధర్మమే జయమను ♦ తాత్పర్యమును బూను,
మని చెప్పు నానుడి ♦ నరసినావె

తే. గీ. యిట్టివన్నియు వచియించి ♦ యొసఁగుకతన
నీకునాపై సహాయ జ ♦ నించెఁగాదె
గాకయుండిన నాయందు ♦ గలిగినట్టి
దోషమేమి నీకును దోచ ♦ దో నికేళ

మనోహరా! ఎంత భాగ్యముండిననేమి ఎట్టిభోగములుండిననేమి ఘోర విపదాంబుధిఁ దరించుటకు నావయు సంతాపదావాగ్ని ఘనవృష్టియు, బాపారణ్యమునకు నాలవిత్రింబును, మోక్ష సంధానకర్త్రియునగు పతిసేవకు దూరమైన సతి బ్రతుకేల?

(తెరలో)

ఈదురాత్ముల బారినుండి నన్నురక్షించు పుణ్యాత్ములులేరా?

బృంద—(ఆలించి) స్త్రీయార్తరవము వలెనున్నదే.

చారు—(జలంధరుని నుద్దేశించి) హా! నరపాలా! ఎంతదుష్కార్యము జేయించితివి ఇట్టిదుష్కార్యమునందు వర్తించుచున్న నినుఁగాలుడింకను గొనిపోవక యుండెనేమి? పతివ్రతా శిరోమణుల నీవిధంబున జేయుటకేనా నీవుజన్మించినది.

బృంద—(తనలో) పాపము ఈమె యెవరో సాధ్వి. నాథుని దురంత కృత్యములకు మేరలేకుండెనుగదా! (ప్రకాశముగా) ప్రాణేశ్వరా ఈమెయెవరు?

జలం—ఎవరా! అన్ని విషయములు నీకే కావలయును. గాలవుని భార్య

బృంద—అక్కటా! ఎంతఘోరము ఎంతఘోరము! తాపసి పత్ని యగు నీమె యెడల నిట్టి కృత్యము సేయ సాహసించుట ధర్మమా?

చారు—(బృందను జూచి) అమ్మా! బృందా! నీవును నాడదానవుగదా నీభర్త మొన్న మాయాశ్రమమునకువచ్చి నన్నేనో మాటలాడి తుదకీరోజున నిట్లు జేయించినాడు. ఈతఁ డెప్పుడో సాధ్వీమణుల శాపముచేతనే యంతమందును.

బృంద—(జలంధరునిఁ జూచి)

చ. పరసతులెల్ల దల్లులని ♦ భావములోఁ దలపోతమాని, యా
పరమపతివ్రతామణి, న ♦ పారగుణాకర నిట్టి భంగినిన్
బరిభవమున్ బొనర్చుటది ♦ భావ్యమె, శ్రేయమె, చాలునింక, నీ
తరుణిని దల్లిగాఁగనుచుఁ ♦ దాపసి సన్నిధిఁ జేర్చగాదగున్.

ఇట్టి కార్యములే, గౌరవనాశనమునకు, బ్రాహ్మణహానికిని గారణములగును.

చారు—(బృందను జూచి) తల్లీ! అట్లుజెప్పి నన్ను రక్షింపుము.

జలం—(బృందను జూచి)

మ॥ అలినీలాలక యిట్టి కార్యముల చా ♦ యన్ జేరి యిబ్భంగినన్
బలుకం జెల్లునె నీకు, నిర్భయత; నీ ♦ పద్మాక్షిపై నాకు న
త్యలమోహం బొదవంగ దెచ్చితిని, నె ♦ వ్వాడైన వారింపఁగా
దలఁపున్ బూని చరించునే, మదిని వం ♦ తంగుందనీ కేటికిన్.

బృంద—నాధా! ఆగ్రహింపకుము. సాధ్వీమణుల నీవిధంబు సేయుట తగదని చెప్పుటకు సాహసించుచుంటిని. నాకు, నీపదాంబుజసేవ యొసంగలేవని యైనను చింతింపనుగాని, యిట్టియకార్యము నాయెదుట జరుగుచుండ నేను సహింపఁగలనా? తుదకీకార్యములు బలవంతముగ నాప్రాణముదీయును. ప్రాణేశ్వరా! ఏమో పలికితి నని తలంపక, యీమెను విడిచిపుచ్చుఁడు. (చారుమతిని సమీపించి)

తల్లీ! నీవు చింతింపకుము. నా నాధుఁ డొనర్చిన యపరాధమును సైపుము. నిన్ను మీయాశ్రమమునకు సుఖముగాఁ జేర్పించెదను. రమ్మి. (చారుమతిఁ దీసుకొని లోనికిఁ బోవును)

జలం—(తనలో) గాలవుఁడు వచ్చుటచే నీచారుమతి యిప్పుడు దప్పించుకొనినది. ఇప్పుడు బృందయడ్డుపడినది. ఈభటు లామెయు బృందయె యగు నట్లు దెచ్చుటచే నిట్లయినది.

సేవ—(ప్రవేశించి) మహారాజా! నారదమునీంద్రుఁడు వచ్చియున్నాఁడు.

జలం—(తనలో) ఈసమయంబున నీతఁ డేల యరుదెంచెనో కదా! (ప్రకాశముగా) మునీంద్రునకు భంగ మేమున్నది? శీఘ్రముగా లోనికిఁ ప్రవేశ పెట్టుము.

సేవ—చిత్తము. (నిష్క్రమించి వెంటనే నారదునితోఁ బ్రవేశించును).

నార—(తనలో) ఈ జలంధరుని దుష్కృత్యము లంతకంతకు హెచ్చుచున్నవి. తక్కిన విషయము లెట్లున్నను, పరదారాగమనము అందులో మునిపత్నులను భంగ మొనరింప దలంచుట యెంతయు ఘోరముగ నున్నది. కానిమ్ము, ఈతని దుష్కృత్యమునకు నేను దోడై శంకరునితోఁ గయ్యము సంభవించునట్లు జేసెదను. దానం జేసి కలహాభోక్తనగు నాకు సంతోష మొదవుటయేగాక, త్వరలోన దుర్మార్గుఁ డణఁగుటకూడ సంభవించును.

జలం—(ఆసనమునుండి లేచి) మునీంద్రా! వందనములు. ఈపీఠంబు నలంకరింపుము.

నార—(ఆసీనుఁడై) జలంధరా! నీకుఁ గుశలమే కదా?

జలం—మునీంద్రా! నీ కటాక్షమునఁ గుశలముగనే యుంటిని. (ఇంచుక యూరకుండి) మహాత్మా! నీరాకచే నేను ధన్యుఁడనైతిని. ఇప్పుడు నెచ్చటికిఁ బోవుచు నిచ్చటి కరుదెంచితివో యానతిచ్చెదవా!

నార—నేనిప్పుడు కైలాసమునుండి వచ్చితిని.

జలం—కైలాసమున విశేషము లేమి ?

నార—నే నక్కడ కరిగిన సమయమునఁ బరమేశ్వరుండు లేఁడు. గంగా పార్వతులు లేకారణముననో కలహించుచుండిరి.

జలం—పరమేశ్వరునిజటాశిఖకాలనుండియు నా సవతుల కయ్యము వారించుటకే సరిపోవుచున్నది. ఇంతకును గలహకారణ మేమో నీకుఁ దెలిసెనా ?

నార—కలహకారణమే మోనాకును దెలియలేదుగాని పర్యవసానము మాత్రము దెలిసినది. గంగ పార్వతికి నీవొకనిచే బట్టుబడుదువుగాక యని శపించినది.

జలం—మునీంద్రా! తాను మహాసాధ్వనని యాపార్వతికి మిగులగర్వమున్నది.

నార—ఈసంగతి నీవుగూడ గ్రహించితివికదా! ఆమె కొకసారి గర్వభంగము కావలెను. (ఇంచుకయూరకుండి) జలంధరా !

తే॥గీ॥ అరయఁ బచ్చుకైపైన బ్ర ♦ హ్మాస్త్రమన్న
పగిది, మానవుల భార్యలఁ ♦ బల్మిబట్ట
వలచుచుంటేని సదియేటి ♦ దర్పగుణము
బలముగల్గిన నా "సతి" ♦ బట్టుకుయ్య

ఇట్టికార్యము నీవు చేయఁజాలితివేని నీయశము చతుర్దశభువనంబుల యందును నిండును.

జలం—తాపసోత్తమా! ఈసంగతి మంచిసమయముననే దెచ్చితివి. నేనిప్పుడు పార్వతినిఁబట్టితినేని యామెకుగర్వభంగమగుటయేగాక గంగ యిచ్చినశాపము గూడ నిజమగును.

నార—జలంధరా! మాటలవలనఁ బ్రయోజనము లేదు.

జలం—నారదా ! నేను కైలాసమునకుఁ బోవుచున్నాను.

ఉ॥ ఏనిద యోగి యాసతిని • నింపు దలిర్పఁగఁ బట్టితెత్తు; శ్రీ
జానియు భారతీపతియు • శంకరుఁడున్ మఱి దేవబృందమున్
బూని రణంబుఁ జేసినను • బూర్ణపరాక్రమశౌర్యవృత్తినిం
గానఁగఁ జేసి యోర్చెద జ • గంబునఁ బ్రాకఁగ మద్యశోలతల్

ఇప్పుడీమాటలతో నేమిపనియున్నది ? పార్వతినిఁ బట్టితెచ్చినప్పుడు నీవే చూచెదవుగాక !

నార—నీవు తలంచుకొన్నచో నెంతటిపనినైనఁ జేయఁగలవు. కాని శంకరుఁడు లేని సమయముఁ జూచి యాకార్యము చేయుము. ఈ విషయమై నేను ప్రేరేచితినని యెక్కడను జెప్పవలదు. ఈసంగతి యతిరహస్యముగా నుంచుము. నేను పోయివచ్చెదను.

జలం—మునీంద్రా ! వందనములు.

నార—(ఈవలకువచ్చి) ఈయుద్యమమున నీతఁడు ప్రవేశించెనేని రుద్రుని కోపానలజ్వాలలకు భస్మమగుట నిశ్చయము. అట్లుగాక, బృంద మంగళసూత్రమహిమంబున నీతఁడు బ్రదికెనేని యప్పుడింకొకమార్గము జూడవచ్చును. (నిష్క్రమించును)

బృంద—(ప్రవేశించి) నాథా! నారదుండు కాబోలిప్పుడు వచ్చినాడు.

జలం—అవును (ఇంచుకయూరకుండి) ఛాయమతినిఁ బంపివేసితివా !

బృంద—ఇరువురు సేవకులను, నొకచెలికత్తెను నామెకుఁ దోడిచ్చి, గాలవుని కుమారుఁ గోరుకొమ్మని చెప్పిపంపితిని. నాథా ! ఇంక నీ వెప్పుడును నిట్టి యకార్యము లాచరింపవలదని నాప్రార్థన.

జలం—నేనొనర్చుచుండు నిట్టి కార్యములన్నిటికిని నీవు విఘాతము గలిగించుచుంటివి.

బృంద—నాథా ! నాబ్రదుకు నీకు నకష్టముగ నున్నచో భవదీయహస్తాలంకృత కృపాణముతో నాకంఠమును దెగవేసి సుఖింపుము. అంతియేగాని యిట్టి యకార్యమునకు నే సమ్మతింపను.

జలం—(కోపముతో) సరే, ఇప్పుడీచర్చ యెందుకు? నేనిప్పుడు కైలాసమున కరుగవలయును.

బృంద—పరమేశ్వరుని సందర్శించుటకా?

జలం—కాదు కాదు, మహాసాధ్వియని చెప్పుకొనుచుండు పార్వతికి గర్వభంగ మొనర్చుటకు.

బృంద—(తొందరతో) ఆ! ఏమిది! పార్వతికి గర్వభంగమా!

జలం—అవును. అందుకు సందియమేమున్నది?

మ. అమరుల్ భీతిల, సిద్ధయక్షగణ మా । హాకారముల్సేయ, శ్రీ
రమణుండున్ హరుడున్ విధాతయును సం । గ్రామంబునన్నిల్చు వి
క్రమశౌర్యంబును జూసినన్ వినవకే । రాజద్బలాటోపతన్
గమనీశౌర్యాజ్వాల దేహ నాపతిని వే । డ్కన్ బట్టి తోడ్తెచ్చెదన్.

బృంద—(భయము నటించి) హా! నాథా! ఈబుద్ధి నీకేపుట్టెనా? ఎవ్వరైన బోధించిరా? లోకమాతయగు పార్వతియేడ! నీవేడ! ఆమెకు గర్వభంగమొనర్చుటేడ! ఇట్టి యకార్యము సేయుట యాత్మనాశనమునకుగాదా! నాథా! ఇందుకు నేనేమని వగతును?

తే. గీ. శక్తిరూపిణి యైన యా । సాధ్విఁ జేర
నెంచు టదిచూడఁ ఫలమంచు । నెంచి యెగసి
యగ్నిఁబడెడి మిడుత చందఁ । మగుగాదె
వలదు నీకిట్టి కార్యంబు । వలదు వలదు

తే. గీ. నీదు జన్మకు మూలమా । నీలగళుని
దేవి యైనట్టి సతిని బం । ధింపఁదలచు
టెంత దుష్కార్యమో మతి । నెంచినావె
తల్లి కడుపుపైఁ గొట్టంగఁ । దలచు నెవఁడు

ప్రాణేశ్వరా నీచిత్తము నాయుద్యమమునుండిమరల్చి సుఖింపుము

జలం—తరుణీ నీవు నాకెట్టిభయమును గొలుపవలదు నేను తలంచిన కార్యము నెరవేరునంతకు నిద్రింపనివాడనుగాను. నీవీ విషయమున మారు బలుకక యుండుము.

బృంద—హా నాథా! ఇదియేమి సాహసము

సీ. నరలోకసామ్రాజ్య । ప్రాప్తభూపాలునై
యైశ్వర్యభోగంబులు । చాలలేవొ
మహనీయమణిమయ । మందిరాంగణవాస
సౌఖ్యసంతోషముల్ । చాలలేవొ
సకలసామంతరా । జన్య సమూహంబు
సలుపుచుండెడి నతుల్ । చాలలేవొ
అతిలోకనిర్మల । ప్రతిభాపరాక్రమ
శౌర్యసాహసములు । చాలలేవొ
తే. గీ. పరుల కాంతలఁబట్టెడి । పాపమునకు
వోడు పార్వతీదేవినిఁ । గూడఁ బట్ట
సాహసించుచు నుంటివి । శౌర్యవృత్తి
నమ్మహాదేవి మహిమంబు । నరయలేక

నాథా ఈప్రపంచమంతయు నాకు నీతోడనే యున్నది నాయందు నీవు కరుణించక నీపాదసేవకు నన్ను దూరముగఁ జేసినను నిరంతరము నీసేవప్రాపియమునందే సేయుచు సాధ్వినై యుంటిని అట్టిచో నీవిప్పుడు సతీదేవినిఁ బట్టనరిగి నాకు దురంతచింత గూర్పవలదు.

జలం—నేను నీయెదుట నున్నంతవరకు నేదియో యనవసరమైన సంభాషణ సేయుచునేయుందువు నేనిదే కైలాసమునకేగి సమయము వేచియుండి సతీదేవిని బాధించుకొని వచ్చెదనుగాక.

(నిష్క్రమించును.)

బృహ—హా నాథా ! నాథా ! (పరికించి) ఇంకెక్కడనాథుడు! ఈతడు నామాటలు పెడచెవిఁ బెట్టి శైలతనయార్థమై యడిగినాఁడు. ఇప్పుడు నేనేమిసేయుదును. ఎవ్వరిని వేడుకొందును. ఈతఁ డట్టియ కార్యము జేసెనేని త్రినేత్రుని కోపాగ్నిజ్వాలలందుబడి భస్మముగాక యుండునా! అక్కటా ఈతఁ డెట్టి సాహసకార్యముసేయ నెంచెను! (ఇంచుక యూరకుండి) ఇప్పుడు నేను విచారించుచున్నందువలన ప్రయోజనములేదు. నేనుగూడ నరిగి నాథుని యత్నమును గని పెట్టుచు నాశక్తికొలఁది వారింపఁ బ్రయత్నించెదగాక.

[నిష్క్రమించును]

ఇది తృతీయాంకము.

సతీతులసి

చతుర్థాంకము.

రంగము:—(1) [కైలాసపర్వతప్రాంతవనములో సతీదేవి- ప్రవేశము]

సతి—(తనలో) పరమేశ్వరుని భార్యనైన నాకుఁగూడ సవతిపోరేక వా మా కలహములుజూచి ప్రాణేశ్వరుఁడుపరిహాసము సేయుచుండును. ఇట్టి కలహములు స్త్రీలు తమలోదామే యంతరింపఁజేసికొనవలయును గాని మగవారికిఁ జెప్పుట యెంతయుఁ జులకన కదా! కలహ సందర్భమున నాగంగనన్నుఁగూర్చి పలికినయావాక్యము నాహృదయమున కొక్కింత యనుమానము గలిగించుచున్నది (ఆలోచించి) రుద్రాణీనగు నన్నునెవ్వఁ బట్లసాహసించును నాయనుమానమే నన్ను బాధించుచున్నది! గానిమఱియొకటి కాదు. (ఎదుటజూచి) నన్నిచ్చట నుండుమనిచెప్పిపోయిన చెలికత్తెయింకను రాకయున్నదేమి! వచ్చుచున్నదేమో చూచెదగాక. (నిష్క్రమించును)

(జలంధరుఁడు. ప్రవేశించును)

జలం—(తనలో) నేను నిన్నటినుండి వేచియుండగా, నిప్పటికి పార్వతి యొంటరిగా నుండఁజూచుభాగ్యము గలిగినది. (ఎదుట జూచి) అదిగో. ఆయింతి (పరికించి) ఈమె సౌందర్య మద్వితీయమైనది.

ఉ. వేయితలంప నేమిటికి ♦ విశ్వపదార్థములందు గల్గు బల్
సోయగ మొక్కచోట నిడి ♦ చూడఁగ గోర్కెజనించియుండు వా

ణీయువతీప్రియుండు శశి । నీరరుహాద్యుపమానవస్తుల
త్యాయతబుద్ధిఁగూర్చి వెల । యంగను జేసెఁ దలోదరీమణిన్.

ఇట్టి నారీమణి లభించుటచేతనే ఈశ్వరుఁడు మహాదేవుఁడైనాఁడు. (ఇంచుక యూరకుండి) నేనిట్లాలోచించుచు నున్నందువలనఁ బ్రయోజనము లేదు. ఆలస్యము చేసితినేని కార్యభంగమగును. సత్వరముగ నీమెను బట్టుకొని విమానముపైఁ బెట్టుకొని నిజనగరము చేరెదను. (నిష్క్రమించును.)

సతి — ఆ! దురాత్మా! ఎవ్వఁడవు గాని నీవు! సాహసంబున నన్నుఁ బట్టవచ్చితివి. [అనిపలుకుచుఁ సతీదేవియు వెంట జలంధరుఁడు ప్రవేశము]

జలం — సతీదేవినిఁ జూచి(

ఉ. ఏను జలంధరుండఁ దను । శ్రీమణి నన్ను నెఱుంగవా కొ-: నీ
మానితసుందరాకృతికి • మానసముందున జాలమెచ్చి; యా
మానశరార్తికిన్ మిగుల • సొక్కి నినుం గొనిపోవఁగోర్కెతో
నేనిటకేగుదెంచితిని • నీరజపత్రవిశాలలోచనా.

సతీ — (కోపముతో) ఓరీ! మాతృద్రోహీ! ఎట్టిసాహసకార్యము సేయ నెంచితివిరా! తల్లినగు నన్నే బట్టవచ్చితివికా! నీవిట్టి పరమపాతకుఁడ వగుదువని తెలియక బ్రహ్మరుద్రులు నిన్ను మహదైశ్వర్యవంతునిగాఁ జేయుటం జేసి యిట్లు దుష్కృత్యములు సేయుచుంటివి.

తే॥ గీ॥ తగని పురుషునకును దొడ్డ • తనము గూర్ప
నగడు పడుటయె కాని పో • దలఁతి తనము
పిల్లకుక్కను దొడ్డచ్ఛ • పల్లకి నిడి
యారతిచ్చిన నది దివ్వె • లార్పకాదె

బాల్యమునందే నీవు శ్రీహరిఁ జంపదలంచియు; బరమేశ్వరుని మొగము జూచి యూరకుండుటచేత నిట్టివాఁడవైతివి - కానిమ్ము -

రుద్రునికోపానల జ్వాలల కాహుతి కాఁగోరియే నన్ను నేడిట్లు బట్టుటకు సాహసించితివి.

జలం—సుదతీమణీ! ఈ యనవసరసంభాషణతో నేమి పనియున్నది? నే నొకమాటఁ జెప్పెదను వినుము.

సీ॥ ఆవాస మెన్నంగ । నతిభయంకర మైన
భూతలంబు లుండెడి । ప్రేతభూమి
ఆహార మెంచంగ । నన్యులెవ్వరు దరి
జేరగాఁ జాలని । ఘోరవిషము
వాహనంబు దలంపఁ । బరిహాసమును సేయు
నిరతంబు దలయూచు । వృషభమూర్తి
బిచ్చమెత్తఁగ నెంచి । వేడ్కమై హస్తంబు
నఁ ధరించినది యా । నలువ శిరము

తే॥ గీ॥ పాములే నగలు, హితులు । ప్రమథగణము
గాఁగ జరియించుచుండు నీ । కాంతుఁ డేమి
సౌఖ్యముల నీయఁజాలును । సారసాక్షి
రమ్ము పోదము నాదు పు । రమ్మునకును.

జాగు సేయక లెమ్ము. (సమీపించును.)

సతి—తులువా! దూరముగా నుండుము. పరమేశ్వరుని మహామహిమ నెఱుంగక యిట్టి యకార్యమును జేయవచ్చితివి. నిన్ను నే నేదగ్ధము జేయగలుగుదును గాని, నాధుని యాజ్ఞ లేక పోవుట చేతను, నీ భార్యయు సాధ్వీశిరోమణియు నగు బృందం జూచియుఁ గరుణించితిని. ఇంతవరకును దాపసుల నేచుచుఁ దత్పత్నులఁ బలిమిబట్టుచు నార్జించిన ఘోరపాపము చాలక నా కడకు కూడ వచ్చితివా?

జలం—సతీమణీ! నీవు నన్నిట్లు తృణీకరించి పలుకవలదు. నీ సౌందర్యమున కీశ్వరుఁ డేతయుఁ దగనివాఁడు.

తే॥ గీ॥ ఉవిద జన్మపు సుఖము • లొల్లకీవు
బరుగు జోగికి భార్యవై • పరగితేల
రాత్రి ముఖమునఁ జుక్కతా • రాప్రదీప్త
మైన శర్వరి మరుణున • కగునె చెప్పుమ.

ఈమాటలతో నేమి ప్రయోజనమున్నది? రమ్ము. నాపురమున నన్ను గూడి సుఖించెదవుగాక! (సమీపించును)

సతి—నీ కాయువుమూడినది. ఇంచుకసేపు ఇచ్చట నిలచితివేని మా పరమేశ్వరుని మహిమ నీకుఁ దెలియును.

జలం—ఆతని మహిమ తెలియకేమి?

క॥ తనువు విరూపాక్షుఁడు, పు
ట్టనఁ గనరాదెవరికిని ది • గంబరత నెరుఁ
గనగును, ధనమను మాటయె
గనరా దతని మహిమంబు • గానరె జగతిన్.

శ్రీకంఠునికి కట్టిపెట్టిన తల్లిదండ్రులు నీకెంతయు శోకము గూర్చిరి. నిరంతరము మణిసౌధంబులయందు మెలఁగుని చరణములాతనితో పితృవనంబున మెట్టుట కెట్లోర్చుచుంటివి?

క. శ్రీచందనాస్పదములగు
నీచనులు శ్మశానధూళి • నెగడుటకుంటెఁ
నీచం బొందు గలుగునె యా
హా! చపలాక్షిరో సుఖంబు • నట్టిది యానే.

సతి—ఓరీ! దుర్మతీ! బీదయు, సంపద్దేతువును శ్మశాన సంచారియు జగత్పతియునగు శివుని మహాతత్త్వము నీబోటి మందు తెలియంగఁ జాలఁడు (ఇంచుక యూరకుండి) నీతో నాకుఁ బనేమి? (ఇంచుక నడచును.)

జలం — శైలతనయా! నా బారిఁబడిన నీ వెచ్చటి కరిగెదవు? నిలువుము. నిన్నిప్పుడే నాపురికిఁ జేర్చెద. జలంధరుఁడు పట్టినపట్టు విడుచువాఁడు గాఁడు. (సమీపించి పట్టుకొనఁబోవును)

సతి — (పరమేశ్వరుని నుద్దేశించి) హా! పరమేశ్వరా! నీ వెచటనుంటివి? ఈ జలంధరుఁడు దురాత్ముఁడై నన్ను బట్టఁదలంచుచున్నాఁడు. సత్వరముగ వచ్చి రక్షింపుము.

జలం —

మ. జలజాక్షీ భవదీయనాథుఁ డగు నా ♦ శంభుం డిటే యేతెంచి యు
జ్జ్వలదర్పంబున నిల్వనిమ్మిపుడు మ ♦ చ్ఛౌర్యంబునన్ సంగర
స్థలిలోన్ వానిని రూపుమాపి సురబృం ♦ దం బెల్ల భీతిల్లఁగా
బలిమిన్ నిన్ గొనిపోదు నాదుపురికిన్ ♦ బల్మాటలింకేటికిన్.

(పట్టుకొనబోవును.)

సతి — (తప్పించుకొని అటునిటుజూచుచు) ఓరీ! కలుషాంధకారప్రమత్తవ్యాపియా! దూరముగా నుండుము.

జలం — హిమగిరితనయా! నేను రుద్రునికిఁ భయమునందుదునని తలంచితి వేమో (దగ్గరకుఁబోవును)

(తెరలో)

సతీ! పార్వతీ! పార్వతీ! ఇది యేమి, నిన్ను బట్టదలంచుచున్న యా దురాత్ముఁ డెవఁడు? పరమేశ్వరుఁడీ ప్రాంతము నందే యున్నవాఁడు వాని కెరలించెదఁగాక నీవు భయపడవలదు.

సతి — (తనలో) ఇఁక భయములేదు ఈ దురాత్ముఁడు నాథుని క్రోధా గ్నాహుతియగుఁ గాక.

ఓహో! ఈమె పెనిమిటి యీప్రాంతమునందే యు న్నాఁడు. ఈవార్త శివునకెఱిఁగించిన వాఁడు రాఁగలఁడు.

ఇప్పుడు నేనేమి సేయుదును? (ఆలోచించి) శివుఁడొక్కఁడే కాదు. ఆతనికి దోడింకెవ్వరైన రానిమ్ము. సతిని మాత్రము విడువక యుందుఁగాక! సాధ్యమగునంతవఱకు కాతఁడు రాకమునుపే యీ కాంతను బంధించుకొని పోయెదను. (సతిని సమీపించి) లెమ్ము. లెమ్ము ఇంకఁ గాలహరణమునకు నాచిత్త మోర్వదు.

సతి—దుర్మతీ! నీకుఁ గాలము సమీపించినది. ఉండుము.

(తెర లో)

మ. సురముఖ్యస్తవనీయుఁడైన సతిని ♦ సొంపార బంధింప, నే
దురితాత్ముండు దలంచె, వానిని జగ ♦ ద్ద్రోహిన్ నిమేషంబులో
సురబృందంబు నుతింప శూలమున ని ♦ ర్చ్చఁ జావగాఁ జేతు; ని
ర్భర మత్క్రోధదవానలంబును సహిం ♦ పన్ శక్యుఁడెవ్వాఁడగున్.

పర—(పై పద్యమును జదువుచుఁ బ్రవేశించి యిటునటు జూచుచున్నాఁడు.)

పార్వ—(పరమేశ్వరు నుద్దేశించి) హా! నాథా! దురాత్ముఁడగు జలంధరునిచేఁ జిక్కిన నన్ను రక్షింపుము,

పర—(జలంధరునిజూచి) ఓరీ! దుర్మతీ! నీచా! ఇట్టి సాహసకార్యమునకు సాహసించితివి.

ఉ. భామిని నీవిధంబునను ♦ బట్టఁగ నెంచిన నిన్ను మామకో
ద్దామ క్రుధాగ్ని కాహుతిగఁ ♦ జప్పక చేసెద జూడు మిప్పు సా
ధ్వీమణు లెల్లరున్ ముదుల ♦ భీతిని వీడి చరింపఁగా, ముని
స్తోమము గూర్చిరుఁడీల్గైనను ♦ చున్ ముదమందగ దుర్మదాధమా.

(సమీపించి) ఓరీ! జలంధరా! ఇంతవఱకును నీవు చేయుచుండిన దుష్కృత్యములఁ జూచి నేను సహియు, నెవడు చేసినపాపము వాడే యనుభవించుతురని యూరకుంటిని. ఇప్పుడు నీవీ తుపాంత్యో

భర్తృద్రోహమును గూడ బట్టుటకు సాహసించితివిగా! ఇంతకును నిన్నన వలసినదని యేమియు లేదు నా కారణంబున జనించిన నీ వనామకుఁడవై యుండకుండ, నిన్నొక రాజుగాఁ జేసి, వరంబులిచ్చి నందుకు నాకుఁ గలిగిన ప్రతిఫల మిదియే కదా!

తే॥ గీ॥ ఎఱుకమాలిన వారల • కెంత మేలు
గూర్చిన దానిఁ దెలియంగ • లేదు జగతి
బిడ్డయుప నొంచి మెడమీద • బెట్టుకొనిన
దేహమంతయు జెఱచుఁగా • దే దురాత్మ:

జలం —(పరమేశ్వరునిఁజూచి) శంకరా నీవాక్యముల కిచ్చట భయపడు వారెవ్వరును లేరు. భాగ్యభోగంబులు లేక, జోగివలె నిరంతరమును ప్రేతభూమిని విహరించు నీ సౌందర్యవతియగు నెలనాగ యేల ఈమెను నాకొసంగుము ఇల్లయినను నీ హిమాచలాత్మజను గొనిపోవుటకే వచ్చితిని. నీవు మాటలతో నొసంగవేని నిన్ను రణమున నిర్జించియైనఁ దోడ్కొనిపోయెదను.

పర—ఛీ! మాతృద్రోహీ! ఇట్టి యవ్యక్తప్రలాపంబులాడకుము

మ. సముదాటోప పతంగపుంగవవిభాన • స్వర్ఘ్య చంచూసమ
త్థమునన్ దర్పి కావిజృంభణనట • తాగ్రకోదరంబట్లు శౌ
ర్యమదోద్రేకుడవౌచు నన్నిఘనుడ • న్యక్కొనినిందాక జి
త్రమునం దెంచితివే దురాత్మ యిఁక నీ • దర్పంబు వారించెదన్

నాపరాక్రమమునుగూర్చి నీ విదివరకెన్నఁడును వినియుండ లేదు కాఁబోలు

జలం—వినియుండ కేమి

మ. గరిమన్ నిన్నెదిరించు వీరవరు డొ • క్కండైన లేకుంటచే
నరుదారన్ భవదీయశౌర్య మనివా • ర్యంబై సుధీంద్రాఖ్యభా

స్వర సంప్రోత్రత కర్త్రమై కఱుబ్రిశా ! శంబయ్యో; నింకన్ జలం
ధరుమోశ్రిక భవదీయ పిక్రిమము వ్యర్థ ! ర్థంబో నుమావల్లభా.

ఈ జలంధరుఁడు రాజాధిరాజై విలసిల్లుచుండె నని యెఱుఁగవా యేమి?

పర — ఓరీ ! నీవు రాజాధిరాజ వని గర్వించుచుంటివా ! ఇటు వినుము చిత్రాంబరధారణపటుస్థితిఁ బ్రకాశించుటయుఁ, జామరానిలావృతిని గనుటయు, మదోన్మత్తకాయమున విఱ్ఱవీగుటయు, మానస్వభావమున నుండుటయు, వాద్యధ్వనితో స్వారి వెడలుటయు, బరులు దూరంబుగాఁ దొలఁగుటయుఁ దన వారి వాక్యములు విని తలయూచుటయు, జుట్టును ననేకులచే బరివేష్టింపఁబడుచుండుటయు, రాజమాత్రుఁడవైన నీ కేయుండ లేదు. ఇవి యన్నియు గంగిరెద్దునకుఁగూడ నున్నవి ఓరీ ! గర్వచిత్తా ! వివేకజ్ఞానశూన్యుఁడవైన నీవు రాజువైన నేమి కాకున్న నేమి ?

సతి — (పరమేశ్వరునితో) నాథా ! దుష్టచిత్తుండగు వీనితోఁ గాలయాపన మేల?

జలం — నిజమే. వృథావచనములతో నేమి పని యున్నది ? (పరమేశ్వరునిఁ జూచి) ఓయీ ! పితృవనవిహారీ ! నే నీశైలసుతను దోడ్కొని పోవుటకు నీవు సమ్మతింతువా ? లేక రణంబున నిల్చి నాతోఁ బోరెదవా ?

పర — (కోపముతో) దురాత్మా ! ఏమని రా ప్రేలితివి (త్రిశూలముచేఁ బొడువఁబోవును)

జలం — (తప్పించుకొని) రమ్మా. రమ్మా.

ఉ॥ ఆహవనామకాధ్వరము నందు మదీయభుజోల! సత్వదా
శాహతచాపముక్తనిశి ! తాస్త్రమహాగ్నికి నిన్ను నివ్వదా

జ్వాలాహుతిగా నొనర్చుచు న । యంబున నీమెను గొంచుబోదు మ
త్స్వాహాసవిక్రియుగ్రమును । శౌర్యము జూడుము భూతనాయకా.

పర— (కోపముతో) నీతో రణముగూడ సేయవలయునా ?

మ॥ తరుణిన్ సాధ్విని లోకమాతను, సుశీం । ప్రస్తుత్యపాదాంబుజన్
బరిభావింపఁగఁ బాపమానసుడవై । భావించుచేగాక, సం
గరమున్ జేయఁగ నెంచుచుంటివెభళీ । కష్టాత్మ నాతోడ, భీ
కరశక్తిన్ బొలియింతు నిన్నపుడె లో । కంబుల్ ముదంబందగన్

దుర్మదచిత్తుండవగు నిన్నింకను బ్రతుకనిచ్చితినేని, లోకముల కపకారము జేసినవాడనగుదును, ఇదిగో ! శక్తిని: బ్రయోగించి నీ ప్రాణముల హరించెదగాక.

[అంత తొందరగా బృంద ప్రవేశించును]

బృంద— (పరమేశ్వరుని పాదములపైఁబడి)

తే॥గీ॥ శంకరాయ భక్తజన వ । శంకరాయ
కంధరాయ మహానీల । కంధరాయ
పురనిశాచర కర్కశ । పురహరాయ
పార్వతీరమణాయ తు । భ్యంనమోస్తు.

మ॥ సతసర్వామరశీర్షసన్మకుటసం । తానంబునన్ వేలి కాం
తితతుల్ భానుని మించు తేజమున సం । దీపించుచుం [illegible]. సం
స్తుతనానామునిభక్తమానసగృహా । స్తోమంబులన్ దివ్యులై
నుతినింగాంచెను నట్టి నీపదములన్ । గొల్తు సదా భక్తితోన్.

పరమేశ్వరా ! సర్వాంతరాళానువర్తీ ! పుణ్యమూర్తీ ! బుధత్రాణలోలా ! భవదీయపాదారవిందస్మరణము, ఖగేశ్వరుడహివ్రాతమును హరించు చందమున, సమస్తపాపములను నశింపఁ

జేయుము. ఆర్తనైన నేను నీచరణంబు వేడుచుంటిని. నీవు కోపమున గన్నుదెఱచి చూచితివేని, యీతఁ డెంతవాఁడు నా నాథుఁడు సద్గుణమూర్తి యని నేను చెప్ప సాహసింపను నా సాధ్వీత్వము దిలకించియైన నీతనిని రక్షించి నాకు బతిభిక్షఁబెట్టుము.

తే. గీ. అతని జన్మకుఁ గారణం ♦ బనఘ నీవు
గావె! నీకటాక్షంబున ♦ గాదె యిట్టి
వైభవంబును బొందుచు ♦ వరలుచుండె
నీవు పెట్టినదీపంబు ♦ నీవు యార్ప
దలచు టియ్యది ధర్మమే ♦ లలితతేజ

(పార్వతినిఁ జూచి) హే! జగజ్జననీ భవన్మహామహిమ నెఱుంగ లేక, నీయెడల నకార్యము సేయనెంచిన నా ప్రాణేశ్వరుని గాపాడుము. (జలంధరుని సమీపించి) నాథా! ఇది యేమిసాహసము జగజ్జనని యగు సతీదేవినిఁ బట్టసాహసించితివి ఒక్కసారి మహేశ్వరుఁడు కోపదృష్టితోఁ జూచెనేని, లోకములాగునా? చాలుఁ జాలు. సాహసము తొలుత జేసిన సాహసము చాలక, యే దేవాది దేవుని మహితకరుణఁ గాంచఁగోరి మునీంద్రులు పరమనిష్ఠాగరిష్ఠులై తపముసేయుచుందురో యట్టి భగవంతుఁడగు నీలగళునితోఁ గయ్యముగూడ సేయనెంచితివా? నాకు వైధవ్యదుష్టాలంకారము కూర్పఁదలంచి యిట్టి సాహసోద్యోగమును బూనితివని తలంచెదను. ప్రాణేశ్వరా! ఇంతనైనఁ జేసిన యపరాధమును మన్నింపుమని యీ పురాణదంపతులను బ్రార్థింపుము.

జలం — రమణీ! ఈ సమయంబున నీవిక్కడికేలవచ్చితివి? నాయుద్యమమున కేలభంగ మొదవించెదవు? రణమున కీపురహరుఁడేగాదు. చతుర్దశభువనములును నొక్కపెట్టున నెత్తివచ్చినను వెనుదీయువాఁడను గాను పొమ్ము.

పర — వృందా! గురుద్రోహియగు నీతనికి నాతోఁ గయ్యమొనర్చుట కిచ్చ జనించినది కాబోలు. కానిమ్ము. మదీయ కోపాగ్ని కింధనమగుఁగాక!

బృంద—తుషారభృత్కన్యకారమణా! నన్నుజూచియైన నీయాగ్రహంబును విడువుము పుత్రుడపరాధ మొనర్చిన దండ్రి రక్షింపవలయును గదా! ఈతడేమి నీతో గయ్యమొనర్చెనేమి !

సీ॥ భక్షింపవే లోక ♦ పరితాపమును వాప
నాభీలహాలాహ ♦ లానలంబు
రక్షింపవే యార్త ♦ రక్షాయనుచునీదు
పదములు సేవించు ♦ భక్తసమితి
శిక్షింపవే సుర ♦ శ్రేణికి సౌఖ్యంబు
నమరఁజేయగ దివ్రు ♦ రాసురులను
వీక్షింపవే శౌర్య ♦ వివదార్థమై భస్మ
మై పోవునట్లు గ ♦ మాతుమారు
తే॥ గీ॥ నన్ను రక్షింప యింకి న ♦ నాథునైన
బ్రతుకజాలను గాన నా ♦ భర్త చేసి
నట్టి దుష్కార్యమెంచక ♦ యాత్మలోన
భక్తజనమానసోల్లాస ♦ పార్వతీశ.

సతి—(పరమేశ్వరునిఁజూచి) నాథా! జలంధరుఁడు నాయెడల దుష్కృత్యము సేయఁదలంచినను, సాధ్వియగు బృందనుజూచి, యాతనిఁ గరుణింపనగు.

పర—(బృందనుజూచి) బృందా! నిన్నుఁజూచి, నీనాథునిరక్షింపక దప్పదయ్యె. (జలంధరునిఁజూచి) జలంధరా! ఇట్టి యవివేక కార్యముల నింక నెన్నడును సేయదలంపక యుండుము. బృందమంగళసూత్రమే నేడు నిన్నుఁ గాచినదని తలంపుము. పొమ్ము.

బృంద—ధన్యురాలనయితిని. పార్వతీ పరమేశ్వరులారా! నిరంతరము మీదివ్యనామసేవ నాహృదయంబునఁ బాయకొని యుండునట్లనుగ్రహింపుడు.

సతి—సాధ్వీ! పోయిరమ్ము. శుభమగుఁగాక (పరమేశ్వరునిఁ జూచి) ప్రాణేశ్వరా! ఇంక మనమరుగుదము.

(ఇరువురును నిష్క్రమింతురు.)

బృంద — నాథా! నేఁజెప్పిన మాటలు వినక పరమేశ్వరునిఁబట్టఁ దలంచి వచ్చితివి. పరమేశ్వరున కాగ్రహము పూర్తిగావచ్చినచో నాగతి యేమగును? ప్రాణేశ్వరా! ఇంకను నీచిత్తమునిట్టి యధర్మకార్యము లందు బ్రవేశపెట్టుచు నాకుఁ జింతెకూర్పక రక్షింపుము. రమ్ము.

జలం — (తనలో) ఆ రాఁడు మునిపత్నియగు చారుమతిని భంగము సేయఁదలంచ నష్టపడినది. నే డీ సతీదేవి విషయమునఁ గూడ నట్లే చేసినది. ఇది బ్రదికియున్నంతవఱకు నాయుద్యమము లన్నిఁటికిని భంగము గలుగుచునే యుండును. కావున నేమాయోపాయముననో దీనిని గడ తేర్చవలయును. (ఆలోచించి) సరే! ఇందుకు మంచియుపాయమే తోఁచినది. ఈ పర్వతముపైనున్న చిత్రములఁ జూపుచు, నామూలకుఁ దోడ్కొనిపోయి దీనిపైనుండి సముద్రమునఁబడునట్లు త్రోసివేసెదను (ఇరువురు నిష్క్రమింతురు)

రంగము. (2) (కొండపై జలంధరుఁడు - బృందయుఁ బ్రవేశము)

బృంద — నాథా! ఆలోచించుచుంటివేమి ?

జలం — (తనలో) చిత్తమున నున్న కోపమూపఁతయు బయలు పెట్ట రాదు. (ప్రకాశముగా) రమణీ! ప్రకృతిసౌందర్యమున కద్భుతమందుచున్నాను ఇటుఁజూడుము. చిరత్నరత్నమయ నిశ్రేణికా శ్రేణీ భ్రమదాభ్రతలోత్తుంగశృంగంబు లెట్లున్నవో గంటివా? ఆక్రింద భాగమీక్షింపుము. ఘుమఘుమ పరిమళించు నితాంతవాసంతికా మల్లికాదివల్లికానుతల్లికల నల్లిబిల్లిఁగొని, మదనకదనంబున నదమదంబులగు త్రిదశకటిపిటపటలంబున కప్రయత్నంబున బ్రాప్తించిన సంకేత సదనంబులనందగు పొదలెంత చిత్రముగనున్నవో

బృంద — నాథా ఇటు జూడుము. హిమచక్రదనమునకు విద్యాధరీకాంతల మక్కువ బడసేయుచు, దమకఱచిన యురగసంతతులఁ బాఱవైచి, వారిని మాటిమాటి కక్షీణపక్షవిక్షేపణంబుల నడంచియు

చంచూపుటంబులఁ బొడిచియుఁ బరుషచరణాగ్రంబుల నడచియు
కరనఖరంబులఁజీరియు, దీఱని కినుకతో వివిధగతులఁజెలంగుబర్హి
గణము లెట్లున్నవో!

జలం—సహజ సౌందర్యమునకేనియు సాటిరాదుకదా! ఆవనంబునగల
మృగసంతతులపై నొకసారి దృష్టిఁబఱపుము.

గండభేరుండముల్ • గడురంతు లిడఁజూచి
సత్వరంబుగ బాఱు • శరభచయము
శరభంబులేగెడి • చప్పుడు వినవచ్చి
తరులచాటున డాగు • హరిగణంబు
హరిగణధ్వానంబు • నాలించి నిశ్చేష్ట
త వహించి నిలచు మ • త్తగజసమితి
మత్తగజంబుల • మార్గంబు వీక్షించి
శీఘ్రంబుగాబాఱు • చిరుతగండ్లు

తే. గీ. చిఱుతగండుల చప్పుడు • చెవికిఁదగిలి
చెంగు చెంగునదాటు • కురంగతతులు
గలిగి మిగుల చిత్రంబుగా • జెలగుచున్న
నమ్మహావనిఁగంటి వా • యబ్జనేత్రి!

ఇంకను మనమామూలనుండి చూచినచో మఱింతచక్కఁగఁగాని
పించును. రమ్ము. (ఇంచుక నడచుచున్నారు)

బృంద—(క్రిందకుఁజూచి) ఈ పర్వతాగ్రముననుండి, సముద్రమునకై
చూచినచోఁ గన్నులు తిరుగుచున్నట్లుండును.

జలం—తరుణీ! ప్రభాకరబింబము జలములయందెట్లు ప్రతిఫలించుచు
న్నదో చూచితివా?

బృంద—(సముద్రమునుఁ జూచుచుండును)

జలం—(తనలో) ఇదియే సమయము.

[బృందను సముద్రమునఁ బడునట్లు ద్రోయును.]

బృంద — హా! (అనుచు సముద్రమునఁ బడుచున్నది.)

జలం — నేఁడలఁచిన బని సమాప్తమైనది. (నిష్క్రమించును.)

(తెర లేచును)

సముద్రము:— (బృంద జలములలో నిటునటు గొట్టుకొనుచు నుండఁగా విష్ణుమూర్తి - ప్రవేశించును.)

బృంద — (జలములందుండి) నారాయణ! నారాయణ!

విష్ణు — (జలమునందున్న బృందను జూచి తనలో) అక్కటా! దురాత్ముండగు జలంధరుఁడీ బృందయెడల నెట్టిదుష్కృత్య మొనర్చినాఁడు! నేనిప్పుడీమెను రక్షించెదఁగాక. (జలములలో దిగి) సాధ్వీమణీ! భయమందకుము. ఆర్తరక్షకుఁడనైన నేను నిన్ను రక్షించుచున్నాను. (బృందను దీసికొని యొడ్డునకు వచ్చును.)

బృంద — (విష్ణుమూర్తినిఁ జూచి) శాశ్వతసౌఖ్యమునందుటకై విధిప్రేరణమున నిందుఁబడిన నన్ను రక్షించితివేల? మహాత్మా! కరుణా[illegible]డవైన నీవెవ్వరివో యెఱుంగవచ్చునా?

విష్ణు — బృందా! [illegible]

తే. గీ. ఏను నీహృదయ [illegible]
యుంటి; నీవు నా మ లో [illegible]
నఖిల భక్తుల హృదయంబు [illegible]
నన్నుఁ నెఱుంగకు [illegible]వె నీవు [illegible]

బృంద — (తనలో) ఓహో! [illegible]
సారి యీ మహానుభావుం[illegible]
నాకొసంగి, మదీయగుణపరీక్షార్థమై నన్ను మోహింపనట్లు న[illegible]

నాడు. భగవంతుఁడు భక్తజనమానసంబుల ననేక విధంబులఁ బరీక్షించుచుండును గదా! [ప్రకాశముగా] ఆర్తరక్షామణీ! భవదీయ దివ్యమంగళవిగ్రహ మొకసారి దర్శింపఁజేయుండియు, నేఁడజ్ఞానంబునఁ బడి కనుఁగొనలేకపోయితిని. మన్నింపుము.

మ॥ కలనైనన్ సులభంబుగాదు భవదాకారంబు దర్శింప, నా
నలినప్రోద్భవ ముఖ్యదేవతలకైన న్నేను మల్లోచనో
త్పలముల్ ధన్యతఁగాంచి మించఁగ భవద్భద్రాయితాస్యేందు మం
డలి వీక్షించితిఁ గ్రిమ్మరన్ విమలభాగ్యం బెట్టిదో మాధవా.

సముద్రమునఁ బడిన నేను ప్రాణముల బాసియుంటి నేని నీసాన్నిధ్యమునుఁ జేరియుండుదునుగదా! నన్నేల రక్షించితివి ?

విష్ణు— భక్తరక్షణము నాయుద్యోగమే కదా! [తనలో] ఈమెజలంబునఁ బడుటకు గారణము నడిగిన నేమిచెప్పునోఁ (ప్రకాశముగా) నారీమణీ! నీవీ జలరాశిం బడుటకుఁ గారణమేమి ?

బృంద— భగవంతా ! నా మహాకృత్య ప్రారబ్ధమని చెప్పటకంటె వేఱేమియుఁ జెప్పఁజాలను.

విష్ణు— పతి నిరాదరణమే కారణమని యూహించెదను.

బృంద— [మాటలాడక యూరకుండును.]

విష్ణు— నిరుత్తర మంగీకార సూచకమా !

బృంద— దేవా! ఇప్పుడీ యనవసరమైన సంగతులేల ?

విష్ణు— బృందా! నీభర్త చేసిన యకృత్యము నీవు చెప్పక దాచినచో నాకుఁ దెలియ దనుకొంటివా ?

బృంద— సకలాంతర్యామి వగు నీకుఁ దెలియని విషయ మేమున్నది ?

విష్ణు— నీయందట్టి నిరాదరణ భావము వహించిన పతినిఁ బట్టుకొని యేల ప్రాకులాడెదవు? జగన్నియామకుఁడవగు నాయభీష్టము, దీర్చి శుభంబుల బడయ తలంపవేల ?

బృంద—లోకేశ్వరా! నాహృదయ మింతవఱకే నీకుఁ దెలిసియున్నది. ఇంకను నన్నేల పరీక్షించఁదలంచెదవు

ఉ. దేవుఁడవైనఁగాని మఱి ♦ దేవుని యబ్బవునైనఁగాని నా
భావ మధర్మమార్గమున ♦ వర్తిలనెంచదు వేయునేల నీ
వీవిధిః బెక్కుభంగులను ♦ నేల పరీక్షను సేతువయ్యలు నీ
క్షీస్త్రవతి భర్తృసేవ సతి ♦ కిక్ సకలార్థము లిచ్చుఁగాదొకో

విష్ణు—పోనిమ్ము ప్రార్థనదాన ముచేసినందుకు నాకేమి యుప కారము సేయుదువు

బృంద—మహాత్మా ఉత్తమపురుషు లెప్పుడును నుపకార మొనర్చి ప్రత్యుపకారమును గోరరు భువనాధీశ్వరుండ వగు నీకు నేను ప్రత్యుపకారము సేయఁజాలినదాననా? నీపాదరవిందసేవపై నిరంతరమునా చిత్తము గరిలియుండునట్లు మాత్రినన్ను గ్రహింపుము

విష్ణు—అట్టయిన నీవిప్పుడు నాయాజ్ఞను సరింపుము.

బృంద—అధర్మముగాని దెట్టిగార్యమునైనఁ జేసెదను

విష్ణు—నీవిప్పు డాబృందావనంబున నుండుము. నినాథుడు తనంతతా నీకడకు రాగలడు

బృంద— పతి సదసేవ చిత్తమునందుఁ జేసికొనుచు భగవదాజ్ఞ నను సరించెదగాక

(నిష్క్రమింతురు)

రంగము:—(3) వైకుంఠము—విష్ణుమందిరముముందు:...

ఇంద్రుడు - గాలవుఁడు - ప్రవేశము

ఇంద్ర—మునీంద్రా! గాలవా! జలంధరుడుసేయు దుష్కృతములు నానాటికి హెచ్చుచున్నవిగాని తగ్గుటలేదు. ఇంక నెన్నాళ్ళోర్పిరఁ బట్టగలము

గాల—ఇతని దుష్కృత్యములన్నియు శ్రీమన్నారాయణుఁడు చూచు చుండియు నిట్లు శాంతివహించి యుండుటకుఁ గారణ మూహింప జాలకయున్నాను.

ఇందు—తాపసోత్తమా! అడుగనిదే యమ్మయైనను బెట్టదను సామెత నెఱుంగవా! (ఇంచుక యూరకుండి) ఇప్పుడు దానింగూర్చి యోచింపనేల భగవంతుడగు శ్రీహరికి జలంధరునిఁగూర్చి విన్న వింతము కరుణాసముద్రుండగు నాతండెట్లుచేసినను సరే

గాల—(ఎదుటఁజూచి) భగవంతుఁడు మందిరమున లేడాయేమి అయి నను నిట్లు బిలచిచూచెదఁగాక

(ఎదుటఁ జూచుచు)

సీ. మా మొరాలింపవు ♦ మహాసీయ వటపత్రి
సీనుపైనిద్రిశు ♦ జేరినావొ
కరుణఁజూపింపవు ♦ కమలాలయాదేవి
నెడబాయజాలక ♦ యొసఁగినావొ
కాపాడనెంచవు ♦ నీపదంబుల భక్తి
జింతించు వారికిఁ ♦ జిక్కినావొ
రక్షింపఁజూడవే ♦ రాక్షసాధముసైన
నాలమున,నూల్ప ♦ నఁగినావొ
తే. గీ. కాకయుండిన నారీతి♦ గలుషచిత్తుఁ
డై జలంధరుఁ డొనరించు ♦ నట్టి కౄర
కార్యముల, గాంచుచుండియు ♦ గావనట్లు
సైచియుంటివి యిదియేమి ♦ జలరుహాక్ష

ఇందు—అదుగో శ్రీమన్నారాయణుఁడు. మనకు దర్శన మొసంగుట కిట్లువచ్చుచున్నాడు.

విష్ణుమూర్తి - ప్రవేశించును

ఇందు—(విష్ణుమూర్తినిఁజూచి). లక్ష్మీకళత్రా! వందనములర్పించు చున్నాను

విష్ణు—మహేంద్రునకు శుభమగుఁగాక! (గాలవునిఁ జూచి) ముద్రా వందనములు. (ఇంచుకయూరకుండి) మహేంద్రా! (గాలవునిఁగాంచి) తాపసోత్తమా! ఈ యాసనము లధిష్ఠింపుడు.

(అందఱును నాసీను లగుదురు.)

విష్ణు—అమరలోకవిభుండగు నీవును దాపసోత్తముఁడగు నీగాలవుండును నేడిరో యొక్క విశేషకార్యముండి యేతెంచిరని తలంచెదను. నేను మీయెడలఁ జేయవలసిన కార్యమెద్ది?

గాల—ఇందిరారమణా! సర్వము నెఱింగియుండియు మాచే వినఁగోరి యడిగెదవు? జలంధరుని దుష్కృత్యములలో నీవెఱుంగని వేమున్నవి?

సీ॥ ఆలింపవదియేల ♦ యాశ్రమంబులఁజొచ్చి
సంయమీంద్రులఁ బెట్టు ♦ శ్రమల నెల్ల
అరయకుంటి వదేల ♦ యజ్ఞవాటిక లెల్ల
నేలమట్టము సేయు ♦ నీచగుణము
జాలిబూనవ దేల ♦ సాహసంబున లోక
ములనేచు దుర్మార్గ ♦ ముఁదిలకించి
చెవిఁజేర్పవదియేల ♦ శ్రీహరీ యనివేడు,
తాపస సతుల యా ♦ ర్తారవంబు
తే॥ గీ॥ అన్నియును జూచుచుండియు ♦ మిన్నకుంటి
వేల: ఆజలంధరుఁ దున్మ ♦ వేల? నీవు
గాక మాకు లోకముల ర ♦ క్షకుఁ డెవండు?
శ్రితజనావనశీల! ల ♦ క్ష్మీకళత్ర.

నారదుఁడు—(ప్రవేశించి విష్ణుమూర్తినిఁ జూచి) నిజమే నిజమే! జలంధరుని దుష్కృత్యము లపారముగ నన్నవి.

తే॥ గీ॥ తనకుఁ దల్లియావని యైనఁ ♦ దలఁపకుండ
శంభురాణినిఁ బట్టంగ ♦ సాహసించె

యిట్టి కార్యంబె చేసిన ♦ హీనునకును
వరమునీంద్రుల పత్నులే ♦ పాటివారు
గొప్పయోడల లోఁగొనఁ ♦ గొట్టుమీఁదు
నకుఁ గలవ తెప్ప లరయ జం ♦ తికలు గావె.

ఇంద్రు—నారాయణా! ఆజలంధరుఁడు తాపసాశ్రమము లందుఁ బ్రవేశించి చేయుచున్న దుష్కృత్యముల వచింప నలవికాదు- ఈమధ్య తన దుండగములమరలోకము పైనఁగూడ బ్రారంభించినాఁడు. అమరకాంతలనుగూడ బాధింప మొదలిడినాఁడు. ఒక్కఁడయ్యును సంగరమునకు వెనుదీయఁడు. పరాజితుఁడుగాఁడు

నార—తాపసాశ్రమములఁ బ్రవేశించి మునిపత్నుల బల్మిని గొనిపోవు తరిని. మునుల కలుకవొడము బృందా సాధ్వీత్వమునకు భయమంది శపియింపఁజాలకయున్నారు- ఇంతేను మున్న సాధ్వియగు బృందయూ తనికడ నున్నప్పుడు శ్రీయున్నంత వఱకెట్టి యకార్యములుజరుగకుండఁజేయుచుండెను. ఇప్పుడాసాధ్వి దుర్మార్గుఁడగు జలంధరునిచే సముద్రమునఁ ద్రోయంబడి, నీచే రక్షింపఁబడి బృందావనమునుండి, నీయందేఁ జిత్తముఁ జేర్చి, ప్రాకుండెను దనపతి కెవ్వరివలనను హాని కలుగకుండునుగాక యని నిరంతరతపోవ్రతయై యున్నది.

ఇంద్రు—భగవంతా! ఇంక నీవా జలంధరునివిషయమై ప్రయత్నించక పోయిన, సాధ్వీమణుల మానరక్షణమునకు మార్గము లేకయుండును.

విష్ణు—మహేంద్రా! జలంధరుని దుష్కృత్యము లన్నియు నే నారయుచునేయుంటిని బృంద మహాసాధ్వి. ఆమె సాధ్వీత్వమున కొక్కింతయేని భంగము గలుగనిచో జలంధరుఁ డేహానియుఁ బొందఁడు.

ఇంద్రు—దేవా! సకలామరమునిజనార్థమై నీవే కార్యభరమును బూనవలెను.

విష్ణు—(తనలో) ఇదియు నొకమేలే. (ప్రకాశముగా) లోకహితార్థమై యికార్యంబునకుఁ గడంగెదనుగాక! (నారదునిఁజూచి) నారదా!

ఈవిషయములో నీవుగూడ నాకుం గొంత సహాయము సేయవలసి యున్నది.

నార—భగవదాజ్ఞ శిరమున దాల్తునుగదా.

విష్ణు—నీవరిగి జలంధరుని బరమేశ్వరునిపై యుద్ధమున కరుగం బ్రేరేపింపుము.

ఇంద్రు—ఇట్టి కార్యము లన్నీ మహాత్మునకు సంతోషమేకదా! (ఇంచుక యూరకుండి) దేవా! ఇంక మా కాజ్ఞనిమ్ము.

విష్ణు—శుభమగుగాక!

(గాలవుడు - ఇంద్రుడు - నారదుండు - నిష్క్రమింతురు)

విష్ణు—(తనలో) నేను జలంధరుని వేషముతోడ బృందను జేరి వంచింప వలయును. (ఆలోచించి) కానిమ్ము. తుదకీయుద్యోగ మెట్లు పరిణమించునో చూచెద.

(నిష్క్రమించును)

ఇది చతుర్థాంకము.

సతీతులసి

పంచమాంకము.

రంగము:—(బృందావనమున బృంద విచారముతోఁ బ్రవేశము)

బృంద—(తనలో) ఆహా! విచారాక్రాంతచిత్తులకు నిద్ర రాదుగదా అకటా! నాస్థితి కేమని వగతును? నాకిట్టిగతి సంభవించునని కలనైనఁ దలంచియుంటినే. నాప్రాణేశ్వరునకు సన్మార్గమునవలంబింపుమని చెప్పుటచేత నేనెంత విరోధినయితిని. లోకమాతయగుపార్వతిని బట్టుటకు సాహసించి, రుద్రుని కోపానలజ్వాలలకాహుతియగుటకు సంసిద్ధుఁడైయున్న యాతనిని రక్షించినందులకుఁ బ్రత్యుపకారముగ నన్ను జలరాసిం బడద్రోచెనుగదా! జలంధరు నుద్దేశించి) హానాథా !

సీ॥ పరకాంత గూడుట ♦ పాపమంచును దెల్పి,
తినిగాని మతియేమి ♦ తెలుపలేదు
మునిపత్నులనుగాంచి ♦ మోహమందుట గూడ
దంటిని నింకేమి ♦ యనఁగలేదు
పరమునీంద్రులఁగాంచి ♦ పరిహాసమొనరింప,
వలదంటి నొండేమి ♦ పలుకలేదు
భవదీయ పదసేవ ♦ వాంఛించితి నటంచు,
వేడితి మఱియొద్ది ♦ వేఁడలేదు

తే॥ గీ॥ కటాకటా నీకునై యింత ♦ కష్టపడెడు
సాధ్వినగు నాకు నీగతి ♦ స్వాంతమందు
దుఃఖమును గూర్చుచుంగాక ♦ తోయరాశి
ద్రోచినాడ వేమందు నీదుష్కృతికిని.

ఆనాడు జలరాసియందు నీవు నన్ను ద్రోసినప్పుడు భగవంతుండగు శ్రీమన్నారాయణుఁడు నన్ను రక్షించి యుండనిచో నాకీవిచారమే యుండదు ఆమహాత్ముఁడు నన్నెల రక్షించునాయని చింతించుచుంటిని. నాథా! మున్న నారదుఁడు నాకడకరుదెంచినీవొనర్చుచున్న దుష్కృత్యములఁ గూర్చి చెప్పిన విని నేనెంతయు విచారించితిని. నేనేమిసేయుదును? ఇంక దేవత లందరును నీపై నలిగి యేమి సేయుదురో కదా! నీవు నన్నుఁ జంపినను రక్షించినను? నీవే నాకు గతియని తలంచి మున్న నారదుం డరుదెంచి నీవమరలోకమునకరిగి యుంటివని చెప్పి నీకడకు రానున్న నన్ను వారించెను. ప్రాణేశ్వరా నీవు నన్నాగ్రహవర్తనుఁడవై నీపదసేవ నాకీజన్మంబున నొసంగుదువా ఆభాగ్యము నేను నోచుకొనియుంటినా? (ఇంచుక యూరకుండి) నన్నుఁ జంపఁదలంచిన నీవు నన్నుఁ గరుణింతువా? నీచే నిరాకరింపఁ బడిన నేనెన్నాళ్ళింక యిట్లు బ్రదుకుదును? కాని. జీవించి యున్నంతవఱకు నాహృదయమున నీసేవయు, నిష్కళంకతయు మఱువకుండ నున్నంతవఱకు నీ కేవిధమయిన హానియు నెవరివలనను గలుగకుండుఁగాక! (దిక్కులుఁజూచి) ఇంక నెప్పటికి దెల్లవారునోకదా! (ఆకాశమువంక జూచి;

మ॥ తనచేఁ బోషణసేయఁగాబడెను ప ♦ ద్మశ్రేణిబాధింతు, నీ
వని? భావించి దె వచ్చె నీపయికి నెం ♦ తైనం జనంజెల్లు నీ
కని. ప్రేమంబును బూని వార్జ జలజా ♦ తారాతికిఁ దెల్పవ
చ్చినచందంబున వేగుచుక్క యుదయిం ♦ చెఁ బూర్వభాగంబునన్

(ఇటునటుఁజూచి కోడికూత వినుట నటించి)

మ॥ ధరణిఁ జూడఁ దిక్కాలబోధమున కా ♦ ధారంబు మత్కంఠను
స్వరమే యానుగదా మదుచ్చరిత శ ♦ బ్దం బల్పమేయంచు దు
ర్భరగర్వం బెఱిగించుభంగిఁ బ్రియమా ♦ రన్ గుక్కుటశ్రేణి భా
స్వరలీలఁ వడికూయసాగె నదె వి ♦ శ్వగ్రామధామంబులన్

(ఆకాశము వంకజూచి) అదిగో రేచిల్వచెలి యుదయాచలంబపై

వల్మీకముమీఁద బ్రత్యూషపర్వ సమయంబు విడిచిపోయిన నిర్మ మనునట్లు తూర్పుదిక్కునఁ బాండిమద్యుతి జనించినది. ఇఁక నేను సూర్యోదయము గాకపూర్వమే కాలకృత్యముల నిర్వర్తించుకొని స్నానముఁజేసి భగవదారాధనయందు జిత్తమును బ్రవేశపెట్టెదను గాక (నిష్క్రమించును)

విష్ణుమూర్తి జలంధర రూపముతోఁ బ్రవేశించును,

విష్ణు— (తనలో) నారదుని ప్రేరేపణమున జలంధరుడు శివునితో యుద్ధమునకరిగినాడు. ఇప్పుడు వారిరువురికును పోరు ఘోరమై యుండును, (ఆలోచించి) ఇఁక నేనాలోచించనేల? ఈవేషముతో బృందం జేరెదగాక! తనభర్త దుర్మార్గుడయినను నాతని పద చింతనము హృదయమునందు విడువక నిరంతరము నాతని క్షేమమునే గోరు పరమసాధ్విని నెట్లు వంచింపగలనో తెలియరాదు. (ఎదుటజూచి) అదిగో బృంద

తే. గీ. జాగరారుణలోచనా • బ్జములతోడ
దంతపదశోభితాపాటలా • ధరముతోడ
పిసదులంటెడు మైలైన • కురులతోడ
నలరుబృందమోమును జూడ • హర్ష మొదవె.

ఈమె యిప్పుడే స్నానమాచరించి భగవదారాధనయందుఁ జిత్తము జేర్చుటకు దలంచుచు సూర్యోదయమునకు గాబోలు నెదురుచూచుచున్నది. (పరికించి) ఆమె యిట్లేవచ్చుచున్నది. నేను నెమ్మదిగా నెదుటబడి నాయుద్యోగమున వర్తించెద. ఆహా

తే. గీ. అఖిలలోకాదినాథుండగు • నైన నేనె
యొక్క యువిదపై సమ్మోహ • మూనియిట్లు
దేవహితమను వంకపై • దెలివిమాలి
వచ్చితిని నీతలోదరికి • వంచనంబు
సేయ జనము లీకార్యమీ • క్షించినన్ను

గ్రోన్నకయుఁడ్రిదె సాదర్శ్య • కంటుగాఁగ
కంచరో చేను మేసిన • గలదె దిక్కు.

[బృంద-ప్రవేశించుచు.]

బృంద—(ఆకాశమువంకఁ జూచుచు)

సీ॥ ఉగ్రమహాంధయధరే • శ్వరుఁడు ధరించెడి,
మహనీయకోటీర • మణి యనంగ
బలభిత్కుమారుని • పాన్పుపైఁ గట్టిన,
పంతైన పవడంపు • బంతి యనఁగ
ప్రత్యూషతరుణి, శ్రీ • రామకై యెత్తిన
దివ్యనీరాజన • దీపమనఁగ
దాలిదిక్కు పూఁబోఁడి • యళికభాగమునందు,
దీపించు కాశ్మీర • తిలకమనఁగ
తే॥ గీ॥ స్వతరుణారుణ కాంతులు • భాసిలంగ
సకలజగముల నానంద • జలధి ముంచ
నాత్మలోపల భావించి • యా పయోజ
మిత్రుఁ డదిగో పూర్వాద్రి • మీఁదఁ దోచె.

(ఇటునటు జూచి) ఆహా! ఏమి! ఈపురుగులయొక్క విచిత్రగతులు!

సీ॥ లేమావిచిగురును • లేమ నోటనుబెట్టి
ముదమున నా దిసు • భూరిపికము
జంట బాయఁగలేక • సంతసమ్మున నంత
మధువు నరసెడి మ • ట్పదమిథునము
మాటిమాటికి దన • బోటినిఁ బిల్చుచు,
మించుహర్షమునఁ జ • రించుశుకము
విడచిన నేహాని • యడరునో యని పెడ
మెడఁగలిపితిరిగెడి జక్కవలజోడు
తే॥ గీ॥ ప్రకృతి నింక నుండిన జీవరాసు లెల్ల
కలిత దాంపత్యసౌఖ్యంబు • గాంచుచుండ

నా పురాకృతకర్మము • నకు మనంబు
నందు నేమని వగతు ని • క్లైతి నేను.

విష్ణు—(తనలో) ఇదియే మంచిసమయము. (తొందరగా బృందను సమీపించి)

మ॥ తరుణీ! నీయెడ నేను చేయు నపరా • ధం బెల్ల మన్నించి, స
త్కరుణావర్షము నాపయిం గురిసి, నీ • కౌగింటిలోఁ జేర్చినా
వెరవున్ మాన్పుము; బుద్ధివచ్చెను మహా • విజ్ఞాన మబ్బెన్; నిరం
తరమున్ శీర్షమునందు దాల్చెద భవ • ద్వాక్యంబులన్ సుందరీ?

చ॥ గతజలసేతుబంధమున • కైతలపోయుట పాడిగాదు; దు
ర్మతినయి నేను నిన్ బలుతె • ఱంగుల బాధలు పెట్టినాడ; నీ
మతి నవియెల్ల బోవిడిచి • మానిత సత్కృపనాదరించి; యం
చితగతి నేలుకొమ్ము సర • సీరుహపత్రవిశాలలోచనా.

బృంద—(తనలో సంతోషముతో) ఆహా! నేడెంతయు సుదినము. భగవదనుగ్రహమువలన, నానాథునకు నాయెడఁ గరుణ జనించినది. ఈతఁడు తానొనర్చిన యకృత్యములకుఁ బశ్చాత్తాప మందుచున్నాడు. ఈతని పదసేవ నాకు లభించుటంజేసి నేను కృతార్థురాలను. (ప్రకాశముగా) ప్రాణేశ్వరా! ఎన్నాళ్లకు నాయందు దయవచ్చినది. నిన్నుఁ గరుణించుటకు నేనెంతదానను?

శా॥ రాకాచంద్రుని రాకకున్ నిశ చకో • రంబట్లు చండాంశు శో
భాకారంబునకున్ సరోజములులే • యత్యాశతో నెప్పు నీ
రాకన్ గోరుచు నున్నదాన నిట; నన్ రక్షింప భావించి యో
హో! కారుణ్యము బూని వచ్చితివి ధన్యంబయ్యె జన్మంబిలన్.

నాథా! ఇప్పటికైన నాయందు కరుణగలిగినది. నీవు నాయందు నిష్కరుణవహించి నీపదసేవకు నన్ను దూరముగఁ జేసినను, నేను నీపాదసేవ మరచియుండలేదు. నాయెడల నీవు గినుకవహించి జలరాశిందోసియు శ్రీమన్నారాయణునియనుగ్రహమున బ్రదికితిని.

లేకున్న నేఁటిపాటికి స్వర్గసౌఖ్యము ననుభవించుచునే యుందును. ఇంతకును నీచరణంబుల గొలిచి కృతార్థురాలనగుటకు గాఁబోలు బ్రతికియుంటిని.

విష్ణు—(తనలో) ఈమె నన్నుజలంధరునిగనే భావించినది. ఇంతవఱకును నాప్రయత్నమనుకూలముగనే యున్నది. (ప్రకాశముగా)

ఉ. నీవు మహాపతివ్రతవు ♦ నిర్మలధర్మవివేకశీల స
ద్భావము నీదుసొమ్ము; జన ♦ వంద్యను నిన్ను నేనె యట్లు దు
ర్భావముఁబూని హింసలకు ♦ బాలొనరించితి; వానినైచి; మో
దావహచిత్తమూని చరి ♦ తార్థునిఁ జేయుము సుందరీమణీ.

బృంద—మనోహరా! నేను నీకరుణకు బాత్రురాలనేగాని వినుతికిఁ గానుఁ గడచినదానికి నీవుగాని నేనుగాని చింతించినందువలనఁ బ్రయోజనములేదు. ఇంక మనమాసంగతి మరచిపోవలయును.

విష్ణు—

మ॥ జలజాక్షీ! భవదీయవాక్యములనే ♦ స్వాంతంబునం దెంచకే
పలుభంగుల్ నినుహింసఁబెట్టితి బరా ♦ జ్ఞాతాత్ములం బట్టితిన్
గలితోగ్రప్రధనంబులన్ విబుధులన్ ♦ గారించితిన్; దానవా
వళి బాధించితి వారిసన్నిధిఁ గటా ♦ బంధించితత్పత్నులన్.

ఇది యంతయు నట్లుండ, ముక్కంటిచే భస్మముగాకుండ నన్ను రక్షించిన మహాసాధ్వీశిరోమణీవగు నిన్ను సముద్రమునఁ గూలవైచితిని. ఈపాపములన్నియు నేనెవిధమునఁ గట్టికుడుపునోకదా! (విచారమునటించును)

బృంద—మనోహరా! పాపముచేసి పశ్చాత్తాపమునొందినవారా పాపము ననుభవింపరని యార్యులు చెప్పుదురు.

విష్ణు—భయాకలితచిత్తుండనగు నన్ను నీ భుజపంజరమున జిక్కించుకొని వెఱపు మాన్పుము. (కౌగలించుకొనుచున్నాఁడు)

బృంద—జీవితేశ్వరా! గతించినసంగతులఁ దలంచుకొని యేల విచారించెదవు?

తే. గీ. నీపరిష్వంగసౌఖ్యంబు ♦ నిక్కముగను
వర్ణనముసేయఁ గవికైన ♦ వశముగాద
టంచు, బలుగంగ నగుఁగాదె ♦ యట్టియెడల
పదము లుండును నాకుక్షిఁ ♦ బద్మనయన.

[జలంధరుని శిరము వారిముందుఁ బడును]

బృంద—(తొందరగా విష్ణుమూర్తి చేయి విడిపించుకొని జలంధరుని శిరము జూచి) హా! ఇదియేమి! (మూర్ఛిల్లును.)

(విష్ణుమూర్తి నిజరూపము ధరించి నిలచును.)

విష్ణు—(తనలో) ఈవ్యాపారము తుద కేమగునోకదా.

బృంద—(విష్ణుమూర్తి నిజూచి) హా కపటనాటకసూత్రధారీ! ఎంత మోసము జేసితివి! (భర్త శిరమును బట్టుకొని) హా! ప్రాణేశ్వరా! నీవీప్రపంచమును విడిచిపోయితివా?

ఉ. అయ్యయొ జీవితేశ, యిటు ♦ లైతివె యిందుల కేమిసేతు, నా
కెయ్యది యింకదిక్కు మఱి ♦ యెవ్వరివేఁడుదు రక్తసిక్తమై
యియ్యెడ నీశిరం బకట ♦ యీదశ బొందఁగ గాంచియుండియున్
బ్రయ్యలుగాకయుంటి లల ♦ నల్ కఠినాత్మలు గారె యాఁడుదున్

హా మనోహరా! నాయెడల నీవు నిష్కరుణవహించి నన్నుబాసినను, నీపదసేవయె జేయుచు, నాసుమాంగలత్వక్షేమమునకు భంగము రాదు కదా యని తలంచితిని వంచకుఁడైన హరి భవదీయాకృతిఁ దాల్చి వచ్చుట యెఱుంగక నీవేయని భావించి నీపదదాస్యము లభించెఁగదాయని యెంతయో సంతోషించితిని. అక్కటా! నీకిట్టి దుర్దశ గలిగించిన దెవ్వరోకదా!

విష్ణు—రణమున ముక్కంటిని దాకుటచే నీగతి బొందెను.

బృంద——(భర్తనుద్దేశించి) జీవితేశ్వరా ? ఇంక నేనెంత విచారించిన నేమిప్రయోజనము ?

సీ. ఐశ్వర్యమిచ్చిన ♦ హరుఁడాది దేవతల్
భవదీయ చరణసే ♦ వకు లటంచు
నీ యకృత్యములకు ♦ నిత్యంబు భయమందు
దాపసేంద్రులు పాలి ♦ కాపులంచు
సాధ్వీశిరోమణుల్ ♦ సంయమీంద్రుల పడం
తులు వెలసతులతోఁ ♦ దుల్యులంచు
భారతీనాథకృ ♦ పాలబ్ధ విక్రమ,
శౌర్యబలములు శా ♦ శ్వత మటంచు

తే. గీ. గర్వమును బూని యట్లు లో ♦ కములయందు
మిన్నుమన్ను నెఱుంగక ♦ మేనుమఱచి
తిరిగినందుకు, పాపమా ♦ కరణి నిన్ను
గట్టి కుడిపెను తప్పనే ♦ కర్మఫలము.

సీ. నిరతంబు దేవతల్ ♦ నఖిలమానవులకు
బూజార్హులను బుద్ధి ♦ బూనలేక
యెచట ధర్మంబుండు ♦ నచటనే జయముండు
ననెడి వాక్యంబును ♦ నరయలేక
తాపసోత్తములను సం ♦ తాపింపఁ జేయుట
యే నాశనంబని ♦ యెంచలేక
సాధ్వీమణీ తిర ♦ స్కారమే వంశంబు
గడతేర్చుననుమాటఁ ♦ గాంచలేక

తే. గీ. గర్వమునఁ జరించినందుకుఁ ♦ గలుష మిట్లు
బండి కారణంబయ్యె భవ ♦ న్మృతికిని
నిందు కేమని వగతును ♦ నేది దిక్కు
నీవు లేనట్టి యీ బ్రదు ♦ కేలనాకు.

సీ॥ పరసతీసంగమ । వాంఛయొక్కటి చాలు,
సత్కులంబెల్ల ధ్వం । సంబు సేయ
సంయమీశ్వరతిర । స్కార మొక్కటి చాలు,
సకలభాగ్యముల నా । శనము సేయ
సాధుజనసమితి । సంతాప మొక్కటి చాలు
కలితపుణ్యము లడ । గంటఁజేయ
దేవదూషణ మను । ద్రేక మొక్కటిచాలు,
నిమిషంబులోపల । నీరు సేయ

తే. గీ. నక్కటా యివియన్ని నీ । యందు నమరి
యుండుటం జేసి యిట్టిచే । టొందనయ్యె
వగచి నందున కేమిలా । భంబుగలుగు
కర్మఫల మిట్లు నన్నునుఁ । గట్టికుడిపె.

ప్రాణేశ్వరా! నేనింక శోకముమాని ధైర్యచిత్తనై నిన్ననుసరించి కృతార్థురాలనయ్యెదగాక! (విష్ణుమూర్తినిఁజూచి) శ్రీహరీ! నీవు నన్నిట్లు వంచించెదవని కలనైనఁ దలంచియుండలేదు. నాచిత్తవృత్తి నెఱింగి యుండియు నిట్టి యకార్యమునకేల యుద్యోగించితివి? ఇదియా నీ ధర్మరక్షణము!

చం॥ అనిశము దీనసంతతిని ♦ నారసి, వారల కోర్కెఁ దీర్చుచున్
మనుచుటొ; దుష్టదైత్యుల ర ♦ ణంబున శౌర్యమునన్ వధించుచున్
ఘనమతి దేవతాతతినిఁ ♦ గాచుటొ; యక్కట యిట్లు సాధ్వినై
న ననుఁ గుయుక్తి మానహర ♦ ణం బొనరింపఁగ నెంచుటో హరీ.

దీనివలన శ్రీహరి, పరాంగనాహరణమానసుఁ డని వచ్చునింద కన్న, మరియొక లాభ మేమి యందఁ దలంచితివి?

విష్ణు—నారీమణీ! నిఖిలజగజ్జేగీయమానంబగు భవదీయ సౌందర్యమునకుఁ జిక్కితి నను సంగతి నీవెఱింగి యుంటివి. అది యట్లుంచుము ప్రస్తుత మీకార్యము నిఖిలామరమునిజనార్థము నాచేఁ జేయఁబడెనది. తాపసపత్నుల బలిమిం బట్టుచు, దాపసులకు సంతాపము గలుగఁ జేయుచుఁ దేవతలకుఁ గూడ బాధగలిగించుచున్న నీ నాథు

డింతవఱకును నీ సాధ్వీత్వమువలన నేకీడును బొందకయున్నవాఁడు.

తే. గీ. చాన! నీ మది నొక్కింత • చంచలతను
కలుగఁ జేసితి నేని మ • క్కంటివలన
నాలమున నీదు నాథుండు • కూలుననుచు
నిట్టిమాయఁ బన్నితి దేవ • హితముకొఱకు
గినుక నొందకు నాపైన • గీర్వాణి

జగద్ధితార్థమై నేనొర్చిన యీ కార్యము నింద్యముగాకయుండుఁగాక! సాధ్వీమణి వగు నీ యశంబున కావంతయుఁ గళంకముండకుండుఁగాక! నాకు నీయందుఁ బ్రీతియుండుటం జేసి నీ వఖిలలోకంబులచేఁ బూజింపఁబడెదవుగాక!

బృందా — మాధవా! పరాంగనల వంచించుటయేనా నీవు దేవహితముకొఱకు సేయుకార్యము! ఇదియేనా! నీధర్మసంస్థితి! ఇదియేనా నీ భక్తరక్షణము! నాభర్తృమృతికే దుఃఖింతునా? నీవొనర్చిన యకార్యమునకే వగతునా? ఎట్టి దుష్కార్యము జేయుటకు సాహసించితివి సాధ్వియనియొక్కింతయైన దలంపవైతివి కదా? దేవహితార్థమై పరాంగనల మానభంగమొనరింప దలంతువుగా! అహా! ప్రభు! నీ భువనపరిపాలన దక్షత! నీకీ యాధిపత్యము లభించుట యంధ్వంబులందుండు కర్దమునకు పటీరాద్రివాసము లభించునట్లును, పాషాణముల క్రిందుగు పారావతమునకు రత్నరాశి లభించినచందమునను, గ్రామతటాకాంతరంబున వర్తించు కొంగకు మానససరోవర విహార మమరిన మాడ్కి, నీ, ముఱుగుడు బొందులఁ దినుజంబుకంబునకు మత్తసామజము తలమెదడు జేకూరినకరణిని నున్నది. (క్రోధముతో) సాధ్వినగు నాయెడల నట్టి యకార్యమాచరించి, మదీయాగ్రహంబునకుఁ బాత్రుండవైతివి. జాజ్వల్యమాన దావజ్వాల లక్రమంబుగ వారింప వచ్చును. కఠినసంజ్వర ధుర్య కాకోలగుళికలు మ్రింగవచ్చును. నానా జగజ్జాలనాశనప్రక్రియోపరల మృత్యువుతోనైనను బెనఁగి గెలువవచ్చును. యమదోఃప్రకాండదీవ్యచ్చండదండంబునైనను విఱువ

వచ్చును. కాని సాధ్వీమణుల యాగ్రహము గలిగించి తదీయ శాప వాక్యాగ్నిజ్వాలలందు బడకుండ నెవ్వరును దప్పించుకొనఁజాలరు.

విష్ణు—(తనలో) ఈమె నాకు శాపమిచ్చునాయేమి!

మ. విరిబోఁడీ! యిటు లాగ్రహింప నగునే ♦ బృందారకుల్ వేఁడఁగా
కరుణించేసితి వారికిన్ హితముగా ♦ గన్ దీనిచే నీ మనో
హరుఁ డీల్గెన్ విను మెందు నొక్కనికిఁ గీ ♦ డైనన్ లభించున్ మఱొ
క్కరికిన్ మేలిది నీ వెఱుంగవొకొ లో ♦ కంబందు నీమార్గముల్.

బృంద—ముకుందా! అవ్యక్త వాక్యంబులచే నేల సమర్థింపఁజూచెదవు? నాకుఁ బతివియోగము గూర్చి దుఃఖ మొదవించినందులకు నీవు దీనికిఁ దగినఫల మనుభవించక పోవుదువా? ధర్మము దప్పి చరించిన పిదప నీవు భగవంతుఁడవైన నేమి? మఱెవ్వఁడైన నేమి? ధర్మసంరక్షణార్థమై మానవతులను భంగమొనరింపఁదలఁచుట యా నీగుణము! సాధ్వీమణుల కాగ్రహం బొదవెనేని, వారించుట కెవ్వఁడుఁజాలుఁడు? నిశ్చయమైన సాధ్వి కాగ్రహం బొదవెనేని యొక్కపెట్టున సమస్తజగత్ప్రళయము సంభవించునట్లు చేయఁగలుగునని తలంపుము. నీవొనర్చిన యాకార్యము నాహృదయమును దహింపఁజేయుచున్నది కానిమ్ము ఇందులకుఁ బ్రతిఫలముగా నీవు పాషాణంబవై యుండుము.

విష్ణు—హా! హతోస్మి- (రాయిగా మారును.)

బృంద—(దేవతల నుద్దేశించి) ఓ యింద్రాది దేవతలారా! రణమున మదీయనాథుని గెలువఁజాలక యిట్టికపటము పన్ని కలుషం బార్జింపఁదలచి శ్రీహరిని నాకడకు బంపిన దుష్టచిత్తులగు మిమ్ము నీరుగ జేసినను నాకోపము చల్లారదు. మాధవుని నొకవేషధారిఁగఁ జేసి యీవంచననాటకము ప్రదర్శింప సాహసించితిరి.

[ఇంద్రుఁడు బ్రహ్మతో ప్రవేశించును.]

ఇంద్రు—(బృందను గాంచి) సాధ్వీమణీ! మన్నింపుము. దేవతల యెడల నెట్టిసాహసమును సేయవలదు.

బ్రహ్మ — (రహస్యముగా) మహేంద్రా! క్రోధావేశంబున నీ సాధ్వి జగత్త్రయముకుందుని పాషాణముగా జేసినది. మనము నెమ్మదిగా నీమెను బ్రసన్నురాలుగఁ జేసికొనవలయును. లేకున్న భర్తృసంతాపపీడితయగు నీమె యేమి చేసినను జేయగలదు.

ఇంద్రు — (బృందను జూచి)

సీ. వసియింపు మంచును • వక్షంబునిచ్చిన,
పతిపదయంబందు • బరగులక్ష్మి
యర్థశరీరంబు • హరుఁడీయఁ; జూడక,
చండియై చరియించు • శైలతనయ
మొగమునందుంచిన • మగనిని విడి క్రో,
పద్మసన్నిభమందు • చాన వాణి
నెత్తినెక్కించుకొ • నిన నాథు విడనాడి,
పంకమున బొందలు • వనిత గంగ

తే. గీ. నీకు సాటి రారంచును • నిక్కముగను
జాటి చెప్పఁగ వేయేల! • సాధ్వి నీదు
దివ్యమహిమంబు గనులకుఁ • దెల్లమయ్యె
హరిని శిలగాఁగ గావించి • యలరినాను

బృంద — (ఇంద్రుని జూచి) ఏమి నీ నక్కపనయము. అందిన జుట్టును, నందకున్న గాళ్ళను బట్టుట యను సామెత నీయందు నిజమగుచున్నది. భగవంతుండగు లక్ష్మీకళత్రుని నన్ను వంచింప దురుద్యోగమున వర్తించ నీవే ప్రేరేపించి మదీయ శాపమునకు బాత్రుడగునట్లు జేసితివి. తాఁ జెడిన కోతి వనంబెల్లఁ జెఱిచె నన్నట్లు మొదటనుండియుఁ బరాంగనల వంచించు మాయోపాయదురంధరుఁడు నగు నీవిట్టి యుపదేశములనే యొరులకు గూడ జేయుచుందువు.

ఉ. మారుని బారికోడి యభి • మానము గోల్పడి గ్రామకుక్కుటా
కారముఁ బూని కూతనిడి • గౌతమపత్నికి జారశీలకుఁ

జారుఁడవై దురంతమగు శాపమునంది సహస్రయోనిసం
భారము మేనిపైఁ గనిన • పాపరతుండవు నీవు గావొకో.

మ. కకుబంతాధిప దివ్యరత్నమకుటా • గ్రస్థాపనీ భూతభీ
తికగోద్దీపితశాసనుండవు మహా • ధీరుండ వైయుండి జం
కక పాపంబున కింతయోలి గమలా • కాంతుండు నన్నుం జేరి వం
చనమున్ జేయుమటంచుఁ బంపితివి; దు • ష్టాత్ముండ వీవారయన్.

ఇంద్రు—(తనలో) నే నేమియుఁ జెప్పక పూర్వమే యీమె నన్ను నిందించుచున్నది ఇంగితజ్ఞానమునో లేక, నన్నుగూడ శాపతప్తునిఁ జేయునో.

బ్రహ్మ—(బృందనుజూచి) సాధ్వీమణీ! ఆగ్రహింపక నా పలుకు లాలింపుము. నీకుఁ దెలియని ధర్మమొకటియును లేదు. పుండరీకాక్షుం డిట్టి కార్యమును తాపసజనసంతాప నివారణార్థమై చేసె నను సంగతి నీ వెఱుంగుదువు. నిరంతరమును మాధవుని చిత్తమున సేవించు నీవే యద్దేవాదిదేవుని లీలల శపింపఁ దగునా? అతఁడు లేకున్న జగముల గతి యేమగు?

బృంద—దేవా! భారతీరమణా! అకార్యోద్యోగమున బ్రవేశించి నా భర్త మృతికి గారణమై నాకు వైధవ్య మొసఁగించినప్పుడు నా కీ జగములలో నేమిపనియున్నది? ఎవరు త్రవ్వుకొన్న గోతిలో వారే పడుదురు సాధ్వినగు నన్ను వంచింపఁదలంచిన మధుసూదనుఁ డట్లు శాపము నందె. దీని కెవ్వ రేమిసేయుదురు?

[లక్ష్మీదేవి—ప్రవేశము]

లక్ష్మి—(తనలో) బృందకడకు వచ్చు నాథుని, నిట్టి కార్యము సేయ వలదని యెంతజెప్పినను వినక వచ్చి తుదకు సాధ్వీమణియగు నామె శాపంబునకు బాలయ్యెను. అక్కటా! అప్పుడు నే నేమి సేయుదు? (పరికించి) బ్రహ్మేంద్రాదులుగూడ భయమందియామె తో

సంభాషింపలజాక యున్నవిధము తోచుచున్నది. ఇఁక నే నే యూమెను వేడుకొందుగాక, (బృందను సమీపించును.)

బృంద— దేవీ! పద్మాలయా! భగవంతుని యెడల నేను మహాపరాధ మొనర్చితిని. నన్ను మన్నింపవలయును.

లక్ష్మి— బృందా! నీవు సాధ్వివి. సాధ్వీలోకతిరస్కారమువలన నా నాథుఁ డట్లయ్యెను; జరిగినదానింగూర్చి తలంపక, నా యందు గరుణాంతరంగవై ప్రతిభిక్ష బెట్టుము. శ్రీహరి లేని వైకుంఠంబున నే నెట్లుందును? అది యట్లుండ సకలజగంబులును సంతాపసాగ రంబున మునుంగును.

బృంద— అవ్వా!

చ. వనజభవాదిదేవగణ । వందితుఁడీ హరియాటఁ దత్పదా
ర్చనమునకంటె నెందు నితరంబగు కృత్య మభీప్సితోపపా
దన మది లేదు నిక్కమిది । తల్లి! సమస్త మెఱింగియుండియున్
వనజదళాక్షు నీగతి నొ । నర్చితి జేర్చితి నీకు దుఃఖమున్.

జననీ! నామూలమున నీకుఁగాని జగములకుగాని సంతాప మొదవనేల? నాభర్త శిరముతో నగ్నిం బ్రవేశించెదగాక! అంతట నీ ప్రాణేశ్వరుండు నిజరూపము ధరించును. (బ్రహ్మాదులను జూచి) పితామహామహేంద్రులార! నే ననలప్రవేశ మొనర్చుటకు దగిన యత్నము గావింపుడు.

(బ్రహ్మాదులు - నిష్క్రమింతురు.)

బృంద— (లక్ష్మీదేవిఁ జూచి) జననీ! అనుజ్ఞనొసంగుము. సాధ్వీ మణులకు భర్తయే దైవము కావున నేను పతిమార్గము ననుసరించుచుంటిని.

లక్ష్మి— సాధ్వీ! సాధ్వులమని గర్వించు నారీమణులను దలలెత్తకుండ జేసి, నన్నునుఁ దగజాత. భారతినిగూడ మించిన నీ పవిత్రచరి

త్రము, మహామహిమయునసమానము. అమ్మా! సాధ్వీకిఁబతిభక్తి కి మించిన పుణ్యముకంటెఁ బ్రపంచమున మరియొండులేదు. సాధ్వీ ప్రభావమునకు సాటియైనదిలేదు. తల్లి! నీ చరిత్రము నారీమణుల కెల్లరకును నాదర్శకమగుగాక!

బృంద—(పాషాణమైయున్న విష్ణుమూర్తింగాంచి కరములు మోడ్చి)

సీ॥ అఖిలజగన్ని ♦ యామకుండవయిన,
మాధవా! నీ దివ్య ♦ మహిమలెన్న
భారతీపతికైన ♦ వశముగా, దట్టిచో,
నజ్ఞానురాలనే ♦ ననఁగ నెంత
ప్రాఁగుఱు వేద్యతోఁ ♦ బాత్రలుగాఁ జేసి,
జగ మను రంగ దే ♦ శంబునందు
నాటలాడించుచు ♦ నలరు మహాశుభా
వుడ వైన నిన్ను సం ♦ పూర్ణకోప,
మున నట్లు శిలగఁ గ ♦ మ్మని పల్కినంతనే;
బృంద సాధ్వి యనెడి ♦ పేరుఁ జగతి
నిలుపంగఁగాబోలు ♦ శిలరూపు నీవిధి
గరిమఁగైకొంటివి ♦ గాకయున్న
లోకేశ్వరుఁడవైన ♦ నీకు నే శాపంబు?
నొసఁగు టేమి - యది నీ ♦ పొందు టేమి

తే॥ గీ॥ ఏ ననలమున దూఁచ్చెద । నీవు తొంట
దివ్యరూపంబు ధరియించి । తేజరిలుచు
నఖిలజగముల నేలుచు । నలరు మించి
సాధుజనరక్ష! శ్రీవత్స ! జలరుహాక్ష!

(నిష్క్రమించును)

లక్ష్మి—అహా! ఈమెచరిత్రముసర్వజగద్విను తికబాత్రమైనది. (ఎదుటఁ జూచి) అదిగో! బృందనాథునిశిరం బగ్నిం బడవైచి తానుగూడ నందు బ్రవేశించినది.

శిల - విష్ణురూపముగా మారును.)

విష్ణు—బృందా! బృందా!

లక్ష్మి—ప్రాణేశ్వరా! ఏమిది?

విష్ణు—బృంద యెక్కడ? బృంద యెక్కడ?

లక్ష్మి—అదిగో! శ్మశానమున గతించిన నాథునితో నగ్నిం బ్రవేశించినది

విష్ణు—(ఎదుటఁ జూచి) హా! బృందా! బృందా!

(నిష్క్రమించును)

లక్ష్మి—అకటా! బృందపై నీ మహానుభావునకే పరితాపమేమి!
నేనరిగి, నెమ్మదిగా నాథుని వైకుంఠమునకు దోడ్కొనిపోయెదఁగాక

(నిష్క్రమించును)

ఇది పంచమాంకము.

తే. గీ. పూవుఁబోఁడి! శరత్కాల • పూర్ణశశిని
వంకలంబెట్టు నీముఖ • పద్మ మట్టుల
నకట యగ్నిలోఁ వ్రేల్చుట • కాత్మ యొల్లు
సమ్మతించెనుతోఁచదు • సారసాక్షి.

చ. లలితమృణాలపల్లవ విలాసము మించెడు బాహువల్లి యు
జ్జ్వల దనలంబులోఁ నిడఁగ • స్వాంతము సమ్మతిఁబూన దెట్లు హా
జలజముఖీమణీ! భువన • జాలము లన్నియు వెదకఁగ నుర్విలో
వల నినుఁగొన్న నాకె బలు • వంత ఘటిల్లెఁ గదా యెంతయున్.

తే. గీ. నేల నొక్కింత నడచిన • నెలఁత! యకటా
శ్రాంతివహియించు భవదీయ • చరణకమల
యుగ్మ మగ్నిలోఁ గాలుచు • నుండఁ జూచి
యోర్చియుంటిని దుఃఖంబుఁ • జేర్చి మదిని.

సాధ్వివైన నీయశశ్చంద్రికలు చతుర్దశభువనములయందును గాయ
జేసికొంటివి నాచిత్తమునమాత్రము సంతాపము నాటితివి.

(బ్రహ్మయు-నింద్రుడు-ప్రవేశింతురు.)

ఇంద్రు—(బ్రహ్మను జూచి) దేవా! భారతీరమణా! శ్రీహరి స్థితి
యేరీతిని నున్నదో చూచితివా?

బ్రహ్మ—ఈమహాత్మునిదర్శించి సంభాషింతిముగాక (విష్ణుమూర్తి
సమీపించి)

సీ॥ అలవైకుంఠనగరి • నలరు చుండెడు నీవు
ప్రేతభూమిని విహ • రించు టేమి
సన్మునుల్ భజియింప • సంతసించెడు నీవు
భూత భజనచేతఁ • బొలుచు టేమి
ఫణిరాజశయ్యపైఁ • బవ్వళించెడు నీవు
వల్లకాటిని నిట్లు • బండు టేమి

భక్తుల దుఃఖంబు ♦ బాపుచుండెదు నీవు
భూరి దుఃఖాబ్ధిలో ♦ మునుఁగు టేమి

తే॥ గీ॥ జలజవాసిని రాణివై ♦ యలరుచుండ
బృందకై పరితాపంబు ♦ బొందు టేమి
రమ్మ వేగ వైకుంఠపు ♦ రమ్ము జేర
కమలనయనేత్రి! నన్నును ♦ గన్నతండ్రి.

ఇందిర—

సీ॥ జలజాలయా దేవి ♦ సతి. పద్మజుఁడు పట్టి
భారతికోడ; లీ ♦ శ్వరుఁడు హితుఁడు
ఫణభోజనుఁడు తేజి ♦ ఫణిరాజు తల్పంబు
వందిజనములు తా ♦ పసగణంబు
కౌమోదకీనంద ♦ కసుదర్శనంబులా,
యుధములు ఘనశంఖ ♦ మొత్తుబూర
యమర సంతతిసేవ ♦ కావళి; యక్షులు
సోమభాస్కరులు; కౌ ♦ స్తుభము భూష
తే॥ గీ॥ ణం; బజాండంబు మేడ; సం ♦ ద్రంబు గృహము
భక్తచిత్తంబులు విహార ♦ వనము; లిట్లు
వెలఁగుచుండిన నీవాక్క ♦ కలికి కొఱకు
దాపమందుట మిగుల చో ♦ ద్యంబు గాదె.

దేవా! నీకై రమాదేవి మిగుల బెంగఁగొని నీవు లేకుంటచే వైకుంఠంబుఁ బ్రవేశింపకయున్నది. సత్వరముగా విచ్చేసి మాకందఱకును ముదంబుఁ గొల్పుము.

బ్రహ్మ—తండ్రీ! బృందకై యింతఁ బరితాపము విడుపుము నీ పరితాపము బాపుటకు మేము సతీదేవివలన నొక బీజమును గ్రహించి యీప్రదేశమున నాటితిమి. అయ్యది బృందప్రతిరూపమై తులసియనఁ బఱగె. దానిం జూడుము,

విష్ణు—బృందప్రణయరూపమా! ఏది! ఏది!

(తెరలేచును)

[తులసీపూజయుండును]

బ్రహ్మ—దేవా! వీక్షింపుము.

విష్ణు— (సంతోషముతో) ఆహా! ఏమి! (బృంద నుద్దేశించి) హా! బృందా!

తే॥ గీ॥ వరసతి! నాదు సంతాపంబు ♦ శాప మిట్టి
మాడ్కి సతి కృపన్ దులసిగా ♦ మారినావు
భళిర! నాకును బ్రియమైన ♦ వస్తువగుట
నీవు మునిజనామరులచే ♦ నిఖిల జగము
లందు పూజలఁ గాంతు వా ♦ నంద మెసఁగ.

సీ॥ దినకరోదయమును ♦ గనినంతనే కను,
రాజించు పద్మాకరంబుపగిది
సంపూర్ణపూర్ణిమా ♦ చంద్రరాకను గాంచి,
రంజిల్లు రత్నాకరంబు మాడ్కి
వాసంతలక్ష్మివి ♦ లాసోదయంబుఁ
వికసించు నుద్యాన ♦ వీథిభాతి
వార్ధరు రాకకు ♦ పరమ సంతోషంబు;
నొందుచు నుండు మ ♦ యూరమట్లు

తే॥ గీ॥ నీ మహోదయంబున నాకు ♦ నిక్కముగను
బరమహర్షంబు గలిగెఁ దా ♦ పంబు వాసె
నఖిల జగంబులఁ బూజల ♦ నందుచుండి
తులసి యనుపేర నొప్పుచుఁ ♦ జెలఁగుమింక.

బ్రహ్మేంద్రులారా! ఈతులసీమహోదయమున నేను స్వస్థ
చిత్తుండ నైతిని. ఇంక నేను వైకుంఠమును ప్రవేశించెదను కాని

మీరుమాత్ర మొక కార్యము సేయవలయును. ఈతులసినిబృందా
వనమునఁ బ్రతిష్ఠింపుడు.

ఇంద్రుడు—ఆజ్ఞ నెరవేర్చెదము.

బ్రహ్మ—మహేంద్రా! భగవంతుడగు శ్రీహరి స్వస్థచిత్తుడయినాడు
ఇంక మనకు గావలసిన దేమున్నది.

ఇంద్రుడు—

సీ॥ జలజాక్షియా బృంద • సాధ్వీత్వ మతివల,
కాదర్శకంబౌచు • నలరుగాక
హరికిఁ బ్రీతియగుచు • నలరు తులసి సమ.
స్త గృహంబులందునఁ • దనరుగాక
శ్రీనాథు ప్రీత్యర్థకై • చిరభక్తి తులసిని
జేరి యుందఱును బూ • జింత్రుగాక
తులసి నర్చించి, స • త్తుల సౌఖ్యభోగసం
పదలు మానవులు గాం • చెదరుగాక

తే॥ గీ॥ తులసి యుండు ప్రదేశమం • దు హరికూడ
యుండి భక్తజనుల బ్రోచు • చుండుగాక
పరమ పావనంబుగ నెంచ • బడెడు తులసి
దళము ప్రతివారు శిరముల • దాల్త్రుగాక

బ్రహ్మ—తథాస్తు (తెరవ్రాలును)

ఇది షష్ఠాంకము.

సర్వము సంపూర్ణము.

SREE

PANDURANGA PRESS,

ELLORE.

ఆంధ్ర నాటకములు.

	రూ.	అ.
క[illegible]రా నాటకము గ॥ [illegible]	1	4
కృష్ణలీల బళ్ళారి హ॥ సు॥	1	8
లవకుశ బళ్ళారి డిటో	1	8
కన్యాశుల్కము గు॥ అ॥	1	0
[illegible] సు॥	1	4
తులసీదేవి ము॥ [illegible]	1	0
బొబ్బిలియుద్ధము శ్రీ॥ వ॥	1	0
[illegible]పుష్పవిజయము ఆ॥ యా॥	1	0
రాణా ప్రతాపసింగ్ డిటో	1	0
భక్త రామదాసు వే॥ శ్రీ॥	1	0
రామదాసు బళ్ళారి డిటో॥	1	4
రామదాసు రా॥ నా॥	1	0
చింతామణి కా॥ నా॥	1	2
చింతామణి వ॥ మా॥	1	0
చింతామణి రా॥ నా॥	1	[illegible]
వైరాగ్య చింతామణి బ॥ కో॥	1	0
కంఠాభరణము పా॥ ల॥	1	0
రాధాకృష్ణ డిటో	1	0
సావిత్రి [illegible] పరిచ్ఛేది శ్రీ॥ స॥	1	2
సత్యహరిశ్చంద్రీయం బ॥ వ॥	1	5
బుద్ధిమతీవిలాసము డిటో	1	0
ఉత్తరరాఘవము డిటో	1	4
సాత్రాజితీయము	0	14
మహానంద బ॥ కో॥	1	6
జయంత జయపాలము	0	12
వేణీసంహారము వ॥ సు॥	1	0
శకుంతల కం॥ వీ॥	1	0
శకుంతల వ॥ సు॥	1	2
ఆలీబాబా[illegible]నాటకం పో॥ రా॥	0	12
శ్రీరామ పట్టాభిషేకము	1	0
గయోపాఖ్యానము చి॥ ల॥	0	8
ప్రసన్నయాదవము డిటో	0	8
పారిజాతాపహరణము	0	8
[illegible] చంద్రహాస డిటో	0	8
పార్వతీపరిణయము డిటో	0	6
స్వప్నవాసవదత్త డిటో	0	6
[illegible]ము రా॥ రా॥	0	10
పాండవప్రవాసము డిటో	0	12
పాండవోద్యోగము డిటో	0	12
పాండవ విజయము డిటో	0	12
పాండవాశ్వమేధము డిటో	0	12
అహల్యాశాపవిమోచనము	0	12
ద్రౌపదీవస్త్రాపహరణము	1	0
[illegible]రామాయణము గు॥ కో॥	1	4
[illegible]రామాయణము కో॥ స॥	1	4
[illegible]భారతము పిం॥ స॥	1	4
మహాభారతము సం॥ శం॥	1	4
సంగీతకృష్ణలీల డిటో	1	0
అర్జున ప్రతిజ్ఞ ప్ర॥ వె॥	0	12
భీష్మప్రతిజ్ఞ క॥ కో॥	0	12
భీష్మప్రతిజ్ఞ [illegible]॥ కో॥	0	12
మోహినీ రుక్మాంగద డిటో	0	13
రాణీసంయుక్త	0	8
లంకాదహనము	0	10
వేశ్యాహితబోధిని డిటో	1	0
వేశ్యామధురం పా I	1	0
డిటో పా II	0	12
డిటో పా III	0	9
[illegible] రావు[illegible] ॥ ల॥	0	8
భక్తకబీర్ కో॥ స॥	1	0
పాదుకాపట్టాభిషేకము ద్రో॥ సీ॥	0	12

వలయువారు:—

రంగా వెంకటరత్నం, బెజవాడ.

ఆంధ్రనాటకములు.

	రు.	అ.
ఊర్వశీ శాపవిమోచనము అ॥సు॥	1	0
జయచంద్రచంద్రలేఖావిజయం	0	10
హసన్ బకావళి	1	0
గులేబకావళి	1	0
శ్రీకృష్ణవిలాసము	0	12
గర్వభంగము	1	10
శ్రీరామాంజనేయము పి॥చి॥	1	0
సంపూర్ణభాగవతము త॥రా॥	0	12
శ్రీకృష్ణదేవరాయవిజయము	0	12
పావాస్ విజయనగర	0	12
విజయభాస్కరము జి॥ల॥	1	0
ప్రభాకర డిటో	0	8
శారదవిజయం కో॥ స॥	0	20
చంద్రకాంత డిటో	0	12
[illegible]నందన డిటో	0	12
కబీర్ దాసీయము స॥రా॥	0	12
మాలతీ మధుకరము బు॥స్వా॥	1	0
స్త్రీసాహసము వెం॥ పెం॥	0	12
సంగీత సావిత్రి చ॥ మా॥	1	0
సత్యహరిశ్చంద్ర డిటో	1	0
సంగీత ప్రహ్లాద డిటో	0	12
సంగీత స్త్రీసాహసము	1	0
పద్మవ్యూహము	1	0
కృష్ణరాయబారము	0	12
చిత్రనళీయము	1	4
లవకుశ నా॥ స॥	1	0
రాధాకృష్ణ డిటో	1	0
దత్తపుత్రియము డిటో	1	0
భక్తతుకారాము త్యా॥ పె॥	1	0

	రు.	అ.
కుశలవ నాటకం వి॥ సు॥	0	12
సారంగధర డిటో	0	12
సంపూర్ణోత్తరరామాయణము ధా॥నా॥	1	4
సుమతీదేవి బు॥ సో॥	0	22
హనుమద్రామసంగ్రామము	0	12
లక్ష్మణమూర్ఛ సో॥ రా॥	1	12
శకుంతల సో॥ రా॥	0	10
దానవీరకర్ణ డిటో	1	1
సంగీతగులేబకావళి చి॥ వు॥	1	0
పాండవాజ్ఞాతవాసం కో॥సీ॥	0	8
చతుర చంద్రహాస డిటో	0	8
పీష్వా నారాయణరావు	0	10
[illegible]	1	10
శ్రీరామజననము	0	8
శ్రీరామప్రవాసము	0	8
శ్రీరామ[illegible]ము	0	8
శ్రీరామ[illegible]ము	0	8
శ్రీరామాశ్వమేధము	0	8
అహల్యావిలాసము	0	12
[illegible]	0	12
[illegible]	1	0
రుక్మిణీపరిణయము [illegible]	1	[illegible]
సీతాకల్యాణము బు॥సీ॥	0	8
సంగీత[illegible] మా॥	1	0
చిత్రనళీయము నా॥ క॥	1	0
[illegible]ణము కా॥కో॥	0	14
[illegible] రా॥ నా॥	1	2
సుగ్రీవపట్టాభిషేకం సో॥రా॥	1	10
సీతాకళ్యాణము డిటో	0	10
శ్రీరామజననము డిటో	0	22

వలయువారు:—

రంగా వెంకటరత్నం, బెజవాడ.